అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

ఆదివారం 18-6-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 168 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar www.navatelangana.com 12 పేజీలు + సోపతి (వెబ్‌లో) వెల : 8.00

22న మోడీ వ్యతిరేక నిరసన ప్రదర్శన

అమెరికా హక్కుల సంఘాల యోచన

- వాషింగ్టన్‌లో బీబీసీ డాక్యుమెంటరీ ప్రదర్శన
- న్యూయార్క్‌లో 'హౌడీ డెమొక్రసీ' కార్యక్రమం

వివరాలు 2లో



బీజేపీతో పొత్తుపై పునరాలోచన : ఎన్పీపీ



ఇంఫాల్: మణిపూర్‌లో హింస ఆగకపోతే బీజేపీతో పొత్తుపై పునరాలోచన చేయాల్సి ఉంటుందని నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్పీపీ) స్పష్టం చేసింది. ఆ పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం యుమ్నం జోయ్‌కుమార్ సింగ్ మీడియాతో ఈ విషయం తెలిపారు. మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలపై మూగ ప్రేక్షకులుగా...2లో

ఫైటర్ జెట్లలో మహిళలకు ప్రాధాన్యత:రాష్ట్రపతి



వివరాలు 5లో

ఏసీబీకి చిక్కిన తెలంగాణ యూనివర్సిటీ వీసీ

రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత

- అరెస్టు చేసి ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు

వివరాలు 2లో



రూ.88,000 కోట్లు గల్లంతు

రూ.500 నోట్లపై పొంతన లేని లెక్కలు



హైదరాబాద్ : భారత ఆర్థిక వ్యవస్థ నుంచి ఏకంగా రూ.88,032 కోట్లు గల్లంతయ్యాయి. అవన్నీ ప్రింట్ చేసిన రూ.500 నోట్లు కావడం గమనార్హం. సామాజిక కార్యకర్త మనోరంజన్ రాయ్ సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా సేకరించిన గణాంకాలతో ఈ విషయం వెల్లడయ్యింది. ముద్రించిన నోట్లు ...5లో

ప్రొఫెసర్ హరగోపాల్‌పై ఉపా కేసు

ఎత్తేయండి

డీజీపీకి కేసీఆర్ ఆదేశం



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో పౌర హక్కుల నేత, ప్రొఫెసర్ కె.హరగోపాల్‌పై పోలీసులు చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(ఉపా) కింద నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డీజీపీని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. గతేడాది ఆగస్టు 19న తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో దాదాపు 152 మందిపై ఉపా చట్టం కింద కేసులను నమోదు చేశారు. తాడ్వాయి పోలీసు స్టేషన్ పరిధిలోని దట్టమైన అడవిలో సాయుధ మావోయిస్టులు సమావేశమై రాష్ట్రంలో కొందరు రాజకీయ ప్రముఖులను హత్య చేయడానికి, ప్రభుత్వాస్తులను విధ్వంసం చేయడానికి కుట్ర పన్నారని పోలీసులు తాము నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. మావోయిస్టుల రాష్ట్ర సమావేశం గురించి సమాచారమందుకున్న పోలీసులు ఆ ప్రాంతంపై దాడి చేయగా మావోయిస్టులు అప్పటికే పారిపోయినట్టు తెలిపారు. ఆ ప్రాంతంలో సోదాలు నిర్వహించగా లభించిన డైరీలో.. మావోయిస్టుల అగ్రనేత పుల్లూరు ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్నతో పాటు పలువురు మావోయిస్టులు, ప్రజాసంఘాల నాయకుల పేర్లు ఆ సమావేశంలో పాల్గొన్నట్టు ఉన్నాయి. ఆ డైరీలోనే ప్రొఫెసర్ హరగోపాల్ పేరు కూడా ఉన్నదని పేర్కొంటూ ఆయనపై కూడా ఉపా చట్టాన్ని ప్రయోగించారని ఆరోపణలున్నాయి. కాగా, దాదాపు ఏడాది తర్వాత ఈ సమాచారం పత్రికల ద్వారా వెలుగులోకి రావటంతో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వెంటనే ప్రొఫెసర్ హరగోపాల్‌పై అక్రమంగా నమోదు చేసిన ఉపా చట్టాన్ని ఎత్తివేయాలంటూ డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి హరగోపాల్‌తోపాటు ఇతరులు మరికొందరిపై నమోదు చేసిన ఉపా చట్టాన్ని ఎత్తివేయాలంటూ పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా రు. కాగా, తనపై ఉపా చట్టాన్ని ప్రయోగిస్తూ పోలీసులు అందుకు సంబంధించి మావోయిస్టుల సమావేశం జరిగిందంటూ కల్పితమైన కథను సృష్టించారని హరగోపాల్ మీడియాతో మాట్లాడుతూ ఖండించారు.

స్వాగతిస్తున్నాం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రొఫెసర్ హరగోపాల్‌పై పెట్టిన ఉపా కేసును ఎత్తేయాలంటూ సీఎం కేసీఆర్ డీజీపీని ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడేవాళ్ల గొంతులను నొక్కడానికి ప్రభుత్వాలు ఉపా చట్టాన్ని ప్రయోగిస్తున్నాయని శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే ఈ చట్టాన్ని ఎత్తేయాలంటూ సీపీఐ(ఎం)తోపాటు, వామపక్షాలు, ప్రజాతంత్రవాదులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నాయని పేర్కొన్నారు. హరగోపాల్‌తోపాటు ఇతరులపై పెట్టిన కేసులను కూడా ఎత్తేయాలని కోరారు. భవిష్యత్‌లో కూడా రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయొద్దని సూచించారు. ప్రజాస్వామ్య హక్కులను దుర్వినియోగపరుస్తున్న ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేందుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై పోరాడేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ చూపాలని తమ్మినేని విజ్ఞప్తి చేశారు.

సంతోషదాయకం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

వివరాలు 5లో..

ఉపా చట్టం రద్దు చేయాలి

పార్టీలు మేనిఫెస్టోల్లో పెట్టాలి

- ప్రొఫెసర్ జీ హరగోపాల్ డిమాండ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'నా ఒక్కడిపై కేసులు ఎత్తేయడం కాదు. 'ఉపా' చట్టం కింద కేసులు నమోదైన 152 మందిపై కేసులు ఎత్తేయాలి. పోలీసులు పెట్టిన కేసుల్లో బలం లేదని దీనితో తేలిపోయింది. 'ఉపా' చట్టాన్ని రద్దు చేస్తామని అన్ని రాజకీయపార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలి. ఆ మేరకు ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తాం. సాధారణ ఎన్నికల్లో ప్రజలు అడిగే ప్రశ్నలకు అధికారపార్టీ నేతలు సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది. ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తాం' అని నిర్బంధ వ్యతిరేక వేదిక - తెలంగాణ కన్వీనర్ ప్రొఫెసర్ జీ హరగోపాల్ అన్నారు. శనివారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రం దొడ్డి కొమురయ్య హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయనతోపాటు...5లో



జాడలేని నైరుతీ..

చినుకు కోసం రైతన్న ఎదురుచూపు

ఏరువాక దాటి 15 రోజులు

- పత్తి, మొక్కజొన్న నాటిన రైతుల్లో ఆందోళన
- వర్షాలు పడ్డాకే విత్తనాలు వేసుకోవాలని వ్యవసాయ శాఖ సూచన

నైరుతి రాలేదు.. వర్షాల జాడ లేదు.. వానాకాలం అదును దాటుతోంది. జూన్ మొదటి వారంలోనే పలకరించాల్సిన నైరుతి వాన జల్లులు ఇంకా రాష్ట్రానికి చేరుకోలేదు. ఖరీఫ్(వానాకాలం) కూడా జూన్ మొదటి వారం నుండే మొదలవుతుంది. ప్రభుత్వం రెండు వారాల ముందే ఖరీఫ్ పనులు మొదలు పెట్టుకోవాలని సూచనలు చేసినా ఉష్ణోగ్రతలు 43డిగ్రీలకు తగ్గకుండా నమోదవుతున్నాయి. సాధారణంగా మృగశిరలోపే విత్తనాలు నాటుకునే రైతుల్లో చాలా మంది పది రోజుల కిందటే పత్తి, మొక్కజొన్న విత్తుకున్నారు. వర్షాలు లేక వేసిన విత్తనాలు మొలవక ఆందోళనలో పడ్డారు. ఒక్కో రైతు సుమారు రూ.50వేల మేరకు పెట్టుబడి నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. గతేడాది తొమ్మిదేండ్ల కాలంలో ప్రతి జూన్ మొదటి వారంలోనే కురిసిన వర్షాలు ఈ ఏడాది 17వ తేదీ దాటినా జాడ లేవు. ఆరేబియా సముద్రంలో ఏర్పడిన బిపోర్‌జాయ్ తుపాన్ ప్రభావంతో నైరుతి పవనాల పయనం మందకొడిగా మారిందని చెబుతున్న వాతావరణ శాఖ మరో మూడ్రోజులూ తీవ్రమైన ఎండలు తప్పవని హెచ్చరించడం గమనార్హం.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌లో 1.54 కోట్ల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయన్నది ప్రభుత్వ అంచనా. అందులో వరి పంటే గణనీయంగా ఉన్నా... పత్తి, జొన్న, కందులు, రెడ్‌గ్రామ్‌లు, కూరగాయలు, తదితర పంటలు కూడా మన రైతులు సాగు చేస్తున్నారు. కానీ వర్షాల జాడ లేకపోవడంతో సాగు అదును తప్పుతోంది.

43 డిగ్రీలకు తగ్గని ఉష్ణోగ్రతలు

43డిగ్రీలకు తగ్గని ఉష్ణోగ్రతలు

మృగశిరకార్తె దాటుతున్నా.. చినుకురాలడం లేదు. పైగా ఎండలు ఇప్పుడు కూడా 43డిగ్రీల వరకు కొడుతున్నాయి. కొన్నిచోట్ల(ఖమ్మం, జగిత్యాల, కొమురంభీమ్) 44 డిగ్రీల ఉష్ణోగ్రతలున్నాయి. 11 జిల్లాల్లో 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాల్లో 41 డిగ్రీలపైనే ఎండలు ఉన్నాయి. కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల జిల్లాల్లో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 8న కేరళను తాకిన నైరుతి ఇంకా మందకొడిగానే సాగుతోంది.

బిపోర్‌జాయ్ తుపాను ప్రభావమే!

ఈ నెల 8న కేరళను తాకిన నైరుతి క్రమంగా తమిళనాడుతోపాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు విస్తరించింది. అయితే వీటి వేగానికి బంగాళాఖాతంపై నెలకొనే వాతావరణ పరిస్థితులే కీలకంగా ఉంటాయి. ఈ పరిస్థితుల్లో ఆరేబియా సముద్రంలో ఏర్పడిన బిపోర్‌జాయ్ తుపాన్ ప్రభావం నైరుతి రుతుపవనాలపై పడిందని వాతావరణశాఖ చెబుతోంది. సాధారణంగా జూన్ రెండో వారం తరువాత తగ్గాల్సిన ఉష్ణోగ్రతలు ఇంకా 44డిగ్రీలు దాటుకునే నమోదవడం ఇందుకు కారణమని చెబుతోంది. మరోవైపు పదేండ్ల రికార్డును పరిశీలిస్తే 2016, 2019 సంవత్సరాల్లో జూన్ 11న వర్షాలు మొదలైతే మిగిలిన సంవత్సరాల్లో జూన్ 4లోపే వానలు పడ్డాయి. ఈసారి జూన్ 16దాటినా ఇంకా ఎండలు భగ్గుమంటుండటం ...2లో

అభివృద్ధికి సహకరించాం



రిపోర్టు టు ద పీపుల్ పేరుతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్

నవతెలంగాణ-ముషీరాబాద్

తొమ్మిదేండ్లలో కేంద్రం నుంచి రాష్ట్ర అభివృద్ధికి పూర్తిగా సహకరించామని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధులపై హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కల్యాణ...5లో

కిషన్‌రెడ్డివన్నీ అబద్ధాలే..

పూర్తి ఆధారాలతో త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ : మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణా అభివృద్ధికి మోడీ సర్కార్ పూర్తిగా సహకరించిందంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పటం విడ్డూరంగా ఉందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఆయనవన్నీ పచ్చి అబద్ధాలంటూ ...5లో

'బీసీలకు రూ.లక్ష సాయం'

నిరంతర ప్రక్రియ..

మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం



వివరాలు 5లో..

భారత రాజ్యాంగం ఒక జీవన విధానం

సుప్రీంకోర్టు రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి

- ఘనంగా ప్రారంభమైన ఐలూ రాష్ట్ర 3వ మహాసభ
- జెండాను ఆవిష్కరించిన సీనియర్ న్యాయవాది కొత్త బుచ్చిరెడ్డి
- 400 మంది ప్రతినిధులు హాజరు

5లో..



22న మోడీ వ్యతిరేక నిరసన ప్రదర్శన

వాషింగ్టన్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే వారం అమెరికాలో పర్యటించబోతున్నారు. ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు బైడెన్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంటే పలు హక్కుల సంఘాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నాయి. వెటరన్స్ ఫర్ పీస్, ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్, బెథెస్డా ఆఫ్రికన్ సెమెటరీ కొయలేషన్ వంటి పలు సంస్థలు ఈ నెల 22న అమెరికా అధ్యక్ష భవనం సమీపంలో ప్రదర్శనలకు సమాయత్తమవుతున్నాయి. అదే సమయంలో మోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్ మధ్య శ్వేతసౌధంలో చర్చలు జరుగుతాయని రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది.

ఇదిలావుండగా అమ్నెస్టీ ఇంటర్నేషనల్, హ్యూమన్ రైట్స్ వాచ్ సంస్థలు వాషింగ్టన్‌లో బీబీసీ డాక్యుమెంటరీని ప్రదర్శించబోతున్నాయి. ఈ ప్రదర్శనకు ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, విశ్లేషకులను ఆహ్వానించారు. మోడీ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో గుజరాత్‌లో జరిగిన మతోన్మాద హింసాకాండపై బీబీసీ ఈ డాక్యుమెంటరీని రూపొందించిన విషయం తెలిసిందే. రెండు భాగాలుగా ఉన్న ఈ డాక్యుమెంటరీని మోడీ ప్రభుత్వం నిషేధించింది. 'మోడీ...మీకు ఆహ్వానం లేదు', 'హిందూ మతోన్మాదుల ఆధిపత్యం నుండి భారత్‌ను కాపాడండి' వంటి నినాదాలు రాసిన ప్లకార్డులతో నిరసన చేపట్టాలని హక్కుల సంఘాలు నిర్ణయించాయి.

అంతేకాక న్యూయార్క్ నగరంలో 'హౌడీ డెమొక్రసీ' పేరిట ఓ కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలని యోచిస్తున్నారు. 2019లో మోడీ అమెరికాలో పర్యటించినప్పుడు టాక్సాస్ నగరంలో మోడీ, అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంయుక్తంగా 'హౌడీ మోడీ' పేరిట ఓ ర్యాలీలో పాల్గొన్నారు. దానిని గుర్తు చేస్తూ ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.

మానవ హక్కుల ప్రస్తావన ఉండదా?

మోడీ పర్యటన సందర్భంగా భారత్‌లో మానవ హక్కుల ఉల్లంఘనపై ఆందోళన వ్యక్తం చేయాల్సిందిగా కోరుతూ హ్యూమన్ రైట్స్ వాచ్ ఆసియా విభాగం డైరెక్టర్ ఎలైన్ పియర్సన్ దేశాధ్యక్షుడు బైడెన్‌కు లేఖ రాశారు. అయితే మోడీ, బైడెన్ మధ్య జరిగే చర్చలలో ఈ అంశం ప్రస్తావనకు రాకపోవచ్చునని విశ్లేషకులు తెలిపారు. మోడీ పర్యటన విజయవంతం కావాలని రెండు దేశాలు కోరుకుంటున్న నేపథ్యంలో మానవ హక్కులపై ఇద్దరు నేతలు దృష్టి సారించకపోవచ్చునని వ్యూహాత్మక, అంతర్జాతీయ అధ్యయన కేంద్రానికి చెందిన విదేశాంగ శాఖ మాజీ అధికారి డొనాల్డ్ క్యాంప్ చెప్పారు. చైనాకు అడ్డుకట్ట వేసేందుకు భారత్‌తో సన్నిహిత సంబంధాలు నెలకొల్పు కోవాలని అమెరికా భావిస్తోంది. అందువల్ల చర్చలలో మానవ హక్కుల అంశాల కంటే భౌగోళిక, రాజకీయ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

భారత్‌లో మానవ హక్కుల పరిస్థితిపై అమెరికా తరచూ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉంది. మోడీ ప్రభుత్వం మైనారిటీలు, అసమ్మతివాదులు, పాత్రికేయలను లక్ష్యంగా చేసుకుంటోందని ఆందోళన వ్యక్తం చేస్తోంది.

అయినప్పటికీ మోడీ, బైడెన్ చర్చలలో ఈ అంశాలేవీ ప్రస్తావనకు రాకపోవచ్చు. 2014లో మోడీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారత్ స్థానం 140 నుండి 161కి పడిపోయింది. ఇంత కనిష్ట స్థాయికి భారత ర్యాంకింగ్ ఏనాడూ దిగజారలేదు. వరుసగా ఐదేళ్ల పాటు అంతర్జాతీయంగా మూసివేతకు గురైన ఇంటర్నెట్ సంస్థల సంఖ్యను పరిశీలిస్తే భారత్‌లోనే అలాంటి ఉదంతాలు ఎక్కువ సంఖ్యలో జరిగాయి. 2019వ సంవత్సరపు భారత పౌరసత్వ చట్టం వివక్షాపూరితంగా ఉందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం అభివర్ణించింది. ఆ చట్టంలో ముస్లిం వలసవాదుల ప్రస్తావనే లేదని గుర్తు చేసింది. అంతేకాక ప్రజలు తమకు నచ్చిన మత విశ్వాసాలను అనుసరించవచ్చునంటూ భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను మత మార్పిడుల నిరోధక చట్టం నీరుకార్చిందని ఆ కార్యాలయం తెలిపింది.

జమ్మూకాశ్మీర్‌కు ఉన్న ప్రత్యేక హోదాను సైతం 2019లో తొలగించారని విమర్శించింది. అయితే ఈ అంశాలేవీ మోడీ, బైడెన్ చర్చలలో చోటు చేసుకునే అవకాశమే కన్పించడం లేదు.

గుజరాత్‌లో చెలరేగిన హింస

- మసీదు అక్రమ నిర్మాణమంటూ అధికార యంత్రాంగం నోటీసులు
- జునాగఢ్‌లో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిన వైనం
- పోలీసుల లాఠీచార్జీ, టియర్ గ్యాస్ ప్రయోగం
- అల్లర్లలో ఒకరు మృతి.. పలువురికి గాయాలు
- 174 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



అహ్మదాబాద్ : బీజేపీ పాలిత రాష్ట్రం గుజరాత్‌లో హింస చెలరేగింది. మసీదు అక్రమ నిర్మాణమంటూ జునాగఢ్ యంత్రాంగం పంపించిన నోటీసులు అల్లర్లకు దారి తీశాయి. నోటీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకారులు ఆందోళనకు దిగారు. పోలీసులకు, వారికి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొని ఆ తర్వాత హింసాత్మక పరిస్థితులకు దారి తీసింది. ఈ ఘటనలో ఒకరు చనిపోయారు. పలువురికి గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు 174 మందిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసు అధికారులు, ప్రత్యక్షసాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. జునాగఢ్‌లోని మజెవాడి దర్వాజ దగ్గర ఉన్న మసీదు భూమికి సంబంధించిన తగిన యాజమాన్య పత్రాలు చూపాలంటూ ఈనెల 14న జునాగఢ్ మునిసిపల్ కార్పొరేషన్ ఒక నోటీసును జారీ చేసింది. ఇందుకు ఐదు రోజుల సమయాన్ని కేటాయించింది. అయితే, నిర్ణీత గడువు ముగియటంతో మసీదును కూల్చివేయడానికి మునిసిపల్ యంత్రాంగం సిద్ధమైంది. దీంతో శుక్రవారం సాయంత్రం కూల్చివేత నోటీసుతో అధికారులు మసీదు ప్రదేశానికి వచ్చారు. ఇది నిరసనకారులకు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించింది. కూల్చివేత నోటీసుకు వ్యతిరేకంగా వారు ఆందోళనకు దిగారు. రోడ్లను దిగ్బంధించారు. రాత్రి వరకు రోడ్ల మీద కూర్చున్నారు. అయితే, రాత్రి పది గంటల సమయంలో పోలీసులు, ఆందోళనకారుల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం చోటు చేసుకున్నది. రాళ్ల దాడి జరిగిందని పోలీసులు తెలిపారు. దీంతో ఆందోళనకారులపై పోలీసులు లాఠీచార్జీకి దిగారు. టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక పౌరుడు మృతి చెందాడు. పలువురికి గాయాలయ్యాయి. అయితే, పోస్టు మార్టం తర్వాతే వ్యక్తి మృతికి గల కారణం తెలుస్తుందని పోలీసులు తెలిపారు. ఈ అల్లర్ల ఘటనలో పోలీసులు 174 మందిని అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ కొనసాగుతున్నదని పోలీసు అధికారులు తెలిపారు. అల్లర్లు చెలరేగటంతో పరిస్థితిని అదుపులోకి తీసుకురావటానికి భారీ సంఖ్యలో పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకున్నది. ఈ ఘటనతో సంబంధమున్న మిగతావారిని పట్టుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని జునాగఢ్ డిప్యూటీ ఎస్పీ వెల్లడించారు.

ఏసీబీకి చిక్కిన తెలంగాణ యూనివర్సిటీ వీసీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో తొలిసారిగా ఒక యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్(వీసీ) భారీ మొత్తంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడటం కలకలం రేపింది. రూ. 50 వేలను ఒక కాలేజీ చైర్మెన్ నుంచి లంచంగా తీసుకుంటుండగా తార్నాకలోని ఆయన నివాసంలోనే వీసీ రవీందర్ గుప్తాను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీజీ డాక్టర్ రవి గుప్తా తెలిపిన వివరాల ప్రకారం.. నిజమాబాద్ డిచ్‌పల్లిలోని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో గల శ్రీసాయి డిగ్రీ కాలేజీకి ఎగ్జామినేషన్ సెంటర్‌ను కేటాయించడానికి గానూ రూ. 50 వేలను సదరు కాలేజీ చైర్మెన్ శంకర్ నుంచి వీసీ డిమాండ్ చేశారు. అందుకు ఆయన అంగీకరించగా.. ఆ డబ్బులను హైదరాబాద్ తార్నాకలోని కిమ్మిటీ కాలనీలో గల తన నివాసంలో అందజేయాలని వీసీ కోరాడు. ఆ మేరకు తన నివాసంలో లంచం సొమ్మును శంకర్ నుంచి స్వీకరించిన వీసీ.. ఆ డబ్బులను తన బెడ్రూమ్‌లోని అల్మారాలో పెడుతుండగా.. అప్పటికే కాపుగాసిన ఏసీబీ అధికారులు రవీందర్ గుప్తాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బీరువాలోని లంచం సొమ్మును స్వాధీనపర్చుకొని రవీందర్‌గుప్తాను అధికారులు అరెస్టు చేశారు. నిందితుడిని తర్వాత హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపర్చగా రవీందర్‌గుప్తాకు 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దానితో నిందితుడిని అధికారులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా, ఈ దాడికి నాయకత్వం వహించిన ఏసీబీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ తన టీమ్‌తో కలిసి వీసీ నివాసంలో తదుపరి దర్యాప్తులో భాగంగా సోదాలను నిర్వహించారు. ఆ వివరాలను తర్వాత వెల్లడిస్తామనీ, దర్యాప్తు సాగుతున్నదని శ్రీనివాస్ తెలిపారు. కాగా, 2021లో తెలంగాణ యూనివర్సిటీ వీసీగా నియమితులైనప్పటి నుంచి పలు వివాదాల్లో రవీందర్‌గుప్తా చిక్కుకున్నారు. ముఖ్యంగా, యూనివర్సిటీ పరిపాలనకు సంబంధించి పలు అక్రమాలకు పాల్పడ్డారనీ, కొందరిని యూనివర్సిటీ ఉద్యోగాల్లో నియమించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారనీ, యూనివర్సిటీ రిజిస్ట్రార్లను తరచుగా మారుస్తూ ఇష్టారాజ్యం చేశారని ఇప్పటికే విద్యార్థి సంఘాలు ఆయనపై పలు ఆరోపణలు చేశాయి.

టీడీపీ, వైసీపీలకు బీఆర్ఎస్సే ప్రత్యామ్నాయం

- బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్

తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలకు బీఆర్ఎస్ పార్టీయే ప్రత్యామ్నాయమని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ ఏపీ క్యాంపు కార్యాలయంలో కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అర్కాట్ కృష్ణ ప్రసాద్ తదితరులు తోట సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ టీడీపీ, వైసీపీల పాలనలో సామాన్యులు బతకలేని పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని కొత్త పార్టీలో చేరిన వారికి ఈ సందర్భంగా తోట సూచించారు.

ఓబీసీ కమిషన్ చైర్మన్‌కు ఆరె సంక్షేమ సంఘం ధన్యవాదాలు



హైదరాబాద్: ఓబీసీ కమిషన్ గతంలో తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్రం నుంచి ఆరె కులంతో పాటు మరికొన్ని కులాలను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు ఆమోదించటంపై ఆరె సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఓబీసీ కమిషన్ చైర్మెన్‌కు ధన్యవాదాలు తెలిపింది. దేశంలోని ఆరు రాష్ట్రాల నుంచి మొత్తం 80 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధిత కుల సంఘాలు ఓబీసీ కమిషన్‌కు గతంలో పలుమార్లు విజ్ఞప్తి చేశారు.

కాగా ఈ విజ్ఞప్తులను ఎన్సీబీసీ పరిశీలిస్తుందని దాదాపు ఆయా కులాలన్నిటిని ఓబీసీ జాబితాలో చేర్చడానికి త్వరలోనే క్యాబినెట్‌కు సిఫారసు చేస్తామని ఓబీసీ కమిషన్ చైర్ పర్సన్ హాన్స్ రాజ్ గంగారాం ఆహిర్ వెల్లడించడం ఆనందదాయకమని ఆరె సంక్షేమ సంఘం తెలిపింది.

తెలంగాణకు మూడు అవార్డులు

జాతీయ నీటి అవార్డుల ప్రదానోత్సవం

- ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న జగన్నాధపురం సర్పంచ్
- ఉత్తమ రాష్ట్రంగా ఏపీకి మూడో స్థానం



న్యూఢిల్లీ : జాతీయ నీటి అవార్డుల్లో భాగంగా తెలంగాణకు మూడు అవార్డులు లభించాయి. ఇటు ఉత్తమ రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కి మూడో స్థానం లభించింది. శనివారం నాడిక్కడ విజ్ఞాన్ భవన్ లో 4వ జాతీయ నీటి అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ అవార్డులను భారత ఉప రాష్ట్రపతి జగదీప్ దన్ ఖర్ ప్రదానం చేశారు. ఉత్తమ రాష్ట్రంగా మధ్యప్రదేశ్ మొదటి బహుమతి అందుకుంది. రెండో స్థానంలో ఒడిశా, మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచాయి. 11 విభాగాల్లో పురస్కారాల ఇచ్చారు. జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, సహాయ మంత్రులు బిశ్వేశ్వర్ తుడు, ప్రహ్లాద్ సింగ్ పటేల్‌లు ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఉత్తమ జిల్లాల్లో తెలంగాణాలోని ఆదిలాబాద్ జిల్లాకు మూడో స్థానం లభించింది. గ్రామ పంచాయతీ కేటగిరీలో దేశంలో ఉత్తమ గ్రామ పంచాయితీగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాథపురం గ్రామానికి అవార్డ్ దక్కింది. నీటి విధానాలను అవలంభించడం ప్రజల్లో అవగాహన కల్పించినందుకు భద్రాది కొత్తగూడెం జిల్లా జగన్నాథపురం గ్రామంకు అవార్డు వరించింది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకడ్ చేతుల మీదగా జగన్నాథపురం సర్పంచ్ గడ్డం భవాని, పంచాయితీ కార్యదర్శి షేక్ ఇబ్రహీం ఈ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీకి రెండో అవార్డ్ దక్కింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున జలవనరుల అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శశి భూషణ్ కుమార్ పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ పాఠశాల విభాగంలో నంద్యాల జిల్లా చాగలమర్రిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం రెండో స్థానం, ఉత్తమ పరిశ్రమల విభాగంలో తిరుపతికి చెందిన సీసీఎల్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ మూడో స్థానం పొంది పురస్కారాలు అందుకున్నాయి. ఉత్తమ ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల విభాగంలో అనంతపురములోని ఆక్షా ఫ్రెటర్నా ఏకొలజీ సెంటర్‌కు స్పెషల్ కన్సోలేషన్ ప్రైజ్ లభించింది.

బీజేపీతో పొత్తుపై పునరాలోచన : ఎన్‌పిపి

(మొదటిపేజీ తరువాయి)

ఉండలేమని అన్నారు. పరిస్థితి మెరుగుపడకపోతే బిజెపితో పొత్తును పున్హపరిశీలించాల్సి వస్తుందని చెప్పారు. ఆర్టికల్ 355 మణిపూర్‌లో అమలులో ఉందన్నారు. కాబట్టి ప్రజలను రక్షించడం రాష్ట్రం, కేంద్రం కర్తవ్యమని తెలిపారు. అయినప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సరైన ప్రణాళిక చేయడం లేదని ఆరోపించారు. దీంతో మణిపూర్‌లో పరిస్థితి మరింత దిగజారుతున్నదని విమర్శించారు. మణిపూర్‌లో పరిస్థితి మెరుగుపడే దాఖలాలు కనిపించడం లేదని ఎన్‌పిపి ఉపాధ్యక్షుడు యుమ్నం జోయ్‌కుమార్ సింగ్ తెలిపారు. కేంద్ర మంత్రి ఆర్కే రంజన్ ఇంటిని కూడా తగులబెట్టడం దీనికి నిదర్శనమని చెప్పారు. బిజెపి మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు పొత్తు ఉన్న ఎన్‌పిపిని కూడా ప్రజలు లక్ష్యంగా చేసుకోవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మణిపూర్‌ను సందర్శించినప్పటికీ రాష్ట్ర పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదన్నారు. మణిపూర్‌పై రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రం నియంత్రణ ఉందని జోయ్‌కుమార్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం ఇది గందరగోళానికి దారి తీస్తున్నదని చెప్పారు. దీనిపై స్పష్టత రానిదే రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు మెరుగుపడవని అన్నారు. సీఎం ఎన్ బీరెన్ సింగ్‌కు తమ పార్టీ ఒక తీర్మానాన్ని సమర్పించినట్లు చెప్పారు. భద్రతా దళాలు ప్రజలను రెచ్చగొట్టకుండా చూడాలని అందులో పేర్కొన్నట్లు తెలిపారు. అన్నింటిని పరిగణలోకి తీసుకున్న తర్వాత తటస్థంగా ఉండాలా లేక ప్రతిపక్షాలతో కలిసి వెళ్లాలా అన్నది నిర్ణయిస్తామన్నారు.

'ఆజాన్' గీతాలాపనే నేరం
ముంబయిలో పాఠశాల ఉపాధ్యాయురాలి సస్పెన్షన్

ముంబయి :ముంబయిలోని కండివాలీ ప్రాంతంలో ఉన్న కపోల్ విద్యానిధి ఇంటర్నేషనల్ స్కూలులో ఉదయం వేళ ప్రార్థనల సమయంలో ముస్లిం గీతం 'ఆజాన్' ఆలపించమని చెప్పిన పాపానికి ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు సస్పెన్షన్‌కు గురయ్యారు. ఆజాన్ ఆలపించడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల వెలుపల శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో బీజేపీ, శివసేన కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. దీనికి బీజేపీ ఎమ్మెల్యే యోగేష్ సాగర్ నేతృత్వం వహించారు.

కాగా వివిధ మతాల ప్రార్థనా గీతాలను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించేందుకే ఆజాన్‌ను ఆలపించామని పాఠశాల ప్రిన్సిపాల్ రష్మీ హెగ్డే వివరణ ఇచ్చారు. తమ ప్రయత్నాన్ని కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని ఆమె వాపోయారు. ఆజాన్ ఆలాపన ద్వారా మత విశ్వాసాలను గాయపరిచారంటూ స్థానిక శివసేన నాయకుడు సంజయ్ సావంత్ ఫిర్యాదు చేశారని, దీనిపై విచారణ జరుపుతున్నామని పోలీస్ డిప్యూటీ కమిషనర్ అజయ్ కుమార్ బన్సల్ చెప్పారు. 'శుక్రవారం ఉదయం పాఠశాలలో ప్రార్థన సమయంలో మైనారిటీ తరగతికి చెందిన ఓ ఉపాధ్యాయురాలు తన ఫోన్ నుండి లౌడ్‌స్పీకర్ ద్వారా ఆజాన్ వినిపించారు. ఇది ఏదో పొరబాటున జరిగింది కాదు' అని ఎమ్మెల్యే సాగర్ అన్నారు. కాగా ఆ ఉపాధ్యాయురాలిని అధికారులు సస్పెండ్ చేశారు. ఈ ఉదంతంపై పాఠశాల యాజమాన్యం కూడా విచారణ జరుపుతోందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇది హిందూ పాఠశాల అని, విద్యార్థులతో గాయత్రీ మంత్రం, సరస్వతీ వందనం చదివిస్తామని ఆమె చెప్పారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కానీయబోమని అన్నారు.

ఢిల్లీలో ప్రియాంక క్యాంప్ కూల్చివేత

బుల్‌డోజర్లతో నేలమట్టం

- రోడ్డున పడ్డ వందలాది పేదలు

న్యూఢిల్లీ : దక్షిణ ఢిల్లీ ప్రాంతంలోని వసంత విహార్ సమీపంలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ పేరిట ఉన్న క్యాంప్‌ను జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బుల్‌డోజర్లతో కూల్చివేసింది. దీంతో ఈ క్యాంప్‌లో నివాసం ఉంటున్న 97 కుటుంబాలు, వాటికి చెందిన 500 మంది ప్రజలు రోడ్డున పడ్డారు. క్యాంప్ ఉన్న స్థలం ఎన్‌డీఆర్ఎఫ్‌కు చెందినదని పేర్కొంటూ గత నెల 19న హౌసింగ్, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్థానికులకు నోటీసులు ఇచ్చింది. దానిని ఖాళీ చేయాలని ఆదేశించింది. ఈ నోటీసులకు అనుగుణంగా ఢిల్లీ పోలీసులు, జాతీయ విపత్తు నిర్వహణ, స్పందన కేంద్రం (ఎన్‌డీఎంఆర్‌సీ), కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్) సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి.

తమ నివాసాలను కూల్చివేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వద్ద ఆధార్ కార్డులు, ఓటర్ ఐడీలు, జన్‌ధన్ యోజన పథకానికి సంబంధించిన జీరో బ్యాలెన్స్ అకౌంట్ నెంబర్లు వంటి అధికారిక పత్రాలు ఉన్నాయని వారు తెలిపారు. విద్యుత్ బిల్లులు కూడా తమ పేరిటే ఉన్నాయని చెప్పారు. కూల్చివేతలు ప్రారంభించి, ప్రజలను అదుపు చేసే క్రమంలో కార్మిక సంఘాలు, స్థానికులు పెద్ద ఎత్తున పోలీసులతో ఘర్షణకు దిగారు.

ఘరేలు కామ్‌కాజీ మహిళా సంఘటన్ (జీకేఎంఎస్) అధ్యక్షురాలు నేహా బోరా, ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఎఐసీసీటీయూ) నాయకుడు ఆకాష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమ సామానులు రోడ్డుపై చెల్లాచెదురుగా పడుతుంటే పలువురు స్థానికులు రోదించారు. చాలీచాలని ఆదాయంతో రెండు గదుల ఇల్లు నిర్మించుకున్నామని, ఇప్పుడు దానిని కూల్చేశారని, ఇక తమకు దిక్కెవరని సునీత అనే మహిళ వాపోయారు.

దేశ రాజధాని ఢిల్లీలో గత రెండు సంవత్సరాల కాలంలో పేదలు నివసిస్తున్న అనేక కాలనీలను కూల్చివేయడంతో వేలాది మంది ప్రజలు గూడును కోల్పోయి నిరాశ్రయులయ్యారు. లాండ్ కాన్‌ఫ్లిక్ట్ వాచ్ అనే సంస్థ నిర్వహించిన అధ్యయనం ప్రకారం ఇలాంటి కూల్చివేతల కారణంగా 26 వేల మంది రోడ్డున పడ్డారు.

అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ ఉదాశీనత కారణంగానే తమకు ఈ దుస్థితి దాపురించిందని జీకేఎంఎస్‌కు చెందిన రేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రభుత్వం కూల్చివేతలకు వ్యతిరేకమంటూ ప్రగల్భాలు పలికిన మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఇప్పుడు ఏమీ చేయడం లేదని మండిపడ్డారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో రాజకీయ పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శిం చారు. స్థానిక ఎమ్మెల్యే ప్రమీలా తోకస్ కూడా తమ గోడు వినిపించుకోవడం లేదని చెప్పారు. కూల్చి వేతలతో నిరాశ్రయులైన వారి కోసం ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇళ్లు నివాసయోగ్యం కావని, ముఖ్యంగా అక్కడ మహిళలకు ఏ మాత్రం రక్షణ లేదని బీనా అనే కార్మికురాలు తెలిపారు.

జాడలేని నైరుతీ..

(మొదటిపేజీ తరువాయి)

గమనార్హం.

వర్షాలు రాకపోతే పెట్టుబడి నష్టమే!

సాధారణంగా జూన్ 10 నుంచి 25 వరకు మృగశిరకార్తెగా పరిగణిస్తారు. ఈ సమయంలోనే పత్తి, మొక్కజొన్న, ఇతర పప్పుధాన్యాల విత్తనాలు నాటుకుంటారు. వరినార్లు కూడా ఈ సమయంలోనే పోస్తారు. అందులోనూ పత్తి విత్తనాలు జూన్ మొదటి వారం నుంచి జూన్ 15వ తేదీ వరకు నాటుకుంటారు. ఇప్పుడు వర్షాభావంతో బోర్లు, బావుల కింద సాగు చేస్తున్న రైతుల్లో కూడా చాలా మంది పత్తి, మొక్కజొన్నసాగు మొదలుపెట్టారు. ఇక బోరుబావుల కింద సాగయ్యే మెట్టప్రాంతాల్లో చాలా వరకు పది రోజుల కిందనే పత్తి విత్తనాలు వేశారు. అదును దాటి పంట చేతికొచ్చే సమయానికి చీడపీడలు ఉంటాయన్న భయంతోనూ కొందరు విత్తనాలు వేస్తున్నారు. ఇలా వారం, పది రోజుల కిందనే విత్తనాలు వేసుకున్న రైతులు దుక్కి దున్నేందుకు, విత్తనాలకు, కూలీలకు కలుపుకుని ఎకరాన రూ.15వేలు ఖర్చుపెట్టారు. ఇప్పుడు వర్షాల్లేక.. నష్టం తప్పదేమోనన్న ఆందోళనలో ఉన్నారు.

ఆరెకరాల్లో మొక్కజొన్న వేశా..



ఆరెకరాల్లో మొక్కజొన్న నాటిన. ఇప్పటికీ వానలు పడటం లేదు. డ్రిప్ ద్వారా కొంతమేర నీళ్లందించగలం. అయినప్పటికీ వర్షాలపై ఆధారపడి వేసిన సుమారు 4 ఎకరాల వరకూ మొక్కజొన్న విత్తులు మొలకెత్తే పరిస్థితి లేదు.

వెల్మ తిరుమల్‌రెడ్డి, మంగళంపల్లి, చొప్పదండి మండలం

విత్తనాలు ఎండిపోతున్నయ్..



ఇంకా వానలు పడటం లేదు. ఎండలేమో దంచికొడుతున్నయ్.. మూడెకరాల్లో పత్తి వేసి రూ.50వేలు ఖర్చు చేశా. ఇప్పుడు వర్షాలు పడకపోతే వేసిన విత్తనం ఎండిపోయి.. పెట్టిన పెట్టుబడి మట్టిపాలయ్యేలా ఉంది.

బాపురెడ్డి, మర్రిగడ్డ, చందుర్తి మండలం, రాజన్నసిరిసిల్ల

రెండ్రోజుల్లో వర్షం పడకపోతే..



మూడెకరాల్లో పత్తి విత్తనాలు వేసిన. ఇప్పటికి పది రోజులు దాటింది. ఎండలేమో తగ్గడం లేదు. రెండ్రోజుల్లో వర్షాలు పడకపోతే వేసిన విత్తులు మొలవవు. దుక్కులు, విత్తనాలు, కూలీల ఖర్చు కలుపుకుని పెట్టిన రూ.40వేల పెట్టుబడి దక్కేలా లేదు.

వేల్పుల మల్లేషం, దేశరాజుపల్లి, రామడుగు మండలం, కరీంనగర్ జిల్లా

వర్షాలు వచ్చాకే సాగు ప్రారంభించాలి

ప్రస్తుతం నైరుతి మందకొడిగా సాగుతున్నట్టు వాతావరణశాఖ చెబుతోంది. ఈ పరిస్థితుల్లో రైతులు వర్షాలు మొదలయ్యాకనే విత్తనాలు వేసుకోవాలి. ముందుగా వేసుకుని వర్షాలు రాకపోతే పెట్టుబడి నష్టపోయే అవకాశం ఉంది.

వి.శ్రీధర్, కరీంనగర్ జిల్లా వ్యవసాయాధికారి

రెండ్రోజులు వడగాలులు

- మూడ్రోజుల తర్వాత వర్షాలు...
- హెచ్చరించిన వాతావరణ శాఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో మరో రెండ్రోజులు తీవ్రమైన వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఆ త్వత వేడి తగ్గుముఖం పట్టే సూచనలు ఉన్నాయని అంచనా వేసింది. రాష్ట్రంలోకి రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో వడగాల్పుల తీవ్రత కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే రెండ్రోజుల తర్వాత ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకూ రాయలసీమ, కర్ణాటక, తమిళనాడు, కేరళలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రస్తుతం నైరుతీ రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట, పుట్టపర్తి, కర్ణాటకలోని రత్నగిరి, కొప్పాల్ వరకూ విస్తరించి ఉన్నాయి. ఆదివారం నుంచి ఇవి ఇతర ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని తెలంగాణలో ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వడగాలుల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. కుమురం భీం, నిర్మల్, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయి. వచ్చే మూడు రోజుల్లో రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు డైరెక్టర్ తెలిపారు.

22న అమరవీరుల సంస్మరణ ర్యాలీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఈనెల 22న తెలంగాణ అమరవీరుల సంస్మరణ ర్యాలీని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అధికారుల్ని ఆదేశించారు. జానపద, గిరిజన, దక్కన్, శాస్త్రీయ కళాకారులు ఈ ర్యాలీలో పాల్గొనాలని చెప్పారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నుంచి అమర జ్యోతి వేదిక వరకు ర్యాలీ జరుగుతుందని వివరించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పర్యాటక, సంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీశంకర్, సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ శ్రీమతి దీపికా రెడ్డి, అధికార భాషా సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనోహర్, పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జూలై ఐదు వరకు సర్కారుకు గడువు..

ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి...

- ఈ నెల 24న జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు
- తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జూలై ఆరు నుంచి గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులు నిరవధిక సమ్మె చేయనున్నట్టు గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎన్ యజ్ఞనారాయణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 17 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును ఈ నెల 5న జేఏసీ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్‌కు అందజేసినట్టు తెలిపారు. పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికుల మాదిరిగా కేటగిరీల వారీగా వేతనాలను రూ.15,600, రూ. 19,500, రూ.22,750గా పెంచాలని జేఏసీ డిమాండ్ చేసిందని గుర్తు చేశారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలనీ, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలనీ, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలనీ, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసు ప్రభుత్వ అధికారులకు అందజేశామని జేఏసీ నేతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21లోగా కార్మిక సంఘాలతో చర్చలు జరిపి పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేదంటే.. ఏ రోజునుండైనా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపడతామని తెలిపారు.

12 రోజులు గడిచినప్ప టికీ, రాష్ట్ర ప్రభుత్వం జేఏసి డిమాండ్లపై ప్రభుత్వం స్పందించలేదని జేఏసీ నేతలు తెలిపారు. దీంతో శనివారం మరోసారి పంచాయతీ రాజ్ శాఖ కమిష నర్ ఎం. హనుమంతరావు (ఐఎఎస్)ను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కమిషనర్ పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తామనీ, ఇతర సమస్యలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని ఈ మేరకు కమిషనర్ తెలిపారు. ప్రధాన సమస్యలపై ఎలాంటి స్పష్టత రాకపోవడంతో సమస్యల పరిష్కారం కోసం ఆందోళన - పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని జేఏసీ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 24న జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. సమ్మె సన్నాహక సదస్సులు జరపాలని కోరింది. జూలై ఐదో తేదీ లోపు సమస్యలు పరిష్కరించాలనీ, లేకుంటే మరుసటి రోజు నుంచే రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతామని జేఏసీ తెలిపింది. సమ్మెనోటీసును అందజేసిన వారిలో జేఏసీ చైర్మెన్ పాలడుగు భాస్కర్ (సీఐటీయూ), టీజీకేబీయూ జనరల్ సెక్రటరీ ఎన్ యజ్ఞనారాయణ, ఏఐటీయూసీ నాయకులు బి వెంకటరారజం, సలహాదారు కె. సూర్యం (ఐఎఫ్‌టీయూ), కన్వీనర్లు పి.శివబాబు (ఐఎఫ్ టీయూ), ఎన్ దాసు(ఐఎఫ్‌టీయూ), సిహెచ్ వెంకట య్య (సీఐటీయూ), టి.నర్సింహారెడ్డి (ఏఐటీయూసీ), కో కన్వీనర్ జయచంద్ర (ఏఐటీయూసీ), పాలడుగు సుధాకర్(సీఐటీయూ), కమిటీ సభ్యులు గ్యార పాండు (సీఐటీయూ),పుట్ట యాదమ్మ (సీఐటీయూ) తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులో రూ. 57 లక్షల విదేశీ కరెన్సీ..

- పట్టుకున్న సిఐఎస్ఎఫ్ పోలీసులు

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 57 లక్షల విలువైన విదేశీ కరెన్సీని పోలీసులు పట్టుకున్నారు. మహమ్మద్ ఫైజిల్ అనే వ్యక్తి నుంచి సిఐఎస్ఎఫ్ దళాలు యుఎఇకి చెందిన దిర్హామ్ కరెన్సీని సీజ్ చేశారు. సుమారు 2,85,500 దిర్హామ్‌లను పట్టుకున్నారు. ఆ కరెన్సీ విలువ 57 లక్షలు ఉంటుంది. ఫైజిల్ దుబాయ్‌కు వెళ్తున్నట్లు గురించారు. అంత భారీ మొత్తం కరెన్సీ తీసుకువెళు న్న అతను దానికి సంబంధించిన డాక్యుమెంట్లను చూపించలేకపోయాడు. అతన్ని కస్టమ్స్ అధికారులకు అందజేశారు.

మిషన్ భగీరథతో 100 శాతం మంచినీరు

రాష్ట్రంలోని 23,890 గ్రామాలు, ఆవాసాలకు సరఫరా

- ఫ్లోరోసిస్ రహిత రాష్ట్రంగా తెలంగాణ

నవతెలంగాణ -హైదరాబాద్



తెలంగాణలో ఒకనాడు ఎండాకాలం వస్తుందంటే చాలు తాగునీటి కోసం మహిళలు పడే ఇబ్బందులు వర్ణణాతీతం. బిందెలు పట్టుకుని ఎండలో కిలోమీటర్లు నడిచి తాగునీరు తెచ్చుకునే వారు. పట్టణాల్లో నల్లాల వద్ద బిందెలతో కొట్లాటలు నిత్య కత్యం. చెంతనే కృష్ణమ్మ పరవళ తొక్కుతున్నప్పటికీ తాగేందుకు గుక్కెడు నీళ్లు దొరకలేదు. వందల అడుగుల లోతున ఉండే భూగర్భ జలాలలో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉండేది. పాలకుల నిర్లక్ష్యానికి ఫ్లోరోసిస్ తో ప్రజలు నడి వయస్సులోనే కాళ్ళు వంకర పోయి వృద్దులయ్యేవారు. చెంతనే గోదావరి వున్నప్పటికీ సురక్షిత తాగునీరు అందక ఏజెన్సీ ప్రాంత ప్రజ లు అనేక ఇబ్బందులు పడ్డారు. వర్షాకాలంలో మురికి నీరు తాగుతూ వలన నీటి కారక వ్యాధులతో మంచం పట్టిన ఏజెన్సీ అనే వార్తలు వచ్చేవి.

దశాబ్దాలపాటు ప్రభుత్వాలను వేడుకున్నప్పటికీ ఫ్లోరోసిస్ సమస్య పరిష్కారం కాలేదు. నాడు చట్ట సభల్లో తాగునీటి సమస్య చర్చనీయాశమైంది. రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధర్నాలు ఆందోళనలు నిత్యం జరిగేవి. ఉమ్మడి పాలకుల వివక్షకు చేతకానితనానికి ఇదొక నిదర్శనం. అన్ని సమస్యలకూ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావంతో పరిష్కారం లభించింది.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో ఉద్యమనేత అయిన కె.చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి కావడంతో మహిళల కష్టాలు తొలగాయి. నాడు సిద్దిపేట ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో శ్రీకారం చుట్టిన మంచినీటి పథకం అనుభవంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీరు సరఫరా చేయుటకు రూ.45 వేల కోట్లతో మిషన్ భగీరథ పథకాన్ని ప్రభుత్వం చేపట్టింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా జల జల పారే నీటిని వడిచిపట్టి ఫిల్టర్ బెడ్స్ ద్వారా శుద్ధిచేసి పైపుల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. గ్రామాల్లో 100 లీటర్లు, పట్టణాల్లో 135 లీటర్లు, నగరాల్లో 150 లీటర్లు చొప్పున సరఫరా అవుతున్నది. ఏటా 68 టీఎంసీల తాగునీటిని సరఫరా చేస్తున్నది. 2048 సంవత్సరం నాటి భవిష్యత్ అవసరాలను దృష్టిలో 86.11 టీఎంసీల నీటిని సరఫరా చేయుటకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును ప్రభుత్వం రూపొందించింది. కృష్ణా గోదావరి జలాలను మిషన్ భగీరథ ద్వారా తెలంగాణలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్నది.

మిషన్ భగీరథ పథకానికి అనేక అవార్డులు లభించాయి. వినూత్న వరవడితో నల్లాల ద్వారా నది జలాలను అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వం కృషిని మన్ కి బాత్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రశంసించారు. నీతి ఆయోగ్, జల శక్తి మంత్రిత్వ శాఖ, 15 వ ఆర్థిక సంఘం తో పాటు ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్య ప్రదేశ్, కర్నాటక , ఒడిశా రాష్ట్రాల ప్రశంశలు అందుకుంది.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి సురక్షిత తాగు నీటిని నల్లాల ద్వారా రెగ్యులర్ గా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

మిషన్ భగీరథ పథకాన్ని ఫ్లాగ్ షిప్ కార్యక్రమంగా ప్రభుత్వం అమలు చేస్తున్నది. భౌగోళిక పరిస్థితులను బట్టి ఈ ప్రాజెక్టు ను 26 సెగ్మెంట్‌లు, 34 సబ్ సెగ్మెంట్స్‌గా విభజించారు. 9 ఏండ్ల స్వల్ప కాలంలోనే దశాబ్దాల తాగునీటి సమస్యను పరిష్కరించి పరిపాలనా దక్షత ను చాటుకున్న ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్రానికి దేశ వ్యాప్త గుర్తింపు తెచ్చారు. ఈ మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల వ్యాపార భాగస్వాములు టార్గెట్

- వైష్ణవీ గ్రూపు, వైఆర్‌పీ సంస్థలపై ఐటీ దాడులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో ఆదాయపు పన్ను(ఐటీ) శాఖాధికారుల దాడులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం నాలుగో రోజు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు చెందిన వ్యాపార భాగస్వాముల ఆస్తులను ఐటీ అధికారులు టార్గెట్ చేశారు. గత మూడ్రోజులుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు చెందిన నివాసాలు, వారి రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థల కార్యాలయాల్లో అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. వీరి సంస్థల్లో లభించిన కొన్ని పత్రాల ఆధారంగా వారి వ్యాపార భాగస్వాములను గుర్తించి ఐటీ అధికారులు దాడులు జరుపుతున్నారు. ఇందులో భాగంగా జనార్ధన్‌రెడ్డి వ్యాపార భాగస్వామి అయిన వైఆర్‌పీ ట్రస్టు చైర్మెన్ వై రవి ప్రసాద్‌కు చెందిన మాదాపూర్‌లోని నివాసంతో పాటు జూబ్లీహిల్స్, మరికొన్ని ప్రాంతాల్లో ఉన్న ఆయన వ్యాపార కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు.

అంతేగాక, వీరికే చెందిన భారీ ఇండ్ల నిర్మాణ సంస్థ వైష్ణవీ గ్రూపు కార్యాలయాల్లోనూ ఐటీ అధికారులు సోదాలను నిర్వహించారు. కాగా, వైఆర్‌పీ సంస్థకు చెందిన కొన్ని వ్యాపారాల్లో జనార్ధన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలకు వాటాలున్నట్టు ఐటీ అధికారులు తేల్చినట్టు తెలిసింది. మొత్తమ్మీద గత నాలుగురోజులుగా బీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు, వారి వ్యాపార భాగస్వాములపై వరుసబెట్టి ఐటీ అధికారులు దాడులను కొనసాగించటం కలకలం రేపుతున్నది. ఈ దాడులు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశమున్నట్టు తెలుస్తున్నది.

22న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు

దశాబ్ది ఉత్సవాలు కాదు.. దశాబ్ది దగా

- సీఎం సొంత వ్యవహారంలా వేడుకలు
- ఖమ్మంలో భారీ సభకు ప్లాన్
- కవులు, కళాకారులను అవమానించే హక్కు కేటీఆర్‌కు లేదు
- చేరికలపై ఊహాగానాలు వద్దు: టీపీసీసీ అధ్యక్షులు రేవంత్

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

దశాబ్ది ఉత్సవాలను బీఆర్ఎస్ సొంత వ్యవహారంలా నిర్వహిస్తున్నదని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఇవి దశాబ్ది ఉత్సవాలు కాదు.. దశాబ్ది దగా అని పేర్కొన్నారు. ఇది ప్రజలకు అసౌకర్యంగా మారిందన్నారు. గ్రామస్థాయి నుంచి అధికారులందరూ బీఆర్ఎస్ సేవలో మునిగిపోయారని ఎద్దేవా చేశారు. పదేండ్లలో కేసీఆర్ అటకెక్కించిన హామీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నేతలకు, కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు గుర్తుచేసేలా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు ఉంటాయని స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) చేరికల విషయంలో పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నాక.. మేమే అధికారికంగా ప్రకటిస్తామన్నారు. మండల కమిటీలకు సంబంధించి చాలా ప్రతిపాదనలు వచ్చాయన్నారు. పది రోజుల్లో అన్ని మండల కమిటీలు పూర్తి చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ నెల 22న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. రావణాసురుడి రూపంలో ఉన్న కేసీఆర్ పది వైఫల్యాలతో కూడిన దిష్టిబొమ్మ దహనం చేస్తామని వివరించారు. ఆర్డీవో కార్యాలయాలు లేదా ఎమ్మార్వో కార్యాలయాల్లో వినతిపత్రం సమర్పించాలన్నారు. కేజీ టూ పీజీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇల్లు, దళితులకు మూడెకరాలు, పోడు భూములకు పట్టాలు, రైతు రుణమాఫీ, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్, ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్ హామీల విషయంలో ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు గుర్తు చేసేలా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు ఉంటాయని స్పష్టం చేశారు. బీసీ డిక్లరేషన్, మహిళా, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ డిక్లరేషన్‌పై చర్చ జరుగుతున్నదని తెలిపారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర ఈ నెలాఖరులో ముగుస్తుందని తెలిపారు. జాతీయ నాయకులతో ఖమ్మంలో భారీ ముగింపు సభ నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఆయనతో సంప్రదించి ముగింపు సభ నిర్వహించాలనుకుంటున్నామని వివరించారు. బీసీల్లో ఉన్న అన్ని కులాలకు లక్ష రూపాయల రుణాలు ఇవ్వాలని



డిమాండ్ చేశారు. సినీ దర్శకులు బి. నర్సింగరావు సామాజిక స్పృహ ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తికి ప్రభుత్వ పెద్దలు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడమేంటని ప్రశ్నించారు. తెలంగాణ కవులు, కళాకారులను అవమానించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. ఇప్పటికైనా వారిని గౌరవించి అపాయింట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను కేసీఆర్ అవమానించారని విమర్శించారు. పదేండ్లు పూర్తయినా 600 మంది అమరులను కూడా గుర్తించలేకపోయారని తెలిపారు. రెండో రాజధానిపై ప్రతిపాదన వస్తే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆదాయం కేంద్ర ప్రభుత్వానికి వెళ్తుందా? రాష్ట్రానికి వెళ్తుందా తెలియాలని డిమాండ్ చేశారు. విస్తృతంగా చర్చించిన తరువాతే ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు : రేవంత్

టీఎస్పీఎస్సీ సభ్యుల నియామకంపై పున:సమీక్షించాలంటూ హైకోర్టు చెప్పిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టులాందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ చెప్పారు. టీఎస్పీఎస్సీ నిర్వహించిన అన్ని పరీక్షలను సమీక్ష చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణ అధికారులు, ప్రభుత్వ పెద్దలను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టీఎస్పీఎస్సీ కమిషన్ సభ్యుల నియామకాలపై హైకోర్టు ప్రభుత్వానికి చీవాట్లు పెట్టిందన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీలో కోట్లాది రూపాయలు చేతులు మారాయని తెలిపారు. ఈ వ్యవహారంపై సీబీఐ కేసు నమోదు చేసి విచారించాలని డిమాండ్ చేశారు. ప్రశ్నా పత్రం లీకేజీలకు మంత్రి కేటీఆర్ కారణమనీ, ఆయన్ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి జి వినోద్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరారు. రేవంత్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ బీజేపీని ఎవడు ఓడించలేడని అనుకున్నారనీ, కర్నాటకలో కాంగ్రెస్ గెలిచి చూపించిందని చెప్పారు. జేడీఎస్ కోసం కాంగ్రెస్‌ను చీల్చేందుకు సీఎం కేసీఆర్ కూడా కషి చేశారని గుర్తు చేశారు.కర్ణాటక ప్రజలు విజ్ఞతతో వ్యవహరించారని ఆయన ప్రశంసించారు.

ఎరుకల జాతి భివృద్ధికి కృషి

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-కల్చరల్

రానున్న కాలంలో ఎరుకల జాతి అభివృద్ధి కోసం రూ.60 కోట్లు ఖర్చు చేస్తామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన దినోత్సవ వేడుకలను హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో శనివారం ఘనంగా నిర్వహించారు. మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వాలు గిరిజన సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజన అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలకు రూపకల్పన చేశారన్నారు. గతంలో పదేండ్లు పాలించిన పార్టీలు గిరిజనుల కోసం కేవలం రూ.6వేల కోట్లు ఖర్చు చేస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏండ్ల కాలంలో రూ.53 వేల కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. గిరిజన విద్యార్థులకు గురుకుల పాఠశాలలతోపాటు ప్రత్యేకంగా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 2 లక్షల మంది గిరిజన విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారన్నారు. 6 శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్లను సీఎం కేసీఆర్ 10 శాతానికి పెంచడం వల్ల గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రెటరీ శ్రీధర్, డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజినీర్ ఎం.శంకర్, రామచంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

- బీఎల్ఎఫ్ చైర్మెన్ నల్లా సూర్యప్రకాశ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భౌగోళిక తెలంగాణలో బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) రాష్ట్ర చైర్మెన్ నల్లా సూర్యప్రకాశ్ పిలుపునిచ్చారు. రెండురోజులపాటు జరగనున్న హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో ఉన్న ఓంకార్ భవన్‌లో బీఎల్ఎఫ్ పార్లమెంట్, శాసనసభ నియోజకవర్గాల రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 93 శాతం ఉన్న బహుజనులకు సామాజిక న్యాయం అమలు జరగాలంటే, అసెంబ్లీకి జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు వెళ్లినప్పుడే సామాజిక న్యాయం అమలు జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గతంలో ప్రజలు పోరాడి సాధించుకున్న ఎకరం, రెండెకరాల భూములను స్వాధీనం చేసుకుంటున్నదని విమర్శించారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం పేదలు అనేక ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. నిరుపేదలకు భూమి, ఇల్లు, విద్యా, వైద్యం, ఉపాధి కల్పించాలని కోరారు. బహుజనులు వారి ఓట్లు వారు వేసుకుంటే శాశ్వత పాలకులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్, రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, కె పర్వతాలు, ఎస్ సిద్ధిరాములు, వస్కుల మట్టయ్య, రాంబాబు, కుంభం సుకన్య ఎం అంజనేయులు, చామకురు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అసలు గర్భస్థ శిశువుకు భాష అర్థమవుతుందా? ఏ భాష అర్థమవుతుంది. గర్భం నుండి బయటికి వచ్చాక అవి గుర్తుంటాయా? కేవలం శబ్ద తరంగాలను బట్టి తల్లిని గుర్తుపడుతుంది శిశువు. నిజంగా భాషే అర్థమవుతే గర్భంలోనే కాన్వెంట్లు పెడతారు మన విద్యా వ్యాపారులు! పిల్లలు పుట్టాకనే పరిసరం పరిచయమవుతుంది. ప్రతిరోజూ తను చూసే, పెరిగే వాతావరణం, సంభాషణ, పలకరింపులు మొదలైన వాటిని బట్టే ప్రతిచర్యగా ఒక వ్యక్తిత్వం అనేది ఏర్పడుతుంది. పుట్టి పెరిగి, భాషా, భావము తెలిసిన పిల్లలు కూడా కేవలం బోధనలతో సంస్కరించబడరు.

సంస్కారం!



సంస్కారము అనే పదానికి చాలా అర్థాలున్నాయి. సంస్కారం కలవాడు అంటే మంచివాట, మర్యాద ఉన్నవాడని అర్థం. స్పష్టంగా, దోషాలు లేకుండా పలకడం కూడా సంస్కారమే. చక్కచేయుట, బాగుపర్చడం, సముద్యోగము, మంచిపని, దహన సంస్కారము, తైల సంస్కారము అనే మాటలు మనం వింటూ ఉంటాం. అంటే ఆనాటికి, పాకృతికంగా, సామాజికంగా సరి అయినట్లు వ్యవహరించడం. సంస్కారం నుండే సంస్కృతి వచ్చింది. సంస్కృతి అనేది మారుతూ ఉంటుంది. ఎందుకంటే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానము, ప్రకృతి సంబంధించిన విజ్ఞానము ప్రపంచం పట్ల మన అవగాహనను పెంచుతాయి. జీవన విధానమూ మారుతుంది. దానికనుగుణమైన సంస్కారమూ మారుతుంది. 'వీడు సంస్కార హీనంగా ప్రవర్తిస్తున్నాడు' అని అన్నామంటే చెడుగా వ్యవహరిస్తున్నాడని, మాట్లాడుతున్నాడని అర్థం. సంస్కారం అనేది కేవలం చెబితేనో, బోధిస్తేనో అలవడదు. పరిసరం, సామాజిక ప్రభావాల వల్ల ఒనగూడుతుంది. ఇప్పుడీ సంస్కారం గురించి చర్చేమిటని మీకనిపించవచ్చు. నిజమే. ఈ మధ్య గర్భస్థ శిశువులకు, అంటే కడుపులో ఉన్న పిల్లలకు సంస్కారం నేర్పే పనికి పూనుకుంటున్న వార్తవిని ఎక్కడున్నాం మనం? అనే ఆలోచన చుట్టుముట్టింది.

ఇటీవల ఢిల్లీలో ఆరెస్సెస్ అనుబంధ సంస్థ రాష్ట్ర సేవిక సమితి గర్భిణుల కోసం 'గర్భసంస్కార్' పేరిట మార్గదర్శక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో గర్భిణీతల్లులకు కార్యక్రమాల ద్వారా గర్భస్థ శిశువులకు విలువలు బోధిస్తారు. అంటే సంస్కారాన్ని కడుపులో ఉండగానే అందిస్తారన్నమాట! అయితే ఈ కార్యక్రమంలో మన రాష్ట్ర గవర్నర్ స్వయానా డాక్టరయిన తమిళిసై సౌందర రాజన్ పాల్గొని దాన్ని ప్రారంభించారు. గర్భం ధరించిన మహిళలు, ఆ సమయంలో రామాయణం, సుందరకాండ, ఇతిహాసాలు చదివితే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్న పిల్లలు పుడతారని సెలవిచ్చారు. మతమౌఢ్యం, ఆరెస్సెస్ భావజాలం ఈ రకంగా తయారుచేస్తుంది మరి! తాను ఆధునిక సైన్సు అందించిన విజ్ఞానంతో డాక్టరునయ్యానన్న ఆలోచన కూడా వారికి రాకపోవడం విచారించాల్సిన విషయం. నిజంగా రామాయణం చదివితే దృఢంగా పిల్లలు పుడితే వైద్యమెందుకు? టెస్టులెందుకు? మందులెందుకు? దేశంలో వేలాది మంది పిల్లలు పౌష్టికాహారలోపంతో, తల్లులు రక్తహీనతతో బాధపడటం, చనిపోవటం రామాయణం చదవకనేనా! తల్లులు ఏ ఆహారం తీసుకుంటే పిల్లలు బలంగా పుడతారో కూడా తెలియని ఒక డాక్టరు మన రాష్ట్రానికి గవర్నరుగా ఉండటం విడ్డూరం! రామాయణాలు, భారతాలు చదవకపోయినా, శారీరకంగా, మానసికంగా, దృఢంగా పుట్టిన పిల్లలు ఏకారణాల వల్ల అలావున్నారో తెలియదా! విదేశాలలో పిల్లలు పుష్టిగా పుడుతున్నారు కదా! అసలు రామాయణం, సుందరకాండలు తెలియని, చదవని ఇతర ప్రాంతాల పిల్లల దృఢత్వానికి కారణం ఏమిటి! ఏదైనా చదివితే విజ్ఞానం పెరుగుతుంది గాని ఆకలి తీరుతుందా! ఏమిటీ అనాగరిక మూఢత్వం! తల్లి కడుపులో ఉండి అభిమన్యుడు పద్మవ్యూహ రహస్యాలను తెలుసుకున్నాడన్న భారత కథలోని కల్పనాత్మక కథనాన్ని, వినాయకుడు ప్లాస్టిక్ సర్జరీ చేసుకున్నాడని, పురాణ విషయాలను ఆధునిక విజ్ఞానంతో మేళవించి మౌఢ్యాన్ని కుమ్మరించడం, దానికి మతాన్ని జోడించడం యథేచ్ఛగా జరిగిపోతోంది.

అసలు గర్భస్థ శిశువుకు భాష అర్థమవుతుందా? ఏ భాష అర్థమవుతుంది. గర్భం నుండి బయటికి వచ్చాక అవి గుర్తుంటాయా? కేవలం శబ్ద తరంగాలను బట్టి తల్లిని గుర్తుపడుతుంది శిశువు. నిజంగా భాషే అర్థమవుతే గర్భంలోనే కాన్వెంట్లు పెడతారు మన విద్యా వ్యాపారులు! పిల్లలు పుట్టాకనే పరిసరం పరిచయమవుతుంది. ప్రతిరోజూ తను చూసే, పెరిగే వాతావరణం, సంభాషణ, పలకరింపులు మొదలైన వాటిని బట్టే ప్రతిచర్యగా ఒక వ్యక్తిత్వం అనేది ఏర్పడుతుంది. పుట్టి పెరిగి, భాషా, భావము తెలిసిన పిల్లలు కూడా కేవలం బోధనలతో సంస్కరించబడరు. మన చేతల నుండే ప్రేరణపొంది రూపుదిద్దుకుంటారు. అంతేకాని కాకమ్మకథలతో విలువలు, సంస్కారం ఏర్పడదు. మనం కథలలో సరదాగా చదువుకోవటానికి బాగుంటాయి కానీ శాస్త్రీయతకు నిలబడేవి కావు. బలహీనమైన పిల్లలు పుట్టటానికి తల్లులకు బలవర్ధక ఆహారం దొరక్కపోవటం కారణం. గోడౌన్లలో కోట్లాది టన్నుల ఆహారపు నిల్వలున్నా రోజు రెండు పూటలా ఆహారం దొరకని పేదలు, పిల్లలు కోట్లాది మంది ఉన్నారు. వీరి గురించి ఆలోచన చేయకుండా, అడుగుతారేమోనని ప్రశ్నిస్తారనీ అసలు కారణాలను దాచే ప్రయత్నంలో భాగమే పాలకులు ఈ ఎత్తుగడలు. ఒకవైపు మూఢ విశ్వాసాలు, ఆర్థిక భారాలతో గర్భస్థ శిశువులనే చంపుతున్నారు. అలా చంపొద్దనే సంస్కారాన్ని నేర్పాలి. గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందించాలనే బుద్ధిని పెంచేందుకు కృషి చేయాలి. ఏ బిడ్డ పుట్టినా వివక్షత చూపకూడదన్న సంస్కారాన్ని ఇవ్వాలి. కుల, మత, జాతి, లింగ వివక్షత లేకుండా పుట్టిన బిడ్డలు బతికే సంస్కారాన్ని అందరికీ అందించాలి. అదే సంస్కారం.

సంపాదకీయం

ఉద్యమ బలం... గళం... కలం... ఎంహెచ్

తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ మహత్తర పురోగమనానికీ, ఆటుపోట్లకూ, పునర్నిర్మాణాలకూ సారథ్యం వహించిన పెద్దలలో ప్రముఖ స్థానం వహించిన నేత మోటూరు హనుమంతరావు. ఎంహెచ్ అనే రెండక్షరాలతో నిలిచిపోయిన ఆ మనిషి ఉద్యమాల మార్గదర్శి, అక్షరాల రూపశిల్పి. ఆశయాలనూ ఆచరణనూ మేళవించిన అరుదైన అనుభవం ఆయనది. రాజీపడని సిద్ధాంతబలం, కట్టుతప్పని పట్టుదల, ప్రమాణాలకు ప్రతిరూపమైన ప్రయాణం మోటూరుది. ప్రచార పటాటోపం లేని ప్రతిభ ప్రజాసేవ ఆయన స్వంతం. సమాజంలో పదవుల కోసం పాకులాట, సంపదలకై వెంపర్లాట, అసహన దూషణలూ, నీతిమాలిన మీడియా ధోరణులు ప్రబలుతున్న ఈ రోజున మోటూరు విలక్షణమైన ఆదర్శంగా గోచరిస్తారు. ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితం, సంపాదక కృషి, పార్లమెంటరీ ప్రస్థానం, నిరాడంబరత్వ నిబద్ధత మార్గదర్శకమవుతాయి. దశాబ్దాల పాటు ఆయన నాయకత్వంలో నడచిన నాటి నాయక శ్రేణికీ, తదుపరి తరంలో తనతో సన్నిహితంగా మసలిన మాలాంటివారికీ కూడా ఆయన జ్ఞాపకం ఒక చెరగని ఉత్తేజం. అంత సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు ఉద్యమ నాయకత్వంతో పాటు కమ్యూనిస్టు పత్రికల నిర్వహణతోనూ అంతగా పెనవేసుకుపోవడం మోటూరుకే చెల్లింది.



తెలకపల్లి రవి

నిర్బంధాలు... నిషేధాల మధ్యనే...

అక్టోబరు విప్లవంతో పుట్టానని సగర్వంగా చెప్పుకునే మోటూరు గుంటూరు ఎసి కాలేజీలో చదువుతున్నప్పుడే కమ్యూనిస్టు అయ్యారు. అది బ్రిటిష్ పాలనలో ఆ పార్టీపై నిషేధం ఉన్న కాలం. ఆయన గది లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్, బాట్లీవాలా వంటివారు వచ్చినప్పుడు ఆశ్రయమైంది. చిన్న వయసులోనే ఉన్న

2001 జూన్ 18న ఆయన మరణానంతర కాలంలో మోడీ రాకడ, కరోనా సవాలు వంటివీ చూశాం. ఇన్నిటిమధ్యనా ప్రజాశక్తి ముందుకు పోవడం, రాష్ట్ర విభజన తర్వాత నవతెలంగాణ పత్రిక ఏర్పాటు ఇవన్నీ ఎంహెచ్, ఇతర పెద్దలు వేసిన పునాదిపై వెలసినవే. తర్వాతి కాలంలో ఉద్యమానికి, పత్రికకూ కూడా నాయకత్వం వహించిన బాధ్యులు నాయకులు ఆ మార్గాన్ని ముందుకు సాగుతున్నందుకే ఈ రోజున కలుషిత వివాదాస్పద రాజకీయ వాతావరణంలోనూ ప్రజాశక్తి విభిన్న ఒరవడితో ప్రత్యేకత నిలబెట్టుకోగలుగుతున్నది.


కొద్దిపొలం అమ్మి గుంటూరులో సిటీ స్టూడెంట్స్ ఎంపోరియం పేరిట పుస్తకాలషాపు పెడితే దానిపైనా సిఐడిలు దాడిచేశారు. అక్కడినుంచి ఎలాగో తప్పించుకున్నారు. ఉత్తరోత్తరా మోటూరు ఉదయంగా మహిళా ఉద్యమ పతాకమెగరేసిన ఉదయలక్ష్మిని సంస్కరణ వివాహం చేసుకోవడం, కమ్యూనిస్టుపార్టీలో సభ్యులవడం 1937లోనే జరిగాయి. లావుబాల గంగాధరావు వంటివారు సమకాలీనులైతే సుందరయ్య బయటనుంచి వచ్చివెళ్లేవారు. మాకినేని బసవపున్నయ్య నుంచి మోటూరు గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బాధ్యత తీసుకున్నారు. 1942 వరకూ పార్టీపై నిషేధం, నిర్బంధం మధ్యనే ఉద్యమాన్ని పెంపొందిచేందుకు కృషిచేశారు. క్షేత్రస్థాయి ఉద్యమ నిర్మాణం, నాయకత్వంతో పాటు పత్రికా రచన కళాసాహిత్యంలోనూ ఎంహెచ్ పట్టు పెంచుకున్నారు.

అప్పుడే తెలంగాణ సాయుధ పోరాటం మొదలైంది. మొగల్‌రాజపురంలో కాట్రగడ్డవారి పొగాకు బేరన్లలో నిర్మించుకున్న ప్రజాశక్తినగర్ అందుకు సహాయసామగ్రి అందించే ఆశ్రయమైంది. 1947లో వచ్చిన ప్రకాశం ఆర్డినెన్సు కమ్యూనిస్టులపై దారుణమైన వేటగా మారింది. ప్రజాశక్తి నగర్ ధ్వంసం చేయబడింది. అప్పటికే మోటూరు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడుగా ఎన్నికైనారు. ప్రజాశక్తి స్థానంలో మాసపత్రికగా జనత తీసుకుని రావడానికి సన్నాహాలు జరిగాయి. 1977లో ప్రజాశక్తిలో చేరాక నేను పాత పత్రికలు తిరగేస్తుంటే జనత తొలి సంపాదకీయంలో ఎంహెచ్ భాష కనపడింది. ఆయనను వెళ్లి అడిగితే తనే రాసిన సంగతి గుర్తుకు వచ్చింది. అయితే ఇంతలోనే ఆయను అరెస్టు చేయడంతో గంగినేని వెంకటేశ్వరరావు, బొమ్మారెడ్డి ఆపత్రికను కొనసాగించారు. మొదటినుంచి ఈ విధంగా పత్రికలతో ఎంహెచ్ పాత్ర కనిపిస్తుంది. భయంకరమైన కడలూరు జైలు జీవితం గడిపారు. జైలులోనే పోలీసు కాల్పులు జరిపితే అనుమర్లపూడి సీతారామరావు బలికావడం ఈయనకు కొద్దిలో గుండు తప్పిపోవడం జరిగాయి. ఇంకా చాలామందికి గాయాలు తగిలాయి. అనంతపురం తొలిపాత్రికేయులలో ఒకరైన రామకృష్ణకు అప్పుడే ఒక కన్నుపోయింది. ఆయన కూడా చాలాకాలం ప్రజాశక్తి విలేకరిగా పనిచేశారు.

చట్టసభలు... జైలు శిక్షలు... పత్రికలు...

నిషేధం ఎత్తివేత తర్వాత 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో భాగంగా జరిగిన తొలి ఎన్నికలలో ఎంహెచ్ రేపల్లె నుంచి మంత్రి చంద్రమౌళిని ఓడించి శాసనసభకు ఎన్నికైనారు. కమ్యూనిస్టుల నాటి విజయ పరంపరలో ఈ గెలుపు కూడా ఒక సంచలనం. 1953లో ఎంహెచ్ విశాలాంధ్ర సంపాదకుడయ్యారు. సైద్ధాంతిక విభేదాల తర్వాత తనుగా ఆ బాధ్యతలకు రాజీనామా చేశారు. 1962, 1966లో ఆయనను రెండుసార్లు అరెస్టు చేసి జైళ్లలో పెట్టారు. 1964లో సీపీఐ(ఎం) రాష్ట్ర తొలి కార్యదర్శిగా ఎన్నికైన ఆయన తీవ్రవాద ఉద్యమ చీలిక కూడా చూశారు. ఎడాపెడా విచ్ఛిన్నాలనే పదం ఆయన నోట నిరంతరం వినిపించడానికి కారణమదే. ఈ రెండు సందర్భాలలోనూ ఉద్యమ పునర్నిర్మాణానికి కీలకబాధ్యత వహించారు. మొదట జనశక్తి తర్వాత ప్రజాశక్తి వారపత్రిక పునః ప్రారంభంలో సంపాదకుడుగా పేరు లేకపోయినా అన్ని కీలక విషయాలపైనా దిశానిర్దేశం చేసే రచనలందిస్తూనే వచ్చారు. 1974 నుంచి పెరిగిన కాంగ్రెస్ నిర్బంధం, దానికి పరాకాష్టగా 1975 ఎమర్జెన్సీ కూడా ఉద్యమానికి తీవ్ర సవాలు విసిరాయి. అజ్ఞాతవాసంలో ఉంటూనే ఎంహెచ్ నాయకత్వం అందించారు. ఎమర్జెన్సీ సెన్సార్‌షిప్‌లో కూడా సంజయ్‌గాంధీ జాతరను అపహస్యం చేస్తూ అంజిపేరిట ఆయన రాసిన 'రాజువెడలె' సంచలనం తెచ్చింది. ఎమర్జెన్సీ తర్వాత 1977 ఎన్నికలు, 1978లో శాసనసభ ఎన్నికలు అన్నింటా ఎంహెచ్ ముందుండి పనిచేశారు. 1978లో శాసనమండలికి ఎన్నికైనారు. రాష్ట్రానికి తిరిగివచ్చిన సుందరయ్య 1982లో రాష్ట్ర కార్యదర్శి అయ్యేవరకూ ఎంహెచ్ 18ఏళ్లపాటు బాధ్యతల్లో ఉన్నారు. 1953 నుంచి చివరివరకూ సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆయన 1998లో పొలిట్‌బ్యూరో సభ్యులయ్యారు. ఈ విధంగా ఎంహెచ్ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో, విధాన నిర్ణయంలో ఆద్యంతం ఒక ముఖ్య పాత్రధారి. 1986 నుంచి ఆరేళ్లపాటు రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. మధ్యలో ఒకటిరెండు సార్లు అనారోగ్యం వెంటాడినా జాగ్రత్తలు తీసుకుని మళ్లీ బాధ్యతల్లోకి రావడం ఆయన దీక్షా దక్షతలకు నిదర్శనం.

వర్గ చైతన్య ఖడ్గధారి



తెలుగు నుడికారం కమ్యూనిస్టు భావజాలం, రాజకీయ నైశిత్యం వ్యంగ్యం మేళవించి కొత్త ఒరవడి తీసుకొచ్చారు. శ్రీశ్రీ మహాప్రస్థానం కవితాత్మకంగా తెలుగుభాషను పోరాట భాషగా మార్చింది. ఎంహెచ్ కలం తెలుగుభాషలో రాజకీయ వర్గచైతన్యపరమైన భావజాలానికి సరికొత్త పదసంపద సమకూర్చింది. మార్క్సిస్టు మేధావులు, పండితులు అనేక మంది ఉండొచ్చు. కానీ ఆ భాషను శక్తివంతంగా సిద్ధాంత రాజకీయ ప్రచారానికి వాడుకోగలిగిన వారిలో మాకినేని బసవపున్నయ్యను, మోటూరును ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ జీవనం నుంచి సంప్రదాయ ప్రయోగాల నుంచి, ఇంగ్లీషు వాడుకల నుంచి కలగలిపిన శక్తివంతమైన భాష అది. అనుభవం నుంచి పుట్టింది గనక అందులో కృత్రిమత్వం ఉండదు. అద్దాల కొంపలో కూచుని రాళ్లు రువ్వడం, తెల్లజెండాలెత్తడం, కాసుకు కక్కుర్తిపడటం, చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతే బతికిన చేప ఎదురీదడం, సలాం కొట్టడం, దివాళా కోరుతనం, నికరంగా నిలబడటం సూత్రబద్ధంగా నిలవడం, కంకణధారిగా పని చేయడం, ఇలాంటి పదప్రయోగాలన్నీ ఆయనే ప్రాచుర్యంలోకి తెచ్చారు. తీరు తెన్ను అనే వాడుకను తీరుతెన్నులు చేసిందీ ఆయనే. కమ్యూనిస్టు పత్రికలను తీర్చిదిద్దినవారిలో మద్దుకూరి చంద్రం తర్వాత ఆయననే చెప్పుకోవాలి. చివరి దాకా అదే కృషి కొనసాగించడం ఎంహెచ్ ప్రత్యేకత. ఉద్యమ పరంగానూ పత్రికపరంగానూ ఇన్ని అనుభవాలు ఉన్నాయి గనకే చివరిదశలో వెంటబడి మరీ ఆయనతో అనేక జ్ఞాపకాలు రాయించడం మాకు చాలా సంతృప్తి కలిగించే విషయం. ఆయన మాట, రాత, వస్త్రధారణ, పలకరింపు, ఆదరణ విలక్షణమైనవి.

ప్రజాశక్తి పురోగమనంలో...

1981లో ప్రజాశక్తి దినపత్రికగా మారినప్పుడు మళ్లీ

అద్దాల కొంపలో కూచుని రాళ్లు రువ్వడం, తెల్లజెండాలెత్తడం, కాసుకు కక్కుర్తిపడటం, చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతే బతికిన చేప ఎదురీదడం, సలాం కొట్టడం, దివాళాకోరుతనం, నికరంగా నిలబడటం సూత్రబద్ధంగా నిలవడం, కంకణధారిగా పనిచేయడం ఇలాంటి పదప్రయోగాలన్నీ ఆయనే ప్రాచుర్యంలోకి తెచ్చారు. తీరు తెన్ను అనే వాడుకను తీరుతెన్నులు చేసిందీ ఆయనే. కమ్యూనిస్టు పత్రికలను తీర్చిదిద్దినవారిలో మద్దుకూరి చంద్రం తర్వాత ఆయననే చెప్పుకోవాలి. చివరి దాకా అదే కృషి కొనసాగించడం ఎంహెచ్ ప్రత్యేకత.

అప్పటి నుంచి ఇరవయ్యేండ్లు 2001 దాకా నిర్విఘ్నంగా సంపాదక బాధ్యతలు నిర్వహించిన ఎంహెచ్ అనారోగ్య కారణాల వల్ల వైదొలిగారు. కమ్యూనిస్టు పత్రికలకు భవిష్యత్తు లేదనే అంచనాలు అధిగమిస్తూ పలు ఎడిషన్లతో విస్తరించిన ప్రజాశక్తి పెరుగుదలలో నేను, వి.కృష్ణయ్య కొరటాల తదితరులతో పాటు పనిచేయడం ఒక మంచి అనుభవం. నిజానికి మా కమ్యూనిస్టు కుటుంబంలో నాన్న నరసింహయ్య, అమ్మ లక్ష్మమ్మలతో పాటు బాల్యం నుంచి ఆయన గళాన్ని, కలాన్ని అనుసరిస్తూ వచ్చిన నాకు ఆయనతో సహ సంపాదకుడుగా కొన్నేళ్లు పనిచేయడం, ప్రత్యక్షంగా దీర్ఘకాలం ఆయన సూచనలు అందుకోవడం గొప్ప అవకాశం. ఇప్పటికీ ఏకీలక సందర్భం వచ్చినా ఎంహెచ్ ఎలా స్పందించేవారు, ఏమి రాసేవారు తప్పక స్ఫురిస్తుంది. అందుకే నా "వెయ్యేళ్ల చరిత్రను" ఎంహెచ్‌కు అంకితం చేస్తూ గతాన్ని, వర్తమానాన్ని కూడా వర్గదృష్టితో చూడటమెలాగో నేర్పించిన వ్యక్తిగా ఆయనకు జోహారులర్పించానందుకే. నాలాంటి నా ముందటి రెండు మూడు తరాల కార్యకర్తలందరికీ ఆయన చెరగని స్ఫూర్తి. కొత్త ఆలోచనలను ఆహ్వానిస్తూ యువతను కలుపుకుని పోతూ మౌలిక విలువలను నిలబెట్టడంలో ఆయన పట్టువిడుపులు అనుసరణీయం... వాస్తవానికి ఎంహెచ్ జీవితం మలిదశలో మతోన్మాదం పెరుగుదల, సోవియట్ విచ్ఛిన్నం, సమాజంలో స్వార్థపూరిత అవకాశవాదం వెర్రితలలు వేయడం, సరళీకరణ వంటివన్నీ ఎదుర్కొన్నారు. ఇన్ని బాధ్యతలలోనూ సమస్యలలోనూ కార్యకర్తల పట్ల, తోటి నాయకుల పట్ల, సిబ్బంది పట్ల ఎంహెచ్ చూపిన ప్రేమానుభవాలు చెరగని ముద్రవేశాయి. ఆయన కుటుంబం మొత్తం ఆ విధంగానే ఉద్యమంతో నిలబడటం కూడా ఇందులో భాగమే. ఉదయం గారైతే అందరికీ అమ్మే. ఉద్యమంలో తప్పనిసరైన సమిష్టితత్వానికి పరస్పరత్వానికి వారి ప్రేమాభిమానాలు తార్కాణాలు.

2001 జూన్ 18న ఆయన మరణానంతర కాలంలో మోడీ రాకడ, కరోనా సవాలు వంటివీ చూశాం. ఇన్నిటిమధ్యనా ప్రజాశక్తి ముందుకు పోవడం, రాష్ట్ర విభజన తర్వాత నవతెలంగాణ పత్రిక ఏర్పాటు ఇవన్నీ ఎంహెచ్, ఇతర పెద్దలు వేసిన పునాదిపై వెలసినవే. తర్వాతి కాలంలో ఉద్యమానికి, పత్రికకూ కూడా నాయకత్వం వహించిన బాధ్యులు నాయకులు ఆ మార్గాన్ని ముందుకు సాగుతున్నందుకే ఈ రోజున కలుషిత వివాదాస్పద రాజకీయ వాతావరణంలోనూ ప్రజాశక్తి విభిన్న ఒరవడితో ప్రత్యేకత నిలబెట్టుకో గలుగుతున్నది. మీడియాలో చొరబడిన అనారోగ్యకర ధోరణులను సాంకేతిక ఆర్థిక సవాళ్లనూ తట్టుకుని విశిష్టత చాటుకుంటున్నది. ఎంహెచ్, ఆయనతో పాటు దీర్ఘకాలం పనిచేసిన బొమ్మారెడ్డి పేర్లమీద బహుకరించే అవార్డులు అందుకు ప్రతీకలుగా ఉంటాయి. ■

వాపసి... తాపసి... తామసి

ఈసారి ఎండాకాలమంతా మండాల్సిన కూరగాయలు అంతగా మండలేదు. అయితే అవి ఇప్పుడు తమ తడాఖా చూపిస్తున్నాయి. వడగండ్లు పిడుగుల్లా పంటలమీద పడుతున్నాయి. కూరగాయలు ఇప్పుడు పిరంగున్నయని అందరూ మాట్లాడుకుంటున్నారు. ఎన్నికలు దగ్గరయ్యేకొద్దీ మాటలు గోల్కొండ కోట దాటి వినిపిస్తున్నాయి. ధరలు, మాటలు, వరాలు పెరిగి పెరిగి అందుకోలేనంత ఎత్తులో ఉన్నాయి. ఇంకెక్కడో చేయలేని పనులు ఇక్కడ చేస్తామని కొందరంటుంటే, ఇక్కడ చేసిన పనులు దేశం మొత్తం చేస్తామని ఇంకొందరి ఉవాచ. రెండూ నమ్మశక్యంగ లేవుర భై అని నర్సింగు, యాదగిరి బాగా స్టడీ చేసి కనిపెట్టింద్రు. ఎవరి అభిప్రాయాలతో వాళ్ళున్నారు. కొందరు బయటికి చెప్తారు, కొందరు చెప్పరు. మిగతాదంతా సేం టూ సేం.



జంధ్యాల రఘుబాబు
9849753298

ఈ కాస్ట్లీ కాలంలో ఒక ఉపాయం. అదేమంటే అహనా పెళ్ళంట సినిమాలో కోడిని పైన కట్టేసి తెల్లన్నం తినే కోట పాత్ర ఇప్పుడు అందరికీ ఇష్టమవుతుంది. కూరగాయలు పైన కట్టేసి వాటిని చూసుకుంటూ తినొచ్చు. అయితే అలా కొనడానికి కూడా అవి అందుబాటులో లేవంటే, ఇంకో ఉపాయం, కూరగాయలు చెక్క లేదా మైనపు బొమ్మల రూపంలో కూడా దొరుకుతాయి. అప్పుడు ఎంచక్కా వాటిని పైన కట్టేసుకొని మనం తినేది తినొచ్చు. చిన్నప్పుడు మా ఇంటికి భోజనానికి రండి అని చిన్న చిన్న స్టీలు సామాన్లతో, కూరగాయల బొమ్మలతో అందరమూ ఆడుకున్నోళ్ళమే. పక్కింట్లో అంటే స్నేహితుల దగ్గర కూరగాయల అప్పు తీసుకుని ఆడేవాళ్ళం కూడా. అయితే ఆటంతా అయిపోయాక ఎవరి బొమ్మలు వాళ్ళు తిరిగి తీసుకోవడం పరిపాటి. పిల్లలు కదా!

పిల్లలే కాదు పెద్ద వాళ్ళు కూడా ఈ బొమ్మలాట ఆడతారని అందరికీ ఈపాటికే అర్థమైపోయి ఉంటుంది. రాజకీయ, సాంఘిక, ఆర్థిక, ఇంకా రంగమేదైనా ఎవరికి అవసరమైన కారణాలను బట్టి వాళ్ళు ఈ బొమ్మలాట ఆడతారు. అసలు బొమ్మను చేసి ప్రాణం పోసి అని వీటూరివారు పాట మొదలు పెట్టి తన ఆట ముగించేస్తే మిగతా పాట శ్రీశ్రీ రాశారని చెబుతారు. అలా ఈ పెద్దోళ్ళు కూడా ఇంకొకరి ఆటను తీసుకొని మిగతా ఆట ఆడతారు కూడా. నాకు పేకాట ఆడటం రాదు కాని చూడటం వచ్చు. యూనివర్సిటీలో మిత్రులు ఆడుతుంటే చూసేవాడిని. అక్కడ ఒకరు డ్రాప్ చేసిన ఆట ఇంకొకరు తీసుకొని ఆడేవారు. అసలు యుద్ధంలో ఒక్కొక్కరు పోతూ ఉంటే భారం తమపైన వేసుకొని ఆడేవాళ్ళను చూశాం. భక్తుల సోషల్ మీడియా యూనివర్సిటీ వారినడిగితే ఇలాంటివెన్నో గాథలు చెబుతారు. తాము ఎంత గొప్పగా ఆడేదీ ఉదాహరణలతో సహా చెబుతారు. అంతే కాదు తమకు అనుకూలంగా ఎంత బాగా రక్తికట్టిస్తారో అని తమ బాసులు ఆనందపడిపోయేంతగా రాస్తారు. నిజాలు రాయడం కష్టం కాని అసత్యాలు పలకడం ఎంతసేపు చెప్పండి? మనుషులను ఎలా బొమ్మలను చేసిందీ, ఆడుకుందీ కూడా తెలుసును కాని పైకి చెప్పరు. అదే అసలైన ఆట.



ఇక ఈ ఆటలో భాగంగా ఘర్ వాపసీ అనే నినాదం చాలారోజుల ముందే విన్నాం. దాన్ని వివిధ రూపాల్లో అమలుచేయాలన్న తాపత్రయాన్నీ చూశాం. ఇక ఎన్నికలు, ఎన్నో కలల రూపమైన రాజకీయాలు, ఎన్నికలు, అధికారం మనసు నిండా నిండి పొర్లుతున్నప్పుడు ఇంకెన్నో ఆటలు ఆడతారు, ఆడిస్తారు. బొమ్మలు మారుతూ ఉంటాయి. ఇంతకు ముందు తోలుబొమ్మలాట చూస్తూ ఉంటే ఆడించేవారు కనబడక భలే ఉందనుకునే

సురుకు

పిల్లల కాలం పోయింది. ఇప్పుడంతా రిమోట్ బొమ్మలే ఎక్కడ చూసినా. ఈ ఆట రాజులతో పాటు రాజర్షులు కూడా ఆడేవారు. రాజర్షి అంటే రాజ్యమేలుతున్న మహర్షి అన్నమాట. అప్పుడు మహర్షులు ఎలా ఉన్నారో, అసలున్నారో లేదో తెలీదు కాని ఇప్పుడు మాత్రం సన్యాసులు రాజ్యమేలుతున్నారని మా మిత్రుడు నవ్వుతూ చెబుతుంటాడు. ఈ సన్యాసులను సన్నాసులనీ అంటుంటాడు వాడు. ఎవరి అభిప్రాయం వారిదని గౌరవిస్తుంటాను అని కూడా ముక్తాయింపుగా చెబుతుంటాడు కూడా. సత్వగుణం, రజోగుణం, తమోగుణం ఇలా మూడు గుణాలు ఉన్నాయి. అవే నీ ఈస్థితికి కారణం నాయనా అని పైకి చెప్పి అవి ఉన్నందుకే తాను ఇలా ఉన్నాను, ఈ పనులు చేస్తున్నాను అన్న విషయం మాత్రం దాచేసేవారే ఈ క్యాటగిరీ కిందికి వస్తారు. గీతాకారుడు ఫలానా విధంగా చెప్పినాడనె, తమ గీతలు, రాతలు తామే చూసుకోవాలి అని లోలోన అనుకున్నా బైటికి తెలిసిపోతూ ఉంటుంది కూడా. గుణాలు, గణాలు అతి వేగంగా మారిపోతున్న రోజులు మరి!!

'మీ కథలో నేను లేను, నా కథలోనే మీరంతా ఉన్నారని' వాల్తేరు వీరయ్య సినిమాలో చెప్పినట్టు... మీ బొమ్మలాటలో నేను లేను, నా బొమ్మలాటలోనే మీరున్నారు అనేవాళ్ళే ఎక్కువమంది. అసలు ఈ ఆట ఆడాలంటే గాఢమైన కోరిక ఉండాలి. దాని కోసం తపస్సు చేయగలిగేంతగా ఉండాలి ఆ కోరిక. తపస్సు చేస్తున్నప్పుడు గజ్జెల శబ్దాలు వినిపించినా పట్టించుకోకూడదు. అవి డబ్బుల గలగలలేమోనని ఒక్క కన్ను తెరిచి చూస్తే తపస్సు భంగమైపోతుందన్న భయం ఒకవైపు. అసలు అది జపం కాదు "జపం జపం జపం కొంగ జపం" అని పాడేవాళ్ళున్నా ఒక చెవితో విని ఇంకో చెవితో విడిచిపెట్టాలి. ఒకవేళ మెదడున్నా ఈ మాటలు, పాటలు దానికి చేరనివ్వకూడదు. ఎందుకంటే రాజకీయం, అందులో బొమ్మలాట ముఖ్యం. చిన్నప్పుడు ఆట అయిపోయాక ఎవరి బొమ్మలు వాళ్ళు తీసుకుంటే ఈ ఆట మొదలయ్యేటప్పుడు బొమ్మల మార్పు చూడొచ్చు. అసలు సినిమా ఒక్క షోతోనే అయిపోదు కదా! ఒకదాని తరువాత ఒక షో వేస్తూనే ఉంటారు. చూసినోళ్ళు ఇంటికి పోతుంటే, టికెట్లు తీసుకునేవాళ్ళు తీసుకుంటుంటారు. ముందే ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నోళ్ళు చివరి నిమిషంలో వచ్చి లోనికి పోతుంటారు. ఈ బొమ్మలాటా అంతే. ఆడేవాళ్ళు, ఆడించే వాళ్ళు, చూసేవాళ్ళు ఎప్పుడూ ఉంటారు. ■


పోరాటస్ఫూర్తి

ప్రపంచ మానవాళి చరిత్రలో అతి గొప్ప సంఘటన 1917 అక్టోబర్ విప్లవం. భూతలంపై సమ సమాజం అనేది కలగా ఉన్నప్పుడు ఆ కలని సాకారం చేసిన విప్లవం అది. కాగా అక్టోబర్ విప్లవానికంటే దశాబ్దం ముందే ప్రజల్ని, విప్లవకారుల్ని ప్రభావితం చేసిన గొప్ప రచన మాక్సిమ్ గోర్కీ 'అమ్మ' నవల. మాక్సీమ్ గోర్కీ 'అమ్మ'ని చదివిన వారు ఎవరైనా ఒకసారి తమ అమ్మకు ఆ నవల చదివి వినిపించాలనుకుంటారు. అంతటి ప్రభావవంతమైన నవల అది. గోర్కీ రష్యన్ భాషలోనే రాసినా 1906లో తొలి ముద్రణ మాత్రం ఇంగ్లీషులో అయింది. ఆ తర్వాతే 1907లో రష్యన్ భాషలో వచ్చింది. వివిధ భాషల్లోకి అనువాదమై దేశదేశాలలో ప్రతి తరాన్ని ఉత్తేజితుల్ని చేసింది... చేస్తుంది... చేస్తూనే ఉంటుంది. ఈ నవలని క్రొవ్విడి లింగరాజు ఎంతో ఇష్టంగా, ప్రేమగా, శ్రద్ధగా తెలుగులోకి అనువాదం చేశారు. 'మదర్' పేరుతో ఉన్న ఈ నవలకు ఆయన 'అమ్మ' అనే పేరు పెట్టారు. అనంతరం ఎందరికో ఈ 'అమ్మ-విప్లవాల ఉగ్గుపాలు పోసి కార్యోన్ముఖులను చేసింది.



అనంతోజు మోహన్ కృష్ణ

'అమ్మ' నవల నేటికీ అనేకమందికి స్ఫూర్తిగా ఉంది. గోర్కీ 'అమ్మ' గొప్పతనాన్ని పరిచయం చేసి, తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు క్రొవ్విడి లింగరాజు. తెలుగు నాట ఎంతోమంది 'అమ్మ' నవల చదివి కమ్యూనిస్టులయ్యారు. సమాజంలో పీడితుల పక్షం వహించాలన్న ఆకాంక్షని, పట్టుదలని, ప్రేరణని అందించడంలో 'అమ్మ' పాత్ర అమేయమైంది. 'అమ్మ' గొప్పతనం తెలుసుకోడం ద్వారా మానవీయ ప్రవర్తనని అలవరుచుకుంటారు. హృదయ సంస్కారంతో వ్యవహరించడం తెలుస్తుంది.



ప్రపంచ సాహిత్యక్షేత్రంలో గొప్ప రచయితగా నిలిచిన మాక్సిం గోర్కీ రష్యా విప్లవానికి తన రచనల ద్వారా తోడూనీడై నిలిచాడు. అతిపేద కుటుంబం. బాల్యంలోనే తండ్రిని కోల్పోయాడు. తల్లి వేరొకర్ని వివాహం చేసుకున్నది. తొమ్మిదో యేటనే బుక్కెడు బువ్వ కోసం పరితపించాడు. తన సహచరులతో పెనుగులాడాడు. ఆయన బాల్యమంతా బంధిఖానాల్లో మగ్గిపోయింది. పాత ఇనుప సామాన్లు, ఖాళీ సీసాలు, చిత్తుకాగితాల్ని ఏరుకున్న ఒక స్లమ్ డాగ్ బిడ్డడు గోర్కీ. అవాంతరా లన్నింటినీ ఎదుర్కొని కుటుంబానికి ఆసరాగా నిలిచాడు. తల్లే తొలి గురువైంది. ఆమె నేర్పిన అక్షరంతోనే గోర్కీ లోకానికి దివిటై వెలుగు ప్రసరించాడు. 1901లో 'సాంగ్ ఆఫ్ ద స్టార్మీ పెట్రెల్' తుఫాను పిట్ట పాట ద్వారా సునామీలా దూసుకొచ్చాడు. ఆనాటి జార్‌ల పరిపాలనలో రష్యా సామ్రాజ్యంలో మెరిక లాంటి రచయితగా ఎదిగాడు. అనతి కాలంలోనే ప్రపంచ సాహిత్య క్షేత్రంలోనే గొప్ప రచయితగా నిలిచాడు. రష్యా సామ్రాజ్యం, దాని ఏలికలు, పాలకుల పునాదులను పెకిలించగల రచనలను చేశాడు. గోర్కీ తన మేధా సంపత్తి నుంచి పురుడు పోసుకున్న 'అమ్మ'(1906) నవల ద్వారా అన్నార్తులు, పేదలు, కడుబీదలు, కార్మికుల పక్షాన గొంతుకై ప్రభవించాడు. 1901లో రచించిన 'ఫోమా గార్డియన్' (ద మ్యాన్ హు వాస్ ఎ ఫ్రెండ్) రచన రష్యన్ సాహిత్యంలోనే కలికితురాయిగా నిలిచిపోయింది. ఆనాటి రష్యన్ సమాజంలోని బూర్జువాలు, భూస్వాముల వర్గ దృక్పథాన్ని యథార్థంగా చిత్రీకరించిన నవల ఇది. రష్యా సామ్రాజ్యమంతా గోర్కీ ఐదేళ్లపాటు కాలినడకన కలియదిరిగి ఆనాటి పీడిత ప్రజల కడగండ్లని కళ్లారా చూడటమే కాదు... స్వయంగా అనుభవించాడు. అదే ఆయనను పీడితులు, శ్రామికుల పక్షాన నిలబెట్టింది. వారి తరపున అక్షరమై గర్జించాడు. అది రష్యన్ విప్లవానికి బీజం పడిన రోజులు కావడం, అమ్మ నవల అదే సమయంలో రావడం, ఉద్యమకారులకు, అనేకులకు ప్రేరణనిచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందిని ఉత్తేజితులను చేసింది. అతని రచనల్లోని సూటిదనం, నిక్కచ్చితత్వం, వాస్తవికత యథార్థతను సంతరించుకొని నేటికి ఎందరికో స్ఫూర్తినిస్తున్నదంటే అతిశయోక్తి కాదు. వంద ఏండ్లయినా వన్నె తగ్గని రచన అది. నేటికీ సజీవమై మన సాహిత్యంలోనూ గుబాళిస్తున్నది. పోరాటస్ఫూర్తిని ప్రోది చేయడమే కాదు, మనుషుల మధ్య మనిషిగా బతకడంలోని ఉదాత్తతని చెప్పే నవలను ప్రపంచానికి అందించిన గోర్కీ 87వ వర్ధంతి సందర్భంగా మరోసారి ఆ పోరాటస్ఫూర్తితో పని చేయాల్సిన అవసరం గతం కంటే నేడు ఎక్కువగా ఉంది. ■



తను కొవ్వొత్తిలా కరిగి బిడ్డల జీవితాల్లో వెలుగు నింపుతాడు. తన జీవితం మొత్తం పిల్లల విజయానికై శ్రమిస్తాడు. మన ఆశలే తన ఆయువుగా, మన గెలుపే తన లక్ష్యంగా, మన జీవితాన్ని నిలబెట్టేందుకు.. మన కోసం నిత్యం శ్రమించిన నిస్వార్థ శ్రామికుడు. ఎన్నో బాధ్యతల్ని నెత్తిన మోస్తూ... పిల్లల్ని పెంచి పెద్ద చేస్తాడు. తన కలలు, ఆశయాలు, ఆశలు అన్నీ వదిలేసుకొని పిల్లలే ప్రపంచంగా భావిస్తాడు. వాళ్లకు ఓ జీవితాన్ని అందిస్తాడు. వాళ్లు తప్పటడుగులు వేసిన ప్రతిసారీ... సరిదిద్దే బాధ్యతను తనే మోస్తాడు. పిల్లల ఆనందంలోనే తన ఆనందాన్ని వెతుక్కుంటాడు. అతడే నాన్న. బిడ్డల్ని అమ్మలా లాలించే తండ్రులు సైతం ఎందరో ఉన్నారు. పిల్లలకు అన్నీ తామై తండ్రిలా బాధ్యత వహిస్తున్న ఒంటరి తల్లులు మరెందరో ఉన్నారు. వీరందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు.

– పాలపర్తి సంధ్యారాణి

నాన్నకు ప్రేమతో...

నా ధైర్యం నాన్న



నాన్న తిరుపతయ్య. అమ్మ సుగుణ. నాకొక చెల్లెలు. నాన్న బి.హెచ్.ఈ.ఎల్.లో ఇ.డి కి పి.ఎ గా చేసేవారు. ఇంట్లో నన్ను ఎంతో గారబంగా, ప్రేమగా చూసుకునేవారు. ఆ రోజుల్లోనే స్కూటర్, భారీ వాహనాలు నడపటం నేర్చుకున్న. నాన్నకు సావిత్రి సినిమాలంటే చాలా ఇష్టం. వర్షం పడుతుంటే ఇద్దరం పకోడీలు తింటూ సావిత్రి సినిమాలు చూసేవాళ్ళం. అలా సినిమాలు చూస్తూ ఆవిడ నటన, అభినయాలు నా మనసులో ముద్రించుకు పోయాయి. మావి చిగురు సినిమాలో ఆమని నటన చూసి నేనూ నటించాలని నిర్ణయించుకున్న. నాన్నకు చెబితే ఒప్పుకోలేదు. బంధువులు ఏమనుకుంటారో, మనది సినీ కుటుంబం కాదు కదా అని ససేమిరా అన్నారు. వెంటనే పెండ్లి చేసి పంపించేశారు. అయిన నా మనసులో కోరిక అలాగే ఉండి పోయింది. నా కోరికను మా వారికి చెబితే ఎంతో ప్రోత్సహించారు. అయితే నేను నటిస్తున్న విషయం నాన్న వాళ్లకు తెలియకుండా నాలుగేండ్లు జాగ్రత్త పడ్డాను. కంప్యూటర్ క్లాసులకు వెళ్తున్నానని చెప్పేదాన్ని. తర్వాత తెలిసింది. అయిష్టంగానే ఒప్పుకున్నారు. నా ముందు మెచ్చుకోక పోయినా బైటి వాళ్ళతో మా అమ్మాయి బాగా నటిస్తోంది అని చెప్పుకుని సంతోషించేవారు. కథలో బలం ఉన్నవి, కుటుంబంతో చూడ దగ్గ సినిమాలు ఎంచుకోమని సలహా ఇచ్చేవారు. నిబద్ధతతో పని చేయాలని చెప్పేవారు. నా ధైర్యం నాన్న. ఆయన మరణించినా ఎప్పుడూ నాతోనే ఉన్నారనే అనే భావన. నాన్న జ్ఞాపకాలే నా ఊపిరి.

– జయవాణి, సినీ నటి



అమ్మలేని లోటు తీర్చాడు



అమ్మ లక్ష్మీ, నాన్న శ్రీనివాస్ రావు. మా అన్నయ్య రాజేష్. తను ఫోటోగ్రాఫర్. నేను పుట్టింది హనుమాన్ జంక్షన్‌లో. అయితే కొన్నాళ్ళు గుడివాడలో పెరిగాను. అది మా స్వగ్రామం. మా తాతయ్యకు సౌండ్ సర్వీస్ ఉండేది. అంటే సభలకు, ప్రోగ్రాంలకు మైక్ సిస్టం ఏర్పాటుచేయడం. దాదాపు 60 ఏండ్లుగా అదే వృత్తిలో ఉన్నారు. అలా సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయడానికి తాతయ్యతో పాటు నేనూ వెళ్ళేదాన్ని. భయం లేకుండా డాన్సులు చేయడం చేసేదాన్ని. అనుకోకుండా మేము హైద్రాబాద్‌కి రావలసి వచ్చింది. నాన్న ఇంటీరియర్ డిజైనింగ్, కార్పెంటర్ పనులు చేసేవారు. ఒక సారి అనుకోకుండా సూపర్ స్టార్ కృష్ణ ఇంట్లో పని చేసే అవకాశం వచ్చింది. వాళ్ళింట్లో ఒక ఫంక్షన్ జరుగుతున్నప్పుడు మమ్మల్ని ఆహ్వానించారు. అక్కడకి వచ్చిన నటీనటులతో ఫొటోలు తీసుకుంటూ సందడి సందడిగా ఉంటే, ఓ తమిళ్ డైరెక్టర్ నన్ను చూసి నా వివరాలు అడిగి తెలుసుకుని సినిమాలో నటించే అవకాశం ఇచ్చారు. అప్పుడు నాన్న 'మనకు ఎటువంటి సినిమా నేపథ్యం లేకపోయినా అవకాశం వచ్చింది. మనం నిజాయితీగా ఉన్నంత వరకు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. నీ సినిమాలకు సంబంధించిన వన్నీ నేను దగ్గరుండి చూసుకుంటాను' అని ప్రోత్సహించారు. నాకు నటనంటే అసలు తెలియదు. నాన్న దాదాపు 300 డి.వి.డి కాసెట్లు తెచ్చి శ్రీదేవి, సావిత్రి, సౌందర్య ఇలా మొదలైన మహా నటీమణుల నటనను గమనిస్తూ వుండమనేవారు. నా ఆహార విషయంలో శ్రద్ధ పెట్టేవారు. షూటింగ్స్ వెళ్ళేటప్పుడు మొదట్లో అమ్మ, నాన్న ఇద్దరూ వచ్చేవారు. అమ్మకు అనారోగ్యం మొదలయినప్పటి నుండి నాన్న ఒక్కడే వచ్చేవాడు. అమ్మ అనారోగ్య రీత్యా సినిమాలు చేయకూడదనుకున్నాను. ఎందుకంటే షూటింగ్స్ కోసం వేరే ప్రాంతాలకు వెళ్ల వలసి వచ్చేది. అమ్మను చూసుకోవడానికి వీలుగా తెలుగు సీరియల్స్‌లో నటించడం మొదలు పెట్టాను. అమ్మ పోయిన ఏడాదికి నా పెండ్లి చేశారు. నేను గర్భవతిని అయ్యాక ఇంటికి తీసుకొచ్చి నాకేం కావాలో అన్నీ అడిగి మరీ చేసిపెట్టేవాడు నాన్న. అమ్మ లేని లోటు తెలియనివ్వలేదు. నాన్న నాలుగు నెలల కిందట కన్నుమూశారు. నాన్న రుణం తీర్చుకోలేనిది.

– విష్ణు ప్రియ, బుల్లితెర నటి

నిస్వార్థ శ్రామికుడు



నాన్న బందా శ్రీరామశర్మ, పే ఎండ్ అకౌంట్స్‌లో ఉద్యోగి. అమ్మ చంద్రా వతి. వారికి మేము ఐదుగురం పిల్లలు. మా స్వగ్రామం వేటపాలెం. నాన్న ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పెరిగాము. నాన్నకు నేను శాస్త్రవేత్త కావాలని అనుకున్నారు. ఆయనకు లెక్కలన్నా, సైన్స్ అన్నా చాలా ఇష్టం. నాకు చిన్నప్పటి నుంచీ సైన్సుపై శ్రద్ధ పెరగడానికి నాన్నే కారణం. ఏ ఊరు బదిలీ అయిన ముందుగా ఆ ఊర్లో మంచి పాఠశాలలు ఏమున్నాయో కనుక్కుని, ఉపాధ్యాయులతో మాట్లాడి, దగ్గరుండి మమ్మల్ని పాఠశాలల్లో చేర్పించేవారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించే వారు. ప్రథమ స్థానం చదువుదే అయినా ఆటల్లో కూడా ప్రోత్సహించేవారు. నేను తొమ్మిదో తరగతి వరకు జిల్లా స్థాయిలో ఖో ఖో ఆడదాన్ని. ప్రతి శనివారం స్నేహితులతో సినిమాకు పంపేవారు. వేసవి సెలవల కోసం ఎంతో ఎదురు చూసేవారం. ఎందుకంటే సెలవలు రాగానే ఏదో ఒక ఊరు తప్పనిసరిగా తీసుకుని వెళ్లేవారు. వాటి చరిత్ర, ప్రాముఖ్యత, శిల్పకళా నైపుణ్యం మొదలైన అంశాల గురించి వివరంగా చెప్పేవారు. ప్రతి విషయాన్ని కూలంకుషంగా తాను తెలుసుకుంటూ మాకు చెప్పేవారు. విజ్ఞానానికి బాగా ప్రాధాన్యం ఇచ్చేవారు. కష్టాల్లో ఉన్నవారిని చూసి చలించి పోయేవారు. మేము ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకునే వారు. నేను శాస్త్రవేత్తను అయినందుకు నాపై ప్రత్యేక అభిమానం. నన్ను చూసి కాస్త గర్వంగా కూడా ఫీల్ అవుతారు. జీవితంలో క్లిష్ట సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి, ఎలా పరిష్కరించుకోవాలో నేర్పారు. ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉండటానికి నాన్నే కారణం. నా ఆశలే తన ఆయువుగా, నా గెలుపే తన లక్ష్యంగా, నా జీవితాన్ని నిలబెట్టేందుకు.. నా కోసం నిత్యం శ్రమించిన నిస్వార్థ శ్రామికుడు మా నాన్న.

– బందా రుక్మిణి, శాస్త్రవేత్త

ఆకర్షణీయమైన అలంకరణకు...

మనది అనుకునే ఇల్లు అందంగా కనిపించాలన్న ఆశ ఎవరికి మాత్రం ఉండదు. ఇంట్లోకి అడుగుపెట్టిన అతిథులు మీ డ్రాయింగ్ రూంని చూస్తూ ఉండిపోవాలనీ, వారి కండ్లలో మీ అభిరుచి పట్ల అభినందన కనిపించాలనీ ఎవరికి మాత్రం అనిపించదు. కాకపోతే ఇందుకు చాలానే అవాంతరాలు కనిపిస్తాయి. ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టే శక్తి లేకపోవడం, ఇరుకైన గదులు, అద్దె ఇల్లులాంటి సమస్యలతో అనుకున్నా ఇంటిని అలంకరించుకోలేకపోతుంటారు. అందుకోసమే ఈ చిన్న చిట్కాలు...

వాల్ స్టికర్స్: ఆన్‌లైన్ షాపింగ్ పుణ్యమా అని ఇప్పుడు వాల్‌స్టికర్స్ అందరికీ అందుబాటులోకి వచ్చాయి. వీటి ధరలు కూడా మరీ అంత ఎక్కువగా ఉండవు. కాకపోతే ఎలాంటి బొమ్మని ఎంచుకోవాలి? అది ఎంత పరిమాణంలో ఉండాలి? అన్న విషయాలను ఒకటికి రెండుసార్లు తరచి చూసుకోవాలి. గోడ రంగుని కూడా పరిగణలోకి తీసుకోవాలి. మనం ఆర్డర్ చేసిన వాల్ స్టికర్ ఒకే షీట్ మీద వస్తోందా లేకపోతే వేర్వేరు స్టికర్స్‌ని అసెంబుల్ చేసుకోవాలా అన్న విషయాన్ని కూడా గమనించుకోవాలి.

పోస్టర్స్ : గృహాలంకరణకు సంబంధించి అతి చవకగా లభించేవి వాల్ పోస్టర్లే. కాకపోతే చవగ్గా దొరుకుతోంది కదా అని ఇల్లంతా నింపితే మాత్రం అసలుకే మోసం వస్తుంది. మరీ భారీ పరిమాణంలో ఉండే పోస్టర్లు ఒకోసారి ఇల్లు ఇరుకుగా ఉన్న భావన కలిగిస్తాయి. కాబట్టి మరీ ఆడంబరంగా తోచని పోస్టర్లని ఎన్నుకోవాలి. వీటిని సెలోఫిన్ టేప్‌తో అతికిస్తే త్వరగా ఊడిపోవడమే కాకుండా, గోడ మీద కూడా మరకని మిగులుస్తాయి. దీనికి బదులు మెడికల్ షాపుల్లో దొరికే తెల్లటి సర్జికల్ టేపుని ఉపయోగిస్తే, ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇటు గోడకీ, అటు పోస్టరుకీ నష్టం కలగకుండా తీసివేయవచ్చు.

సాధారణ వస్తువులతోనే : అలంకరణకు ఎక్కువ అవకాశం లేనప్పుడు నిత్యం వాడుకునే వస్తువుల్లోనే మరింత కళాత్మకంగా కనిపించేవి ఎన్నుకోవచ్చు. బట్టలు తగిలించే హాంగర్స్, కర్టెన్ రాడ్స్, పెన్‌స్టాండులు, గడియారాలు, నైట్ ల్యాంప్స్ వంటివి కొంచెం విభిన్నమైనవి ఎంచుకోవచ్చు.

చిన్న చిన్న బొమ్మలతో : ఇంట్లో చిన్న బొమ్మలు చాలానే పేరుకుంటాయి. చాక్లెట్లతో పాటుగా వచ్చినవో, బజార్లలో కొనుక్కున్నవో, కీచెయిన్లు ఊడిపోయినవో మిగిలిపోయిన బొమ్మలను అక్కడక్కడా అతికించవచ్చు. ఫ్రిజ్ తలుపులకీ, కిటికీ చెక్కలకీ, స్విచ్ బోర్డులకీ డబల్ స్టికర్‌తో అంటించి ఎప్పుడు కావాలంటే అప్పుడు తొలగించవచ్చు.

ఉపాయంతో : అందరికీ సొంత ఇల్లు ఉండాలనేమి లేదు కదా. అద్దె ఇండ్లలో మేకులు కొట్టనివ్వకపోవచ్చు. గోడలకి ఏది పడితే అది అతికించడానికి ఓనర్లు ఒప్పుకోకపోవచ్చు. అయినా కూడా కాస్త శ్రద్ధ పెడితే గదిని అలంకరించేందుకు చాలా ఉపాయాలు తడతాయి. ఫ్రిజ్ మీద ఒక బొమ్మల కొలువు తీరుతుంది, బెడ్‌ల్యాంప్ నుంచి ఒక అందమైన బొమ్మ వేళ్లాడుతుంది, టీవీ కింద ఉన్న కేబుల్ బాక్స్ మీద ఒక టెడ్డీ బేర్ కూర్చుంటుంది... కాస్తంత ఉపాయం ఉంటే గది మొత్తం అందంగా మారిపోతుంది.



భారత రాజ్యాంగం ఒక జీవన విధానం

నవతెలంగాణ -భువనగిరి

భారత రాజ్యాంగం కేవలం లిఖితపూర్వకమైన డాక్యుమెంటే కాదు.. అది ఒక జీవన విధానమని, భారతదేశం ఎలా ఉండాలి అనే ఒక ఆలోచన అని సుప్రీంకోర్టు రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏ.అనంతరెడ్డినగర్, కొండపల్లి ఉత్తమ కుమార్(దీప్తి హోటల్లో) ప్రాంగణంలో శనివారం ఐలూ రాష్ట్ర అధ్యక్షులు జె.విద్యాసాగర్ అధ్యక్షతన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మూడో మహాసభ ప్రారంభమైంది. ముందుగా అఖిలభారత న్యాయవాదుల సంఘం జెండాను సీనియర్ న్యాయవాది, ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు కొత్త బుచ్చిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తి సాధారణ వృత్తి కాదన్నారు. రాజ్యాంగంలో రాసిన.. పేర్కొనబడిన ఏకైక వృత్తి అని తెలిపారు. న్యాయవాదిగా బార్ కౌన్సిల్లో ఎంటర్ అయినప్పుడు చేసిన శపథం మరోసారి అందరం చదువుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగంలోని పౌర హక్కులు, చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మనపై ఉందని, ఇది ఉన్నతమైన వృత్తి అని చెప్పారు. ఈ మహాసభలో యూనియన్ ఆల్ ఇండియా కార్యదర్శి సురేంద్రనాథ్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, ఏఐఎల్ రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శులు కొల్లి సత్యనారాయణ, నర్రా శ్రీనివాసరావు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడి వెంకటరెడ్డి, ఎండి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఐలూ రాష్ట్ర మహాసభ

ఐలూ రాష్ట్ర మహాసభ ప్రాంగణంలో భువనగిరి చరిత్రకు సంబంధించిన సుమారు 60 కటౌట్లను ఏర్పాటు చేశారు. న్యాయవాదుల హక్కులు, డిమాండ్లు, కక్షిదారుల ఇబ్బందులకు సంబంధించిన ప్రచురణలను ప్రదర్శించారు. అవి న్యాయవాదులను ఆకట్టుకున్నాయి. ప్రముఖ చిత్రకారుడు చంద్రకుమార్ వాటిని తయారు చేశారు.

రూ.88,000 కోట్లు గల్లంతు

(మొదటిపేజీ తరువాయి)

ఆర్‌బీఐకి చేరకపోవడం విశేషం. దేశంలో బెంగళూరులోని భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రన్ (పీ) లిమిటెడ్, నాసిక్‌లోని కరెన్సీ నోట్ ప్రెస్, మధ్యప్రదేశ్‌లోని దేవాస్‌లో ఉన్న బ్యాంక్ నోట్ ప్రెస్‌లలో కరెన్సీ నోట్లను ముద్రిస్తున్నారు. 2016లో పాతనోట్లను రద్దు చేసి కొత్త రూ.500 నోట్లను ప్రవేశపెట్టిన సమయంలో దేశంలోని మూడు ప్రింటింగ్ ప్రెస్‌ల నుంచి 8,810.65 మిలియన్ల రూ.500 నోట్లను ముద్రించారు. కానీ, అందులో కేవలం 7,260 మిలియన్ల నోట్లు మాత్రమే ఆర్‌బీఐకి చేరాయి. మిగతా 1,760.65 మిలియన్ల నోట్లకు సంబంధించిన సమాచారం ఆర్‌బీఐ వద్ద లేదు. వీటి విలువ రూ.88,032.50 కోట్లుగా ఉందని మనోరంజన్ తెలిపారు. ఆర్‌టీఐ సమాచారం ప్రకారం.. 2016-17 మధ్య కాలంలో 1,662 మిలియన్ల రూ.500ల నోట్లను ముద్రించినట్లు నాశిక్ మింట్ వెల్లడించింది. ఇదే సమయంలో బెంగళూరులోని ప్రెస్‌లో 5,195.65 మిలియన్లు, దేవస్‌లో 1,953 మిలియన్ల నోట్లను ముద్రించారు. మొత్తంగా 8,810.65 మిలియన్ల నోట్లను ముద్రించగా.. ఇందులో 7260 మిలియన్ల నోట్లే ఆర్‌బిఐకి చేరాయి. నోట్ల ముద్రణ, ఆర్‌బీఐకి చేరిన నోట్ల వ్యత్యాసంపై విచారణ చేపట్టాలని ఆర్‌టిఐ కార్యకర్త మనోరంజన్ సెంట్రల్ ఎకనామిక్ ఇంటెలిజెన్స్ బ్యూరో, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లకు లేఖ రాశారు.

కిషన్‌రెడ్డివన్నీ అబద్ధాలే..

(మొదటిపేజీ తరువాయి)

కొట్టిపారేశారు. అవి అబద్ధాలని నిరూపించేందుకు వీలుగా త్వరలోనే పూర్తి ఆధారాలతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తామని వెల్లడించారు. ఈ మేరకు హరీశ్‌రావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను కేంద్రం ఏ మేరకు నెరవేర్చిందో చెప్పాలంటూ కిషన్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏమయ్యాయని నిలదీశారు.

బీబీనగర్ నిమ్స్‌కు కేంద్రం నామమాత్రపు నిధులనే విడుదల చేసిందని తెలిపారు. ఆరోగ్య శ్రీ కింద తమ ప్రభుత్వం కొండంత నిధులను ఇస్తుంటే... ఆయుష్మాన్ భారత్ కోసం కేంద్రం గోరంత నిధులనే విడులుస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి రావాల్సిన పలు బకాయిలపై కేంద్రానికి లేఖలు రాసీ రాసీ తాము అలసిపోయామని వాపోయారు. ఈ

అంశాలపై ముందు సమాధానం చెప్పాలంటూ కేంద్ర మంత్రిని డిమాండ్ చేశారు. తెలంగాణకు రావాల్సిన రూ.723 కోట్ల పరిహారాన్ని వెంటనే ఇవ్వాలంటూ ఫైనాన్స్ కమిషన్ చెప్పి మూడేండ్లయినా ఎందుకు ఇవ్వటం లేదన్నారు. ఏపీ ఖాతాలో పొరపాటున జమ అయిన రూ.495 కోట్లను ఇప్పటికీ ఇవ్వకుండా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయకు రూ.24,205 కోట్ల సాయం చేయాలంటూ నిటి అయోగ్ చెప్పినా మోడీ సర్కార్ పట్టించుకోవటం లేదన్నారు. బోరు బావులకు విద్యుత్ మీటర్లను బిగించాలనే నిబంధనతో తెలంగాణా రూ.30 వేల కోట్ల మేర నష్టపోయిందని తెలిపారు. ఎఫ్‌ఆర్‌బీఎమ్ నిబంధనలను మార్చటం వల్ల రూ.15,033 కోట్లను నష్టపోయామని చెప్పారు. పన్నుల వాటాను కేంద్రం సక్రమంగా అమలు చేసి ఉంటే రూ.33,712 కోట్లు తెలంగాణాకు అదనంగా వచ్చేవని తెలిపారు. ఈ విధంగా అన్ని రకాలుగా కలిపి రాష్ట్రం రూ.1,35,812 కోట్లను నష్టపోయిందనీ, వీటన్నింటినీ కేంద్రం ఎందుకివ్వటం లేదనే విషయమై కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలంటూ హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

బ్రిజ్ భూషణ్‌పై సాక్ష్యాలు సేకరించిన పోలీసులు!

న్యూఢిల్లీ : మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఫొటోలు, వీడియో సాక్ష్యాధారాలను ఢిల్లీ పోలీసులు సేకరించినట్టు తెలుస్తోంది. ఆయనపై ఆరుగురు మహిళలు ఫిర్యాదు చేయగా, నలుగురి ఫిర్యాదుల్లో ఫొటో సాక్ష్యాలు, ముగ్గురి ఫిర్యాదుల్లో వీడియో సాక్ష్యాలు ఉన్నట్టు సమాచారం. ఈ కేసుల్లో ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన 1,500 పేజీల ఛార్జిషీటులో ఈ ఆధారాలను కోర్టుకు సమర్పించినట్టు జాతీయ మీడియా కథనాలను బట్టి తెలుస్తోంది.మహిళా రెజ్లర్ల ఫిర్యాదులపై నిర్వహించిన దర్యాప్తులో భాగంగా 200 మందికిపైగా సాక్షుల స్టేట్‌మెంట్లను ఢిల్లీ పోలీసులు రికార్డు చేశారు. బాధితుల ఆరోపణలకు బలం చేకూర్చే స్టేట్‌మెంట్లను ఛార్జిషీటులో పొందుపరచి, కోర్టుకు సమర్పించారు. 100 స్టేట్‌మెంట్లు ఈ ఆరోపణలకు బలం చేకూర్చేవిగా ఉన్నాయని పోలీసులు గుర్తించారు. ఫొటోలు, వీడియోలు, కాల్ రికార్డులు వంటి టెక్నికల్ ఎవిడెన్స్ (సాంకేతిక ఆధారాలు)ను కూడా కోర్టుకు సమర్పించారు. దీనిపై కోర్టు విచారణ ఈ నెల 22న జరుగుతుంది.డబ్ల్యూఎఫ్ఐ కార్యాలయం, టోర్నమెంట్లు, క్యాంపులు, ఇతర కార్యక్రమాలు జరిగేటపుడు తమపై బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడినట్టు మహిళా రెజ్లర్లు ఆరోపించారని ఢిల్లీ పోలీసులు తెలిపారు. పతకాలు పొందిన సందర్భంగా జరిగిన కార్యక్రమాలు, గ్రూప్ ఫొటోలు తీసుకున్న సందర్భాల్లో తీయించుకున్న ఫొటోలు, వీడియోలను ఫిర్యాదుదారులు సమర్పించారని తెలిపారు. ప్రత్యక్ష సాక్షుల కథనాలు, టోర్నమెంట్ రిఫరీలు, సిబ్బంది, కో-పార్టిసిపెంట్ల స్టేట్‌మెంట్లను కూడా ఛార్జిషీటులో పొందుపరచినట్టు తెలిపారు.

రెజ్లర్లపై ఎఫ్ఐఆర్ రద్దు చేయాలి

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లు బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్ తదితరులు నిరసన తెలుపుతున్న సమయంలో మే 28న జరిగిన ఘర్షణకు సంబంధించిన కేసులో రెజ్లర్లకు వ్యతిరేకంగా నమోదైన కేసును రద్దు చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు.

నిరంతర ప్రక్రియ..

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో చేతివృత్తుల వారి జీవన ప్రమాణాలు పెంచడానికి వీలుగా బీసీలకు రూ.లక్ష సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సంకల్పించిందనీ, అయితే అది ఒక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి గంగుల అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం తగిన కృషి చేస్తున్నదని తెలిపారు. కులవృత్తుల్లోని చేతివృత్తులకు చేయూతనిచ్చి ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ప్రత్యేకంగా రూ. లక్ష సాయాన్ని సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. అందుకు సంబంధించి శనివారం వరకు 2,70,000 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదయ్యాయని తెలిపారు. మొదటగా అర్హతకలిగిన లబ్ధిదారుల్లోని అత్యంత పేదవారికి అందజేస్తామని వెల్లడించారు. ప్రతి నెలా 5వతేదీ లోపు కలెక్టర్లు లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు. ఇన్‌చార్జి మంత్రులు ధృవీకరించిన జాబితాలోని లబ్ధిదారులకు ప్రతీ నెల 15వ తారీఖున స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా సహాయాన్ని అందజేస్తామన్నారు. దరఖాస్తుదారులు కేవలం https://tsobmmsbc. cgg.gov.in వెబ్‌సైట్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ ఫారాన్ని ఏ ఆఫీసులోనూ, ఏ అధికారికి సమర్పించాల్సిన అవసరం లేదని గుర్తుచేశారు. ఎంపికైన లబ్ధిదారులు నెలరోజుల్లోపు తమకు నచ్చిన, కావాల్సిన పనిముట్లను, సామాగ్రిని కొనుక్కోవాలని సూచించారు . లబ్ధిదారుల అభివృద్ధి కోసం అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. నెలలోపు లబ్ధిదారులతో కూడిన యూనిట్ల ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. బీసీ సహాయం పథకం తొలిదశ అమలును బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రావెంకటేశం క్యాబినెట్ సబ్ కమిటీకి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణి కుముదిని, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బి వెంకటేశం, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాం

(మొదటిపేజీ తరువాయి)

మండపంలో శనివారం పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే పన్నుల వాటా శాతం పెరిగిందన్నారు. తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోడీ ఎంతగానో సహకరించారని తెలిపారు. తెలంగాణ అభివద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రానికి తొమ్మిదేండ్లలో రూ.5లక్షల 27వేల కోట్లు వచ్చినట్టు చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఇద్దరూ ఒకే వేదికపై ఇలాంటి చర్చ చేస్తే అన్ని రాజకీయ పార్టీలకు ప్రజా ఎజెండాగా మారే అవకాశం ఉంటుందని ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏం చేసింది.. ఇంకా ఏం చేయడానికి అవకాశం ఉంది.. అనే అంశాల మీద ప్రజలకు అవగాహన వస్తుందన్నారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించినా, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినా అన్నీ ప్రజాధనంలో నుంచే కేటాయిస్తాయని ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి గురించి పౌర సమాజం, మేధావులు, ఆలోచనాపరులు, పాత్రికేయులు సోషల్ స్క్రూటినీ ఉండే విధంగా ఒక వ్యవస్థ ఏర్పాటు చేస్తానని సీఎం కేసీఆర్ గతంలో ప్రకటించారని చెప్పారు. ఇలాంటి బహిరంగ చర్చల ద్వారా ప్రభుత్వం గురించి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం సాధ్యమవుతుందన్నా రు.ఇలాంటి బహిరంగ చర్చా వేదికలు మంచి సంప్రదాయమని సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇలాంటి చర్చా వేదికల ద్వారా వాస్తవానికి నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి.. ఎక్కడున్నాయి.. అనే అంశాల పట్ల శోధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే రఘునందన్ రావు, నాయకులు డీకే అరుణ, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి తదితరులు

సంతోషదాయకం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రొఫెసర్ హరగోపాల్, పద్మజాషాతో సహా 152 మంది పెట్టిన కేసులను ఎత్తేయడం సంతోషదాయకమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలను ప్రకటించారు. ఉపా చట్టాన్ని దేశవ్యాప్తంగా ఎత్తేయడానికి ప్రజాతంత్రవాదులు ముందుకు రావాలని, కేసీఆర్ చొరవ చూపాలని కోరారు. 1987లో తనపైనా టాడా కేసులు పెట్టారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతుకలపైన ఉపాలాంటి కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు.

స్వాగతిస్తున్నాం : నారాయణ

ప్రొఫెసర్ హరగోపాల్‌పై పెట్టిన ఉపా కేసును నమోదు చేయడాన్ని సీపీఐతోపాటు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు వ్యతిరేకించడంతో సీఎం కేసీఆర్ ఆ కేసును వెనక్కి తీసుకోవాలంటూ డీజీపీకి ఆదేశాలు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నామని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ తెలిపారు. హరగోపాల్ తెలంగాణ ఉద్యమంతోపాటు అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని యావత్తు దేశానికి తెలిసేలా ప్రసంగాలు చేశారని పేర్కొన్నారు.

ఉపా చట్టం రద్దు చేయాలి పార్టీలు మేనిఫెస్టోల్లో పెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర పౌరహక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, అరుణోదయ విమలక్క, పీఓడబ్ల్యూ సంధ్య, ప్రొఫెసర్ పద్మజాషా, వేదిక కో కన్వీనర్లు ఎమ్ రాఘవాచారి, కే రవిచందర్ సహా 29 ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. తాడ్వాయి పోలీసులు పెట్టిన 'ఉపా' కేసులతో పాటు గతంలో ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్న కార్యకర్తలపై పెట్టిన కేసులన్నీ తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ తనపై 'ఉపా' చట్టం కింద కేసు నమోదు కాగానే సమాజంలో భిన్న వర్గాలకు చెందిన అధికారులు, మేధావులు, కవులు, కళాకారులు, రాజకీయపార్టీల నేతలు, ప్రజలు వేగంగా స్పందించారనీ, ఇదే తరహా చొరవ ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించేలా ఉండాలని ఆకాంక్షించారు. తాము పోరాడి సాధించుకున్న తెలంగాణ ఇది కాదని స్పష్టం చేశారు. 'ఉపా' చట్టాన్ని తెచ్చింది కాంగ్రెస్‌పార్టీ అనీ, దాన్ని ఎత్తివేయాలని రాహూల్‌గాంధీ పాదయాత్ర సందర్భంగా చెప్తే, సమీక్షిస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు. గడచిన 9 ఏండ్లలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని విచ్చలవిడిగా వాడుతూ, ప్రశ్నించే గొంతుల్ని అణచివేసేందుకు ఉపయోగించుకున్నదనీ, రాష్ట్రంలో కూడా ఇందుకు భిన్నమైన పాలన ఏమీ లేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో రాజ్యాంగం, పౌరహక్కులు బ్రతికే ఉన్నాయా అనే సందేహం కలుగుతున్నదని చెప్పారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమపార్టీగా ఏమాత్రం లేదనీ, ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కేంద్రంలో నియంతృత్వం, ఫాసిజం రాజ్యమేలుతున్నాయని విమర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలోనూ అదే తరహా పాలన ఉన్న విషయాన్ని గమనించాలని హితవు పలికారు. వచ్చే ఎన్నికల మేనిఫెస్టోల్లో 'ఉపా' చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని రాజకీయపార్టీలు ప్రజలకు హామీ ఇవ్వాలని స్పష్టంచేశారు.

ఫైటర్ జెట్లలో మహిళలకు ప్రాధాన్యత : రాష్ట్రపతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఫైటర్‌జెట్ పైలట్లలో మహిళలు ఎక్కువమంది ఉండటం సంతోషంగా ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. దుండిగల్‌లో ని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిర్వహించిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు రివ్యూయింగ్ ఆఫీసర్‌గా ఆమె హాజరయ్యారు. క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించి, మాట్లాడారు. క్యాడెట్లకు శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారి సేవలను గుర్తుంచుకో వాలని చెప్పారు. టర్కీ భూకంప సహాయక చర్యల్లో వాయుసేన బాగా పనిచేసిందనీ, కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచారని కొనియాడారు. దేశ భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గతంలో సుఖోయ్ జెట్‌లో తన ప్రయాణ అనుభూతిని ఆమె క్యాడెట్లతో పంచుకున్నారు. ఈ తరహా పరేడ్‌కు రివ్యూయింగ్ అధికారిగా రాష్ట్రపతి వ్యవహరించడం ఇదే తొలిసారి అని ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులు తెలిపారు. కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ అంజన్‌కుమార్ పాల్గొన్నారు. మొత్తం 119 ఫ్లయింగ్ ఎయిర్ ట్రైనీ, 75 మంది గ్రౌండ్ డ్యూటీ ట్రైనీ క్యాడెట్లు దుండిగల్‌లో శిక్షణ పూర్తిచేసుకున్నారు. వీరితో పాటు ఇద్దరు వియత్నాం క్యాడెట్లు, ఆరుగురు నేవీ, కోస్ట్‌గార్డ్‌కు చెందిన క్యాడెట్లు ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.

కళాశాల విద్యాశాఖ కమిషనర్‌గా వాకాటి కరుణ

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సాంకేతిక, కళాశాల విద్యాశాఖ విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్న నవీన్‌మిట్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆ బాధ్యతల నుంచి తప్పించింది. నూతన కమిషనర్‌గా విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

క్రీడల్లో పురోగాభివృద్ధి



కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా నిధులు, టోర్నీల కేటాయింపుల్లో వివక్ష చూపిస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వ సంకల్ప దీక్ష, చిత్తశుద్ధితో క్రీడా రంగంలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా దూసుకెళ్తుందని శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం దశాబ్ది సంబురంలోకి అడుగుపెట్టిన వేళ తొమ్మిదేండ్లలో క్రీడా రంగం పురోగాభివృద్ధి సాధించిందని వెల్లడించారు. దశాబ్ది వేడుకల సందర్భంగా నవతెలంగాణతో శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్ ప్రత్యేక ఇంటర్వ్యూ..

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రతి నియోజకవర్గానికి ఓ స్టేడియం నిర్మాణం

రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కెసిఆర్ క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శాట్స్ ఆధ్వర్యంలో 1104 ఎకరాల భూమి క్రీడా మైదానాల కోసం కేటాయించబడింది. గతంలో జిల్లాకు ఓ స్టేడియం సైతం ఉండేది కాదు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఓ స్టేడియం నిర్మాణం చేపడుతున్నాం. ఇప్పటికే 75 నియోజకవర్గాల్లో స్టేడియాల నిర్మాణం పూర్తయ్యింది. త్వరలోనే అన్ని నియోజకవర్గాల్లో స్టేడియాలు అందుబాటులోకి రానున్నాయి. స్టేడియాల నిర్మాణం, ఆధునీకరణకు రూ. 231.56 కోట్లు మంజూరు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితోనే ఇది సాధ్యపడింది.

క్రీడా ప్రాంగణాలతో గ్రామీణ క్రీడలకు జీవం

పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన క్రీడాభివృద్ధిని తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాం. రాష్ట్ర వ్యాప్తంగా 12685 గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశాం. క్రీడా రంగంలో ఇదోక నూతన అధ్యాయం. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించి, ప్రధాన స్రవంతి వేదికపైకి తీసుకురావటమే లక్ష్యంగా శాట్స్ పని చేస్తోంది. నిత్యం ఆటల పోటీలతో క్రీడా ప్రాంగణాలు కళకళలాడు తున్నాయి. గ్రామీణ క్రీడలకు క్రీడా ప్రాంగణాలు జీవం పోశాయి. ప్రతి గ్రామానికి 23 క్రీడా పరికరాలతో కూడిన స్పోర్ట్స్ కిట్, 75 టీ షర్టులను అందజేయనున్నాం.

ప్రపంచ శ్రేణి మౌళిక సదుపాయాలు

ఎన్నో అంతర్జాతీయ, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఆతిథ్యం ఇచ్చిన ఘనత హైదరాబాద్, తెలంగాణ సొంతం. మన క్రీడాకారుల అవసరాలకు తగినట్టుగా, అంతర్జాతీయ పోటీల నిర్వహణకు అనుగుణంగా ప్రపంచ శ్రేణి మౌళిక సదుపాయాలు కల్పించాం. ప్రతి జిల్లా కేంద్రంలోని స్టేడియంలో స్విమ్మింగ్‌పూల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. క్రీడా పాఠశాలలతో



పాటు స్టేడియాల్లో వ్యాయామశాలలు ఏర్పాటు చేశాం. మెదక్, వరంగల్, కరీంనగర్‌లో 8 లేన్ 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌లను రూ.19.50 కోట్లతో నిర్మించాం.

ఆకర్షణీయ నగదు ప్రోత్సాహకాలు

దేశంలో మరో రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో క్రీడా కారులకు భారీ నగదు ప్రోత్సాహకాలు అంది స్తున్నాం. నగదు ప్రోత్సాహకాలను సీఎం కేసీఆర్ భారీగా పెంపుదల చేశారు. బాక్సర్లు నిఖత్ జరీన్, హుస్సా ముద్దీన్.. షట్లర్లు పి.వి సింధు, షూటర్ ఇషా సింగ్‌లకు నగదు ప్రోత్సాహకంతో పాటు విలువైన ఇంటి స్థలాలు కేటాయించాం. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఇప్పటి వరకు రూ.25.38 కోట్లు, నగదు ప్రోత్సాహకాలుగా రూ.5.31 కోట్లు అందజేశాం. రాష్ట్రంలో క్రీడా సంఘాలకు రూ.9.19 కోట్ల నిధులు ఇవ్వటం జరిగింది.

కేంద్రం వివక్ష చూపినా.. పురోగాభివృద్ధి

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల తీవ్ర వివక్ష చూపుతుంది. ఖేలో ఇండియా పథకంలో భాగంగా నిధులను బిజెపి పాలిత రాష్ట్రాలకే కేటాయిస్తున్నారు. 80 శాతం నిధులను గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లకే మంజూరు చేశారు. నిధులతో పాటు ఖేలో ఇండియా క్రీడల ఆతిథ్య హక్కులను సైతం బిజెపి పాలిత రాష్ట్రాలకు మాత్రమే అన్నట్టు వ్యవహరిస్తున్నారు. కేంద్ర వివక్ష చూపినా.. తెలంగాణ క్రీడల్లో పురోగాభివృద్ధి సాధించింది. క్రీడా రంగంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా దూసుకుపోతుందని శాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు.

పతకాల వేటలో మనోళ్ల దూకుడు

అంతర్జాతీయ, జాతీయ పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు అదరగొడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో బర్మింగ్‌హామ్ కామన్‌వెల్త్ క్రీడల్లో మన క్రీడాకారులు ఆరు పతకాలు సాధించారు. రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్య పతకాలు గెలుపొందారు. 36వ జాతీయ క్రీడల్లో మన క్రీడాకారులు 23 పతకాలు కొల్లగొట్టారు. 8 పసిడి పతకాలు, ఏడు సిల్వర్ మెడల్స్, 8 కాంస్య పతకాలు సాధించారు. ఖేలో ఇండియా క్రీడల్లోనూ తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటుతున్నారు.

సీఎం కప్‌తో మల్టీస్పోర్ట్స్ ఈవెంట్

తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి సీఎం కప్ పోటీలను నిర్వహించాం. 18 క్రీడాంశాల్లో మహిళలు, పురుషులకు మల్టీస్పోర్ట్స్ ఈవెంట్ విజయవంతంగా నిర్వహించాం. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలతో క్రీడా రంగానికి నూతన ఉత్తేజం వచ్చింది. వచ్చే ఏడాది సీఎం కప్ టోర్నీలో 25 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించబోతున్నాం. సీఎం కప్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామీణ క్రీడాకారులకు శాట్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేయనున్నాం.

అందరూ బ్రిజ్‌భూషణ్ పక్షమే!

- అతడి అనుచరుడికే రెజ్లింగ్ సమాఖ్య పగ్గాలు
- జులై 6న డబ్ల్యూఎఫ్ఐ ఎన్నికలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ



భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కుస్తీ సమాఖ్యపై పట్టు కొనసాగించేందుకు పావులు కదుపుతున్నాడు. మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురి చేసిన బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈ ఏడాది జనవరి నుంచి భారత రెజ్లింగ్ క్రీడాకారులు అటు న్యాయస్థానంలో, ఇటు జంతర్‌మంతర్ వద్ద చేస్తున్న ఆందోళనకు అర్థమే లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది!. జులై 6న భారత రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు నిర్వహించనుండగా.. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తన సన్నిహితులు, అనుచరులను డబ్ల్యూఎఫ్ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కూర్చోబెట్టేందుకు అడుగులు వేస్తున్నాడు.

మంత్రి హామీ ఇచ్చినా..!

రానున్న రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికల్లో బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కుటుంబ సభ్యులు పోటీ చేయకుండా చూస్తామని రెజ్లర్లకు క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. బ్రిజ్ భూషణ్ కుమారుడు కరణ్ భూషణ్ సింగ్, ఇద్దరు అల్లుళ్లు విశాల్ సింగ్, ఆదిత్య సింగ్‌లు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. స్పోర్ట్స్ కోడ్ నిబంధనల కారణంగా బ్రిజ్ భూషణ్ పోటీకి అనర్హుడు. బ్రిజ్ భూషణ్ అత్యంత సన్నిహితుడు, మాజీ ఒలింపిక్ సత్యపాల్ సింగ్ దేశ్వాల్ ఈ పర్యాయం డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్ష బరిలో నిలిచే అవకాశం కనిపిస్తుంది.

తిరుగులేని పట్టు

భారత రెజ్లింగ్ సమాఖ్యలో 25 అనుబంధ సంఘాలు ఉన్నాయి. ప్రత్యేక సర్వ సభ్య సమావేశంలో నిర్వహించే ఎన్నికలకు ప్రతి రాష్ట్ర సంఘం ఇద్దరు ప్రతినిధులను పంపిస్తాయి. 25 అనుబంధ సంఘాల నుంచి 50 మందికి ఓటు హక్కు ఉంటుంది. పంజాబ్, మహారాష్ట్ర రాష్ట్ర రెజ్లింగ్ సంఘాలు మినహా 23 రాష్ట్ర సంఘాలు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు అనుకూలంగా ఉన్నాయి. 23 రాష్ట్ర సంఘాల మద్దతు ఉండటంతో బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ బలపరిచిన అభ్యర్థే రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా, ఆఫీస్ బేరర్లుగా ఎన్నిక కానున్నారు.

ఢిల్లీ పోలీసుల ఛార్జ్‌షీట్‌లో బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై పోక్సో చట్టం ఉపసంహరించారు. లైంగిక వేధింపుల కేసులో కచ్చితంగా అరెస్టు చేయాల్సిన అవసరం ఉండదు. రెజ్లర్లు జనవరి నుంచి చేస్తున్న న్యాయ పోరాటంతో బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేసే పరిస్థితి లేదు. ఇదే సమయంలో భారత రెజ్లింగ్ సమాఖ్యలో అతడి ప్రాబల్యాన్ని తొలగించే ప్రయత్నం జరుగలేదు. దీంతో రానున్న భారత రెజ్లింగ్ సమాఖ్య ఎన్నికలు మరోసారి బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ బల ప్రదర్శనకు వేదికగా మారనుందని చెప్పవచ్చు!.

ఫైనల్లో సాత్విక్ జోడీ

- సెమీస్‌లో కొరియా జోడీపై గెలుపు
- పోరాడి ఓడిన హెచ్ఎస్ ప్రణయ్
- ఇండోనేషియా ఓపెన్ సూపర్ సిరీస్



జకర్తా (ఇండోనేషియా) : భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ మరో టోర్నీలో టైటిల్ పోరుకు చేరుకున్నారు. దక్షిణ కొరియా జోడీతో సెమీఫైనల్లో 2-1తో గెలుపొందిన సాత్విక్, చిరాగ్ జోడీ ఆదివారం జరిగే తుది పోరులో అమీతుమీ తేల్చుకోనున్నారు. 17-21, 21-19 21-18తో మనోళ్లు మెరుపు విజయం నమోదు చేశారు. పురుషుల సింగిల్స్‌లో హెచ్.ఎస్ ప్రణయ్‌కి నిరాశే ఎదురైంది. టాప్ సీడ్ విక్టర్ అక్సల్సెన్‌తో సెమీఫైనల్లో పరాజయం పాలయ్యాడు. తొలి గేమ్‌లో 15-21తో ఓటమి చెందిన ప్రణయ్.. కీలక రెండో గేమ్‌లోనూ పుంజుకునే ప్రయత్నం చేయలేదు. 45 నిమిషాల మ్యాచ్‌లో రెండో గేమ్‌ను సైతం 21-15తో చేజార్చుకున్నాడు. సెమీఫైనల్లో ఓటమితో ఇండోనేషియా ఓపెన్ నుంచి నిష్క్రమించాడు.

పురుషుల డబుల్స్‌లో సాత్విక్, చిరాగ్‌లు మెరుపు ప్రదర్శన చేశారు. క్వార్టర్‌ఫైనల్లో టాప్ సీడ్ ఇండోనేషియా జోడీపై గెలుపొందిన సాత్విక్, చిరాగ్‌లు.. తాజాగా సెమీఫైనల్లో దక్షిణ కొరియా ద్వయంపై దండయాత్ర చేశారు. మూడు గేముల మ్యాచ్‌ను 67 నిమిషాల్లోనే గెలుపొందారు. తొలి గేమ్‌లో సాత్విక్, చిరాగ్‌లు అంచనాలు అందుకోలేదు. 2-2 అనంతరం దక్షిణ కొరియా జోడీ 11-6తో ఆధిక్యం సాధించారు. విరామం అనంతరం సైతం సాత్విక్, చిరాగ్ పుంజుకోలేదు. ఇక చావోరేవో తేల్చుకోవాల్సిన రెండో గేమ్‌లో సాత్విక్, చిరాగ్‌లు అద్భుతంగా ఆడారు. 4-1, 7-3, 11-4తో మనోళ్లు విరామ సమయానికి ఆధిక్యం సాధించారు. సెకండ్ హాఫ్‌లో ప్రత్యర్థికి ఎటువంటి అవకాశం ఇవ్వని భారత జోడీ.. రెండో గేమ్‌ను 21-19తో సొంతం చేసుకుని మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు



తీసుకెళ్లింది. ఫైనల్ బెర్త్‌ను నిర్ణయించే మూడో గేమ్ అత్యంత ఉత్కంఠగా సాగింది. 5-5 నుంచి 11-6తో సాత్విక్, చిరాగ్ జోడీ ఆరు పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. ద్వితీయార్థంలో పుంజుకున్న కొరియా జోడీ 16-16తో సమం చేసింది. వరుసగా మూడు పాయింట్లు సాధించిన భారత స్టార్స్ 19-16తో ముందంజ వేశారు. 21-18తో నిర్ణయాత్మక గేమ్ సొంతం చేసుకుని ఫైనల్లోకి ప్రవేశించారు.



విశ్వనగరి.. సమృద్ధి జలసిరి..!

ప్రగతి సాధించిన జలమండలి

- 100 ఏండ్లయినా చెరగని ముద్ర
- దశాబ్ది ఉత్సవాల్లో తాగునీటి పండుగ సందర్భంగా ప్రత్యేక కథనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నీరే సమస్త జీవకోటికి జీవనాధారం.. ఆహారం లేకుండా కొన్ని రోజులు జీవించగలం కానీ నీరు లేకుండా అసాధ్యం.. కోటికి పైగా జనాభా గల హైదరాబాద్ మహా నగరానికి తాగునీటి సరఫరాతోపాటు మురుగు నీటి నిర్వహణ జలమండలి నిర్వర్తిస్తుంది. ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం నుంచి పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా నగర వాసుల దాహార్తిని తీరుస్తోంది. హైదరాబాద్ నలుమూలలా తాగునీటి రిజర్వాయర్లతోపాటు మంచినీటి శుద్ధి కేంద్రాలను నిర్మించింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలోనే కాకుండా ఔటర్‌రింగు రోడ్డు పరిధి వరకు తాగునీరు సరఫరా చేస్తోంది. రాబోయే 50 ఏండ్ల వరకు తాగునీటి సరఫరాకు భరోసా కల్పిస్తూ 100 శాతం మురుగు శుద్ధి దిశగా అడుగులు వేస్తోంది. 100 ఏండ్లయినా చెరగని ముద్ర వేసుకుంది.

రాష్ట్రం ఏర్పడిన తరువాత హైదరాబాద్‌కు అవసరమైన తాగునీరు, పారిశుధ్యం నిర్వహణ పటిష్టంగా ఉంటేనే విశ్వనగరంగా రూపాంతరం చెందడానికి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ జలమండలికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. ప్రతి బడ్జెట్‌లోనూ నిధులు కేటాయించారు. పురపాలక మంత్రి కేటీఆర్ మార్గదర్శకత్వం, మేనేజింగ్ డైరెక్టర్ దాన కిశోర్ నాయకత్వంలో తాగునీటి సరఫరాతో పాటు మురుగు నీటి శుద్ధిని సమర్థంగా నిర్వహిస్తూ జలమండలి ప్రస్తుతం అందరి మన్ననలు అందుకుంటోంది. ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి తన పరిధిని మరింత విస్తరించుకుంటూ, జీహెచ్ఎంసీతోపాటు ఔటర్ రింగురోడ్డు లోపలి గ్రామాలకు సైతం తాగునీరు అందిస్తుంది. నగర శివారు ప్రాంతాల వరకు సివరేజీ నిర్వహణ బాధ్యతలు చేపట్టి తన సేవలను మరింత విస్తృత పరిచింది. తెలంగాణ తిరుపతిగా పేరొందిన యాదాద్రి లక్ష్మీ నరసింహ్వామి ఆలయం, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిసరాల్లో భూగర్భ డ్రయినేజీ, వరద నీటి కాలువ వ్యవస్థల నిర్మాణ బహత్తర ప్రణాళికను రూపకల్పన చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం జలమండలిపై పెట్టింది. ఈ బాధ్యతను జలమండలి సమర్థంగా నిర్వహించి పూర్తి చేసింది.

వరుసగా అయిదేండ్లు కరవు వచ్చినా..

నగరంలో వరుసగా ఐదేండ్లు కరువు వచ్చినా తాగునీటి సరఫరాకు ఎలాంటి ఢోకా లేకుండా సుంకిశాల వంటి ప్రాజెక్టు రూపొందించి శరవేగంగా పూర్తి చేయడానికి అడుగులు వేస్తోంది. అధునాతన సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్ టెక్నాలజీతో నూతనంగా 31 మురుగు శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీ), ఎఫ్ఎస్టీపీలను ఆయా ప్రాంతాల్లో నిర్మిస్తోంది. తక్కువ ధరకే వినియోగదారులకు సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సేవల్ని అందిస్తోంది.

తొమ్మిదేండ్లలో జలమండలి సాధించిన మైలురాళ్లు

- రాష్ట్రం ఆవిర్భవించిన ఏడాదిలో సీఎం కేసీఆర్ మల్కాజిగిరి మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కరించడానికి రూ.338.54 కోట్లతో 9 సర్వీసు రిజర్వాయర్ల నిర్మాణానికి నవంబర్ 2, 20214న శంకుస్థాపన చేశారు. 2015లో వాటి నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వచ్చాయి.
- కృష్ణా తాగునీటి సరఫరా ప్రాజెక్టు ఫేజ్-3ని 2015 నవంబరులో ప్రారంభించారు. అదే ఏడాది డిసెంబరులో గోదావరి తాగునీటి సరఫరా ప్రాజెక్టు ఫేజ్ - 1ని ప్రారంభించారు. కృష్ణా ఫేజ్ - 3 వల్ల 90 ఎంజీడీలు, గోదావరి ఫేజ్ - 1 వల్ల జంట నగరాలకు 85 ఎంజీడీల నీటి సరఫరా అదనంగా పెరిగింది.
- ప్రసిద్ధి చెందిన హుస్సేన్ సాగర్ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కూకట్‌పల్లి నుంచి వచ్చే మురుగు నీటిని హుస్సేన్‌సాగర్‌లో కలవకుండా వేరే ప్రాంతానికి మళ్లించింది. దీనికోసం ప్రభుత్వం రూ.58.96 కోట్లు వెచ్చించింది.
- ఒక నిర్దిష్ట ప్రాంతంలో 1000 నుంచి 1500 వరకు క్యాన్ నంబర్లకు ఒక డాకెట్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీని వల్ల వినియోగదారుల నల్లా కనెక్షన్ల నుంచి బిల్లింగ్, రెవెన్యూ కలెక్షన్ తదితర అంశాలను సులభంగా పర్యవేక్షించవచ్చు.
- మాన్యువల్ స్కావెంజింగ్ నిర్మూలన - జాతీయ సఫాయి కర్మచారి ఆందోళన్‌కు చెందిన బెజవాడ విల్సన్ సమన్వయంతో మాన్యువల్ నిర్మూలనపై జలమండలి కార్యక్రమాన్ని చేపట్టింది.
- ఇంకుడు గుంతల ప్రాధాన్యం, జలభాగ్యం కార్యక్రమం కింద జలమండలి 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను తయారు చేసింది. రెండేండ్లలో (2016-17) సుమారు 7500 ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టింది.
- హైదరాబాద్‌లో పారిశుధ్య నిర్వహణ మెరుగు పర్చడమే లక్ష్యంగా.. 70 నూతన సీవర్ క్లీనింగ్ జెట్టింగ్ యంత్రాలను 2017 జూన్ 6న ప్రారంభించారు.
- తాగునీటి సరఫరా, శుద్ధి, పంపింగ్, స్టోరేజీ, ట్రాన్స్ మిషన్, క్లోరినేషన్‌లో జలమండలి చేపడుతున్న నాణ్యతా పద్ధతులకు 2017 జులై 14న ఐ.ఎస్.ఓ నుంచి ధ్రువ పత్రం లభించింది.

నవచిత్రం



100 థియేటర్స్ లో కుట్ర

సిరి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సిరిపురం రాజేష్ డిటెక్టివ్ పాత్రలో నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తోన్న చిత్రం 'కుట్ర' (ద గేమ్ స్టార్ట్స్ నవ్ ట్యాగ్‌లైన్). ప్రీతి, గీతిక రతన్, ప్రియ దేశ్‌పాల్ హీరోయిన్లు. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 23న గ్రాండ్‌గా విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఫిలిం చాంబర్‌లో ప్రీ-రిలీజ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, టియస్ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎక్స్ చైర్మన్ ఉప్పాల శ్రీనివాస్ గుప్తా, టియస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఎక్స్ చైర్మన్ అమరవాది లక్ష్మినారాయణ, సినీ ప్రముఖులు తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, లయన్ సాయి వెంకట్, చిత్ర దర్శకుడు, నిర్మాత, నటుడు సిరిపురం రాజేష్, హీరోయిన్లు ప్రియ, గీతిక, ప్రీతి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కోలేటి దామోదర్ మాట్లాడుతూ... సిరిపురం రాజేష్ అడ్వకేట్‌గా, వ్యాపారవేత్తగా, జర్నలిస్ట్‌గా ఎంతో ఎత్తుకు ఎదిగారు. ఆయన నటిస్తూ స్వీయ దర్శకత్వంలో ఓ సినిమా నిర్మించడం గొప్ప విషయం. సినిమా చూశాము. అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు.

ఉప్పాల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజంలో ప్రతి విషయంలో కుట్రలే జరుగుతున్నాయి. అలాంటి టైటిల్‌తో ఓ చక్కటి చిత్రాన్ని తెరకెక్కించిన రాజేష్‌కి ఈ సినిమా మంచి విజయాన్ని అందించాలన్నారు.

అమరవాది లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. రాజేష్ జర్నలిస్ట్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో జోరుగా పాల్గొన్నారు. అడ్వకేట్‌గా కూడా మంచి పేరుంది. కరోనా టైమ్‌లో సిరిపురం రాజేష్ షార్ట్ ఫిలింస్ చేశారు. ఎప్పటికైనా సినిమా చేయాలని చెప్పేవాడు. కానీ ఇంత త్వరగా సినిమా చేసి దాన్ని రిలీజ్ చేస్తాడు అనుకోలేదు. ఈ సినిమా విడుదలై ఆయనకు మంచి పేరు, లాభాలు తేవాలన్నారు.

నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ మాట్లాడుతూ.. సిరిపురం రాజేష్ నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకక్కించారు. పాటలు, ట్రైలర్ చాలా బావున్నాయి. మంచి కాన్సెప్ట్ ఉంటే ప్రేక్షకులు సినిమాలను ఆదరిస్తున్నారు. కుట్ర అనే క్యాచీ టైటిల్ తో ఒక మంచి కాన్సెప్ట్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నా అన్నారు.

లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ కుట్ర ట్రైలర్, సాంగ్స్ చాలా బావున్నాయి. సిరిపురం రాజేష్ ఒక మంచి కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం ఘన విజయం సాధించాలన్నారు.

నటుడు, నిర్మాత, దర్శకుడు మాట్లాడుతూ సిరిపురం రాజేష్ మాట్లాడుతూ... మంచిర్యాలలో 1985 నుంచి నేను జర్నలిస్ట్‌గా పని చేశాను. 'కుట్ర' నా తొలి సినిమా. ఇద్దరి మిత్రుల మధ్య నడిచే సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ నెల 23న దాదాపు 100 థియేటర్స్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఏ. వెంకటేష్, మంచాల రఘువీర్, కాచెం సత్యనారాయణ, సిరిపురం సత్యనారాయణ, ముక్త శ్రీనివాస్, ఎమ్. సురేంద్రనాథ్ రెడ్డి, మాదంశెట్టి సత్యనారాయణ, కొండా చంద్రశేఖర్ తదితరులు పాల్గొని చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

సిరిపురం రాజేష్, విజయరంగరాజు, ఘర్షణ శ్రీనివాస్, గీతిక, ప్రియ, ప్రీతి, విష్ణు వర్ధన్, ఉజ్వల తదితరులు నటిస్తోన్న ఈ చిత్రానికి సంగీతం : రోహిత్ శౌర్, లిరిక్ రైటర్ : వెంకట్ బాలగోని, స్టోరీ : కాశి, కొరియోగ్రఫీ : గణేష్ మాస్టర్, నిర్మాత-దర్శకత్వం : సిరిపురం రాజేష్.

వినూత్న పాయింట్‌తో నాతో నేను

సాయికుమార్, శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలి రాజపుత్, ఐశ్వర్య రాజీవ్ కనకాల కీలక పాత్రధారులుగా శాంతి కుమార్ తూర్లపాటి (జబర్దస్త్ ఫేం) దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం 'నాతో నేను'. ఈ చిత్ర టీజర్‌ను నిర్మాత రాజ్ కందుకూరి విడుదల చేశారు.

ఆయన మాట్లాడుతూ "టీజర్‌గా సినిమా పాయింట్ నచ్చింది. కొత్తగా అనిపించింది. ఈ మధ్యకాలంలో కొత్త లైన్, కొత్త టీమ్ చేసే ప్రతి సినిమా సక్సెస్ అవుతుంది. కథలో కొత్తదనం ఉంది. చక్కని కథనం, సస్పెన్స్ క్యారీ చేస్తే తప్పకుండా ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను" అని అన్నారు.

'జబర్దస్త్ కమెడీయన్‌గా ప్రేక్షకులు నన్ను ఆదరించారు. ఇప్పుడు ఇంకో అడుగు ముందుకేసి దర్శకుడిగా తొలి ప్రయత్నం చేశాను. కథ, మాట, పాటలు నేనే రాసుకుని చక్కని నిర్మాతల సహకారంతో ఈ సినిమా పూర్తి చేశాం' అని అన్నారు.

"త్వరలో అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సినిమా విడుదల తేదీని ప్రకటిస్తాం" అని నిర్మాత చెప్పారు.

నటీనటులు - సమీర్, సి.వి.ఎల్ నరసింహారావు, గౌతమ్ రాజు ఎమ్మెస్ చౌదరి, భద్రం, సుమన్ శెట్టి తదితరులు

సాంకేతిక నిపుణులు - కెమెరా : యూహ్. మురళీమోహన్ రెడ్డి, సంగీతం : సత్య కశ్యప్, బ్యాక్‌గ్రౌండ్ : ఎస్. చిన్న, ఎడిటింగ్ : నందమూరి హరి, ఆర్ట్ : పెద్దిరాజు అడ్డాల, పాటలు : రామజోగయ్య శాస్త్రి, శాంతికుమార్, కొరియోగ్రాఫర్ : భాను, చంద్ర కిరణ్, ఫైట్స్ : నందు, సమర్పణ : ఎల్లలు బాబు టంగుటూరి.



బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పండి



విభజన చట్టంలో హామీలకు మోడీ తూట్లు

- రైతులను, వ్యాపారులను దగా చేసిన పార్టీ కాంగ్రెస్
- దసరా నాటికి సీఎం చేతుల మీదుగా ఆస్పత్రి ప్రారంభం
- వరంగల్‌లో మంత్రి కేటీఆర్
- టెక్స్‌టైల్ పార్క్ శంకుస్థాపన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ జిల్లాలో రూ.615 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. టెక్స్‌టైల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం సాయంత్రం ఆజాంజాహి మిల్లు మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభకు బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మోడీ ప్రియమైన ప్రధానమంత్రి కాదని, ఫిరమైన ప్రధానమంత్రి అని అభివర్ణించారు. ఈయన హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశన్నంటాయన్నారు. గ్యాస్ ధర రూ.400 నుండి రూ.1,200లకు పెరిగిందన్నారు. గతంలో ఈయన గుజరాత్ సీఎంగా వున్నప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను చేతకాని ప్రధాని అని తిట్టాడని, నేడు ప్రధానిగా వున్న మోడీ ఆ గ్యాస్ ధరను రూ.400ల నుండి రూ.1,200లకు పెంచారన్నారు. కుల, మత పిచ్చితో ప్రజలను రెచ్చగొట్టి బీజేపీ రాజకీయాలు చేస్తోందన్నారు. పెద్ద నోట్ల రద్దుతో మోడీ పేదలకు లాభం జరిగిందని ప్రచారం చేశాడన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదని, గుజరాత్‌లో మాత్రం ప్రధాని మోడీ రూ.20 వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకున్నాడన్నారు. ములుగులో 350 ఎకరాలను కేటాయించినా గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయలేదన్నారు. 8 ఏండ్లుగా మామునూరు ఏయిర్‌పోర్ట్ అడుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. వరంగల్ గడ్డ నుండి బీజేపీకి గట్టి సమాధానం చెప్పాలన్నారు. మోడీ ప్రభుత్వానికి ఓటుతో గట్టి జవాబివ్వాలని కోరారు. గతంలో 55 ఏండ్లపాటు కరెంటు ఇవ్వని కాంగ్రెస్ పార్టీ దద్దమ్మ పార్టీ అని అభివర్ణించారు. రైతులను, వ్యాపారులను దగా చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనే రాష్ట్రంలోనే అతిపెద్ద దవాఖాన 24 అంతస్తుల 2 వేల పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నామన్నారు. దసరా నాటికి సీఎం కేసీఆర్ ఈ ఆసుపత్రిని ప్రారంభిస్తారన్నారు. వరంగల్‌లో రూ.313 కోట్లతో ఇన్నర్ రింగ్ రోడ్డుకు శంకుస్థాపన, 2 ఎకరాలలో రూ.80 కోట్లతో కలెక్టరేట్ భవనం, రూ.77.50 కోట్లతో కొత్తగా వరంగల్ బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. రూ. 50 కోట్లతో మంచినీటి సరఫరా పనులకు శంకుస్థాపన, రూ.20 కోట్లతో సీవరేజీ ప్లాంట్‌ను ప్రారంభించుకున్నామన్నారు.

సంబురాలు చేసుకోవద్దా..?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేండ్లు పూర్తయి పదో యేటా ప్రవేశించిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుంటే.. ఏం సాధించారని ఉత్సవాలు చేసుకుంటున్నారని కాంగ్రెస్, బీజేపీ నేతలు విమర్శిస్తున్నారన్నారు. ఇవ్వాల గిరిజన దినోత్సవం జరుపుకుంటున్నామని, 60 ఏండ్లు కాంగ్రెసోళ్లు గిరిజన బిడ్డలను పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ 3,416 తండాలు, ఆదివాసీ గూడాలను గ్రామపంచాయితీలు చేసుకుంటే సంబురాలు చేసుకుంటే తప్పా ? అని ప్రశ్నించారు. గిరిజనుల రిజర్వేషన్ సీఎం కేసీఆర్ పెంచితే సంబురాలు చేసుకోవద్దా అన్నారు. ఆజాంజాహి మిల్లును మీరు మూసేస్తే దాన్ని తలదన్నెలా కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌లో నేడు మూడో యూనిట్‌ను ప్రారంభించుకుంటే ఉత్సవాలు జరుపుకోవద్దా ? అని ప్రశ్నించారు.

'నన్నపనేని'కి షాక్..

మంత్రి కేటీఆర్ ఉదయం పరకాల నియోజకవర్గం సంగెం మండలంలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌లో యంగ్‌వన్ కంపెనీ నిర్మాణానికి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ.. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అక్కడ పోటీయే లేదన్నారు. గతంలో పోటీ చేసినోళ్లే పక్క నియోజకవర్గానికి వెళ్లిపోయారని, మీసాలు తిప్పినోళ్లే అక్కడి నుండి వెళ్లిపోయారని, వారెవరో మీకు తెలుసని ఆయన మళ్లీ బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుస్తారన్నారు. సాయంత్రం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరిగిన బహిరంగసభలో సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విషయంలో మాత్రం మంత్రి కేటీఆర్ 'సీఎం ఆశీర్వాదముంటే .. మీ దయ వుంటే నరేందర్‌ను గెలిపించాలని' కోరారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ పశ్చిమ, భూపాలపల్లి నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పార్టీ టికెట్‌ల విషయంలో మంత్రి కేటీఆర్ స్పష్టతనిచ్చారు. చల్లా ధర్మారెడ్డి అభ్యర్థిత్వంపై స్పష్టతనిచ్చి 'నన్నపనేని' విషయంలోనే అస్పష్టత వ్యక్తం కావడం చర్చనీయాంశంగా మారింది. ఈ సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ 'మీరు ఏ అభ్యర్థిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలిపిస్తామని' వ్యాఖ్యానించడం సైతం చర్చకు దారితీసింది. ఈ సభలో శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, జడ్పీ ఛైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, ఎంపీలు పి.దయాకర్, మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, శంకర్‌నాయక్, గండ్ర వెంకటరమణారెడ్డి, కుడా ఛైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, మార్నేని రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

యూకే, కెనడాలో నర్సింగ్ ఉద్యోగాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

యూకే, కెనడాల్లో నర్సింగ్ ఉద్యోగాల కోసం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) సంస్థ దరఖాస్తుల్ని ఆహ్వానిస్తున్నట్టు తెలిపింది. ఈ మేరకు శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. యూకేలో 50, కెనాడాలో 50 నర్సింగ్ పోస్టులు ఉన్నట్టు పేర్కొన్నారు. బీఎస్సీ, జీఎన్ఎమ్ నర్సింగ్, ఐఈఎల్‌టీఎస్‌లో ఏడు అంతకంటే ఎక్కువ పాయింట్లు, ఓఈటీలో బీ గ్రేడ్, సీబీటీ అర్హత సాధించి, కనీసం ఏడాది అనుభవం ఉన్న నర్సింగ్ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చు. జీతం రూ.29 లక్షల నుంచి రూ.49 లక్షల వరకు ఇస్తారు. ఉచిత వీసా, విమాన టిక్కెట్, శాశ్వత నివాసం, జీవిత భాగస్వామికి ఓపెన్ వర్క్ పర్మిట్‌తో పాటు ఆయా దేశాల నిబంధనల ప్రకారం వసతులు కల్పిస్తారు. పై అర్హతలు ఉన్న నర్సులు టామ్‌కామ్ ఫోన్ నెంబర్లు 63022 92450, 7893566493 సంప్రదించాలి. బయోడేటాను tomcom.recruitmentmanager@gmail.comకు ఈనెల 25వ తేదీ లోపు పంపాలి. ఇతర వివరాలు www.tomcom.telangana.gov.in లో తెలుసుకోవచ్చు.

ఇది గిరిజన సంక్షేమ సంవత్సరం

- త్వరలో పోడు భూములకు పట్టాలు
- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఈ సంవత్సరం పూర్తిగా గిరిజన సంక్షేమ సంవత్సరంగా మారిందని, త్వరలో పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గిరిజనోత్సవాల్లో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో ఐఐటీ, ఎన్ఐటీ, నెట్ విద్యార్థులతో మంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 91 గురుకుల పాఠశాలలు ఉంటే, రాష్ట్రం ఏర్పడిన తర్వాత 94 గురుకులాలు స్థాపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దుక్కుతుందన్నారు. గిరిజన సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని చెప్పారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పోడు భూములకు త్వరలోనే పట్టాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన కసరత్తు పూర్తవుతుందని తెలిపారు. గిరిజనులకు ఈ సంవత్సరం స్వర్ణ యుగంగా మారిందన్నారు. ప్రతి తండాను గ్రామపంచాయతీలుగా చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. గిరిజన విద్యార్థులు చదువుకోవడానికి అన్ని రకాలుగా ప్రభుత్వం సహాయ, సహకారాలు అందిస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని ఏడు యూనివర్సిటీలలో రూ.140 కోట్లతో విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. అవసరమైతే జిల్లాకు ఒక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని చెప్పారు. ఐఐటీ, నీట్ పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించిన 214 మంది విద్యార్థులకు ల్యాప్టాప్‌లు పంపిణీ చేశామని తెలిపారు. గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరాలని, ఎక్కడ ఉన్నా మన మూలాలను మర్చిపోవద్దని సూచించారు. రెండ్రోజుల్లో మెనూ చార్జీలను పెంచుతామని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురుకులాల అధికారి రోనాల్డ్ రాస్, ప్రిన్సిపాల్ సురేందర్, సర్వేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉద్యోగుల అప్పీళ్లు, పునర్నియామక ప్రతిపాదనలను

కొత్త నియామకాల కంటే ముందే పరిష్కరించాలి

- విద్యామంత్రి, కార్యదర్శికి టీఎస్‌యూటీఎఫ్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో 1241 ఉపాధ్యాయుల ఖాళీలను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించటాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) స్వాగతించింది. అయితే నోటిఫికేషన్ ఇవ్వటానికి ముందుగా ఇప్పటికే సర్వీసులో ఉండి స్వల్ప కారణాలతో విధులనుంచి తొలగించిన ఉద్యోగుల పునర్నియామకం, బదిలీలపై అప్పీళ్లను పరిష్కారం చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, కార్యదర్శి వాకాటి కరుణకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో యూఆర్ఎస్ ఉద్యోగులకు అవకాశం ఇవ్వలేదని తెలిపారు. కేజీబీవీల్లో పలువురు ఉద్యోగులు సాంకేతిక కారణాలతో కోరుకున్న స్థానాలకు బదిలీ కాలేకపోయారని పేర్కొన్నారు. అనంతరం ఆయా పోస్టులు ఖాళీగా మిగిలిపోయాయని వివరించారు. వాటిలో అవకాశం ఇవ్వాలంటూ దాదాపు 97 మంది ఉపాధ్యాయులు సమగ్ర శిక్ష ఎస్పీడీకి అప్పీల్ చేసుకున్నారని గుర్తు చేశారు. జిల్లాల్లో స్వల్ప కారణాలతో విధుల నుంచి తొలగించిన పలువురు ఎస్ఓలు, సీఆర్టీలపై విచారణ జరిపి పునర్నియామకానికి ఎస్పీడీ అనుమతి కోరుతూ జిల్లా అధికారులు ప్రతిపాదనలు పంపించారని తెలిపారు. వాటిలో కొన్నింటిని మాత్రమే ఇటీవల అనుమతించారని పేర్కొన్నారు. మిగిలిన వాటిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. పునర్నియామక ప్రతిపాదనలపై నిర్ణయం తీసుకోకుండా ఆ ఖాళీల్లో నియామకాలకు నోటిఫై చేయటం సరైంది కాదని పేర్కొన్నారు. కనుక నోటిఫికేషన్ విడుదల చేయటానికి ముందే ఈ అంశాలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.

వడదెబ్బతో బాలిక మృతి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

ఆసిఫాబాద్ జిల్లాలో వారం రోజుల నుంచి తీవ్రమైన ఎండలు ఉండటంతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. చీలపెల్లి గ్రామానికి చెందిన మహేశ్వరి(8) వడదెబ్బతో శుక్రవారం రాత్రి కాగజ్‌నగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుంచి ఇంటికి వచ్చి స్నేహితులతో ఆడుకుంది. శుక్రవారం ఉదయం వాంతులు చేసుకొని కండ్లు తిగిరి పడిపోవడంతో కాగజ్‌నగర్ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. ఆరోగ్యం కొంతమేర మెరుగుపడటంతో ఇంటికి తీసుకొచ్చారు. అదే రోజు సాయంత్రం మళ్లీ వాంతులు చేసుకోవడంతో అదే ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. అక్కడికి వెళ్తుండగా మార్గమధ్యలోనే బాలిక మృతిచెందింది.

నాలుగు కోర్టు భవనాల నిర్మాణానికి శంకుస్థాపన

- హాజరైన హైకోర్టు చీఫ్ జస్టిస్



నవ తెలంగాణ- గజ్వేల్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం నాలుగు కోర్టు భవనాలు, కోర్టు సిబ్బంది నివాస గృహాల నిర్మాణానికి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయన్ మాట్లాడుతూ.. భవనాలు, ఫర్నీచర్ అందుబాటులో ఉంటే కక్షిదారులు, న్యాయవాదులు, న్యాయమూర్తులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కేసులు త్వరగా పరిష్కరించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. సత్వర కేసుల పరిష్కారానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవసరమైన నూతన కోర్టు భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటుతో త్వరలోనే అన్ని జిల్లాల్లో నిర్మాణాలు పూర్తవుతాయని చెప్పారు. గజ్వేల్‌లో కోర్టు భవనాల నిర్మాణానికి అధికారులు చక్కని ఏర్పాట్లు చేశారన్నారు. తాత్సారం చేయకుండా కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు నవీన్ రావు, సంతోష్ రెడ్డ, సివి భాస్కర్ రెడ్డి, జిల్లా జడ్జి టి.రఘురాం, కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జనార్ధన్ రెడ్డి, గజ్వేల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం 19 నుంచి ఆందోళనలు

తెలంగాణ రైతు సంఘం పిలుపు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతు రుణమాఫీ కోసం 19 నుంచి ఆందోళనలు నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం పిలుపునిచ్చింది. రైతుల లక్షలోపు రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేసింది. శనివారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ అరిబండి ప్రసాద రావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్‌తో కలిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీగల సాగర్ విలేకర్లతో మాట్లాడారు. సంఘానికి సంబంధించిన రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఈ నెల 14, 15, 16 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట కేంద్రంలో నిర్వహించినట్టు తెలిపారు. చివరిరోజు రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో దేశ, రాష్ట్ర వ్యవసాయ పరిస్థితులపై చర్చించామన్నారు. ఆ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు. రైతుల లక్షలోపు రుణాలను మాఫీ చేస్తామంటూ 2018 ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. నాలుగున్నరేండ్లు గడుస్తున్నా రుణాలన్ని మాఫీ కాలేదన్నారు. గతంలో 25లోపు ఒక సారి, 50 వేల లోపు మరో సారి మాఫీ చేస్తామని చెప్పినా ఆచరణలో రూ. 7వేల కోట్లు మాత్రమే విడుదల చేసినట్టు తెలిపారు. 35వేలలోపు రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయని పేర్కొన్నారు. ఫలితంగా రైతాంగానికి కొత్త అప్పు బ్యాంకుల నుంచి రాలేదన్నారు. దీంతోపాటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు తెచ్చి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ తర్వాత లక్షలోపు అప్పు ఉన్న రైతులకు రూ.50వేలు అదనపు వడ్డీ పడిందని అన్నారు. ఈ అంశంపై ఈనెల 19 నుంచి రాష్ట్ర వ్యాపితంగా తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన తెలియజేసి, వినతిపత్రాలు అందించాలని కోరారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం రాష్ట్రంలో 11.6 లక్షల ఎకరాల సాగు చేస్తున్న పోడు రైతులకు హక్కు పత్రాలను ఇవ్వకుండా కేవలం 4లక్షల ఎకరాలకే హక్కు పత్రాలే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరమన్నారు. ఈ నిర్ణయాన్ని పునరాలోచన చేసి అర్హులైన అందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర అటవీ సంరక్షణ సవరణలు తెచ్చేందుకు పాలకులు పూనుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆదివాసులను అడవుల నుంచి గెంటివేయడానికే ఈ సవరణలు చేస్తున్నారని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా జూన్ 30న దేశ వ్యాపితంగా జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ధరణి లోపాలను సవరించి, పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బీసీ బంధు ప్రకటించాలి..లేదంటే ఉద్యమం తప్పదు : ఆర్ కృష్ణయ్య



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అన్ని రంగాల్లో వెనుకబడ్డ బీసీ వర్గాల అభివృద్ధి కోసం బీసీ బంధు పథకాన్ని వెంటనే ప్రకటించాలని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని పద్మశాలి భవన్‌లో అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 'బీసీ బంధు-భవిష్యత్ కర్తవ్యాలు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలను ఓటు బ్యాంకుగా చూడొద్దనీ, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. బీసీల్లో కొన్ని కులాలకే రూ. లక్ష ఆర్థిక సాయాన్ని ప్రకటించి చేతులు దులుపుకోవాలని చూస్తే..బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కోదండరాం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు సబ్ ప్లాన్ ఉన్నట్టుగానే బీసీలకు కూడా సబ్‌ప్లాన్ అమలు చేయాలన్నారు. వారి అభివృద్ధికి కేటాయించిన నిధులు ఖర్చు చేయటం లేదని చెప్పారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక షరతులకు లోబడి రూ. లక్ష రుణాన్ని ఇస్తున్నారనీ, ఈ సొమ్మును మరింత పెంచాల్సిన అవసరముందన్నారు. తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మెన్ బీఎస్‌రాములు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలమల్లేశ్, మాజీ శాసన సభ్యులు ఈరావతి అనిల్‌కుమార్, పీసీసీ ఉపాధ్యక్షులు సింగిశెట్టి జగదీశ్, ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్, తెలుగుదేశం జాతీయ ఉపాధ్యక్షులు చిలువేరు కాశీనాథ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోగ శ్రావణి, పద్మశాలి సంఘం అధ్యక్షులు కందిగట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశానికి యర్రమాద వెంకన్న నేత అధ్యక్షత వహించారు.



తెలంగాణ నిర్మాణాలకు గ్రీన్‌యాపిల్ అవార్డులు

- లండన్‌లో అందుకున్న పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఐదు అద్భుత నిర్మాణాలకు గ్రీన్ యాపిల్ అవార్డులు లభించాయి. లండన్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డుల్ని పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ అందుకున్నారు. హైదరాబాద్‌లోని మొజాంజాహీ మార్కెట్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్, యాదగిరిగుట్ట దేవాలయ నిర్మాణాలకు ఇంటర్నేషనల్ బ్యూటిఫుల్ బిల్డింగ్స్ కేటగిరిలో ఈ అవార్డులు లభించాయి. దేశంలోని నిర్మాణాలు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకోవడం ఇదే తొలిసారి. తెలంగాణ రాష్ట్ర నిర్మాణాలకే ఐదు విభాగాల్లో అవార్డులు రావడం మరో ఘనతగా అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ భవనాల డిజైన్, ఆర్కిటెక్చర్ ప్రతిభకు ఈ అవార్డులు గుర్తింపు తెస్తున్నాయని చెప్పారు. రాష్ట్రానికి గతంలో వరల్డ్ గ్రీన్‌సిటీ అవార్డ్(2022), ట్రీ సిటీ ఆఫ్ ద వరల్డ్ అవార్డ్(2021), లివింగ్, ఇన్‌క్లూజన్ అవార్డ్-స్మార్ట్‌సిటీ ఎక్స్‌పో వరల్డ్ కాంగ్రెస్(2021) వంటి ప్రపంచస్థాయి అవార్డులు లభించిన విషయం తెలిసిందే.

రాజకీయ పునరేకీకరణలో కలిసి రావాలి

- బీఆర్ఎస్, బీజేపీను వదిలించుకోకుంటే భావ స్వేచ్ఛ ఉండదు
- కావాలనే హరగోపాల్ పై 'ఉపా' కేసు : సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్‌లను వదిలించుకోవడానికి రాజకీయ పునరేకీకరణ జరుగుతుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ.. లౌకిక వాదాన్ని కాపాడుకోవడం కోసం జరుగుతున్న రాజకీయ పునరేకీకరణలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నాయకులు కలిసి రావాలని కోరారు. భట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా మునుగోడు క్రాస్‌రోడ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని రెండూ ఒకటేనని అన్నారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసైతో సీఎం కేసీఆర్ కలిసిపోయిన వైనం ఆ రెండు పార్టీల అసలు స్వరూపాన్ని బట్టబయలు చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఇతర రాజకీయ పార్టీల ఉనికి లేకుండా చేయాలన్నది వారి కుట్ర అన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలు, జాతీయ జెండా ఆవిష్కరణలాంటి ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎప్పుడూ గవర్నర్‌తో కలిసి మాట్లాడటానికి, ఎదురుపడటానికి ఇష్టపడని కేసీఆర్ ఇప్పుడు సయోధ్య కుదుర్చుకున్నారని ఆరోపించారు. నిరంకుశ, నియంతృత్వ పోకడలతో ఫాసిస్టు పాలన సాగిస్తున్న ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్‌ను వదిలించుకోకుంటే భావ స్వేచ్ఛ ఉండదని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు.

ధరణి రద్దు అవసరం లేదు

- కానీ లోపాలను సవరించాల్సిందే..
- ఎస్వీకే వెబినార్‌లో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ధరణి అంశంపై తీవ్రమైన చర్చ జరుగుతోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీగల సాగర్ అన్నారు. ప్రతిపక్ష నేతలందరూ తాము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపేస్తామంటూ హెచ్చరిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. ఇదే సమయంలో సీఎం కేసీఆర్ ప్రతిపక్షాలనే బంగాళాఖాతంలో కలిపేస్తామంటూ వార్నింగ్ ఇస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ధరణిలో ఉన్న లోపాలను సవరించేందుకు ప్రభుత్వం పూనుకోవాలని ఆయన సూచించారు. అంతే తప్ప దాన్ని రద్దు చేయాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన శనివారం "ధరణి సమస్యలు-పరిష్కారాలు" అనే అంశంపై వెబినార్ నిర్వహించారు. ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయ కుమార్ సమన్వయకర్తగా జరిగిన ఈ కార్యక్రమంలో సాగర్ ముఖ్యవక్తగా మాట్లాడుతూ 1971లో తెచ్చిన రెవెన్యూ చట్టానికి తెలంగాణ ప్రభుత్వం సవరణలు చేసి "కాస్తు" కాలాన్ని తొలగించిందని గుర్తుచేశారు. అయితే ధరణి పోర్టల్‌ను ప్రారంభించడానికి ముందే రాష్ట్రంలో సమగ్ర భూసర్వే చేపడితే బాగుండేదని పేర్కొన్నారు. ఆ సర్వే చేపట్టకుండా ధరణిని తీసుకురావడం వల్ల లక్షలాది మంది రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పరిశ్రమలు, ప్రాజెక్టులు, రోడ్ల విస్తరణ పేరిట పట్టణాలకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ భూములు, అడవులకు దగ్గరగా ఉన్న భూములకు పట్టాలివ్వలేదని వివరించారు. అందువల్ల ఆయా రైతులకు రైతుబంధు, రైతుబీమా, రుణ సౌకర్యం, రుణమాఫీ అందకుండా పోతుందని తెలిపారు. మరోవైపు ధరణికి సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం గుర్తించిన లోపాలను కూడా వేగంగా సవరించే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. "కాస్తు" కాలాన్ని తొలగించడం వల్ల కౌలురైతులకు కనీస గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలేవి వీరికి వర్తించకుండా పోయాయని తెలిపారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం.. హక్కు పత్రాలు లభించకపోవడం వల్ల లక్షలాది మంది రైతులు ప్రభుత్వ పథకాలకు అనర్హులయ్యారని చెప్పారు. ఈ నేపథ్యంలో ధరణి పోర్టల్, పోడు సమస్యలపై ప్రభుత్వం దిగి రాకపోతే త్వరలోనే రైతులు ఆందోళనకు పూనుకుంటారని ఆయన హెచ్చరించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. ఈమేరకు శనివారం సీఎం కేసీఆర్‌కు మెయిల్ ద్వారా లేఖ పంపారు. తెలంగాణ రాష్ట దశాబ్ది ఉత్సవాల కానుకగా నూతన పీఆర్సీ కమిటీ నియమించి, జూలై నుంచి 30శాతం ఐఆర్, నాలుగు శాతం డీఏ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమాన్ని ఆలోచించాలని కోరారు. ఉద్యోగులు వ్యతిరేకిస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులందరికీ, పెన్షనర్లకు ఈహెచ్ఎస్ విధానం ద్వారా అన్ని ప్రయివేట్, ప్రభుత్వ ఆస్పత్రిలో నగదు రహిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల ఆర్థిక బిల్లులను విడుదల చేయాలనీ, ఉద్యోగులందరికీ ప్రతినెల ఒకటో తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్‌తోనే దేశంలో గుణాత్మక మార్పు



నవతెలంగాణ- సంతోష్‌నగర్

దేశంలో గుణాత్మక మార్పు సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, వ్యవసాయానికి ఇచ్చే ప్రాధాన్యత, వైద్య, విద్య రంగాలలో పురోగతిని చూసి దేశాన్ని ముందుకు నడిపే శక్తి, సామర్థ్యం ఉన్న నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. దేశాన్ని గత 75 ఏళ్లుగా పాలిస్తున్న పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు ఏ స్థితిలో ఉంచారో మన కండ్లకు కనబడుతుందని చెప్పారు. దేశాన్ని కాపాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. అభివృద్ధిని చూపించి ఓట్లు అడగడం మానేసి..మతాల పేరుతో ఓట్లు అడుగుతున్న పార్టీలకు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

బీసీ లోన్ దరఖాస్తు గడువు పొడిగించాలి

సీపీఐ(ఎం) డిమాండ్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

బీసీలకు ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయం దరఖాస్తు గడువును పొడిగించాలని సీపీఐ(ఎం) పార్టీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నర్సింహ మాట్లాడుతూ అనాజీ పూర్, అబ్దుల్లాపూర్ మెట్ గ్రామాలలో సర్వే చేస్తున్న సందర్భంలో లోన్‌కు సంబంధించిన కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. అందరికీ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో దరఖాస్తు గడువును పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జి.నర్సింహ్మ, గుండె శివకుమార్, బూర్గుల ప్రభాకర్, జగన్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ అభివృద్ధికి కృషి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్ల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 31వ డివిజన్ సాయి బాలాజీ హెూమ్స్‌లో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను శనివారం మేయర్ పరిశీలించి మాట్లాడారు. సీసీ, బీటీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈఘ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

- ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



నవతెలంగాణ- ఉప్పల్

సీఎం సహాయనిధి పేదలకు వరం అని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, మేకల ముత్యంరెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, వనం పల్లి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- కార్పొరేటర్ అరుణా రవీందర్ రెడ్డి



నవతెలంగాణ -సంతోష్ నగర్

సైదాబాద్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని బీజేపీ సైదాబాద్ డివిజన్ కొత్త కాపు అరుణా రవీందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిసర ప్రాంతాల్లో కరణ్ బాగ్ నుంచి బీడీఆర్ అపార్ట్మెంట్ కాలనీ వద్ద ఇంటింటికీ స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత కాలనీ పరిసరాల ప్రాంతాల్లో పెరిగిన చెట్ల కొమ్మలను, చెత్తాచెదారాన్ని తీయించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీ మరమ్మతులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు హరి, దిలీప్, సుభాష్, మమత, సీనియర్ సిటిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్‌తోనే గిరిజనుల అభివృద్ధి'



నవతెలంగాణ- సంతోష్ నగర్

గిరిజనుల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని రవీంద్ర నాయక్ నగర్ కాలనీ అధ్యక్షులు కృష్ణ నాయక్ అన్నారు. రవీందర్ నాయక్ నగర్ కాలనీలో బంజారాహిల్స్ కమిటీ హాల్లో శనివారం గిరిజనోత్సవాల సభను రవీంద్ర నాయక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖ హైదరాబాద్ అధికారులు ఉషారాణి, నోడల్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...గిరిజనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. వాటిని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు గోపాల్ రఘుమా రెడ్డి, లాలూ నాయక్, ఎల్లమ్మ, వినోద్, సంక్షేమ హాస్టల్ హెడ్మాస్టర్ మాధురి, జ్యోతి, గిరిజన సంఘం నాయకులు ధర్మానాయక్, రామ్ కుమార్ నాయక్, కిషన్ నాయక్, లచ్చిరాం శంకర్ నాయక్, గోపీనాయక్, శ్రీను నాయక్, రాజేష్ నాయక్, వీరేందర్ నాయక్, రామ్ చరణ్ సింగ్, మనీషా, శారదా, లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జాతీయ స్థాయి బోరియాలిస్ ఫెస్ట్



నవతెలంగాణ-బోడుప్పల్

పర్వతాపూర్‌లోని అరోరా టెక్నలాజికల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ కాలేజీ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక , సాహిత్య బోరియాలిస్ ఫెస్ట్ రెండో రోజు కూడా కొనసాగింది. శనివారం కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు సాహిత్యపరమైన, సాంస్కృతిక పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు..గ్రాండ్ ఫినాలేలో పాల్గొంటారని కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల తెలిపారు. ఈ గ్రాండ్ ఫినాలేకి ప్రముఖ ప్లేబాక్ సింగర్ హారిక నారాయణ్, స్టూడెంట్ ట్రైబ్ సీఈఓ చరణ్ లక్కరాజు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మృదులలు హాజరవుతున్నట్లు ఫెస్ట్ కన్వీనర్ శ్రవణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెస్ట్ కో-కన్వీనర్లు రాజేందర్, అనిల్ కుమార్, డాక్టర్ అజయ్ కుమార్, కళాశాల అసిస్టెంట్ రిజిస్టర్ బాలకృష్ణారెడ్డి, విభాగ అధిపతులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తుర్కయాంజల్ అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయాంజల్‌లోని ఓ కన్వెన్షన్ హాల్లో టీపీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్‌తో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి నిరోధకుడుగా మారిండని విమర్శించారు. పట్టణ ప్రగతి సమావేశం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు లేకుండా నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నాలుగు నెలలుగా చెరువు కబ్జాకు గురవుతున్నా పట్టించుకోకుండా, ప్రజల పక్షాన పోరాడే మల్ రెడ్డి ని వాడు వీడు అని అవాకులు చవాకులు పేలితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కౌన్సిలర్లను అభివృద్ధి నిరోధకులనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. మంచి భూములు అమ్ముకొని పేదలకు నీళ్ళల్లో డబుల్ బెడ్ రూమ్ కట్టించడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. చెరువులో మట్టి నింపుతుంటే కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో ఏంచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధిపై లెక్కలతో సహా తుర్కయాంజల్ చౌరస్తాలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్, కాకుమాను చిన్నయ్య, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు , కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసిక ఐలయ్య, కౌన్సిలర్లు కంబాలపల్లి ధన్ రాజ్, బాల్ రాజ్, కో ఆప్షన్ సభ్యులు సుజిత్ అలీ, నాయకులు మేతరి దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు కన్స్యూమర్ గ్రీవెన్స్ సమావేశం

నవతెలంగాణ- సంతోష్ నగర్

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కన్స్యూమర్ గ్రీవెన్స్ సమావేశాన్ని సోమవారం ఉ. 10-30 నుండి మధ్యాహ్నం 1-00 గం.ల వరకు చంపాపేట్ డివిజన్ ఆఫీసు నందు నిర్వహిస్తున్నట్లు శనివారం చంపాపేట్ విద్యుత్ అధికారి సురేష్ తెలిపారు. ఈ సమావేశానికి సీజీఆర్ఎఫ్ చైర్పర్సన్, మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, ఇండిపెండెంట్ మెంబర్ హాజరవుతున్నట్లు వివరించారు. వినియోగదారులు వారి దీర్ఘకాలికంగా ఉన్న విద్యుత్ సమస్యలతో పాటు బిల్లుల్లో హెచ్చుతగ్గుల విషయంపై కూడా ఫిర్యాదు చేసి..పరిష్కారం పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోదారులు వినియోగించుకోవాలని విద్యుత్ అధికారి సురేష్ కోరారు.



ఉప్పల్ గులాబీలో మూడు ముక్కలాట

రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు సమీపిస్తుండడంతో రాష్ట్ర రాజధాని పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్నికల వేడి హిటెక్కింది. రాష్ట్రంలో వరుసగా రెండు సార్లు గెలిచిన బీఆర్ఎస్ మరోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలే కాకుండా కొన్ని ప్రాంతాల్లో కొత్తవారికి సైతం బీఆర్ఎస్ అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తుందన్న ప్రచారం జోరుగా కొనసాగుతున్న నేపథ్యంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

- సిట్టింగ్‌గా..? మార్పా..?
- ఎమ్మెల్యే సీటుపై కన్నేసిన మాజీ మేయర్
- తనకే పక్క అంటున్న బీఎల్ఆర్
- వేడెక్కిన ఉప్పల్ రాజకీయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈస్ట్ సిటీగా పేరొందిన ఉప్పల్ అసెంబ్లీ గులాబీలో మూడు ముక్కలాట మొదలైంది. బీఆర్ఎస్‌కు కంచు కోటగా మారిన ఉప్పల్ నియోజకవర్గంలో నువ్వా, నేనా అనే పోటీ చర్చనీయాంశమైంది. ఎవరికి వారు సీటు తమకే దక్కుతుందని భరోసా ఇస్తుండడం మరింత ఆశక్తి రేపుతోంది.

ఉప్పల్ కారులో సీటు సిట్టింగ్ కేనా?

ఉప్పల్ నియోజకవర్గ శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి అధిష్టానం మరోసారి అవకాశం ఇవ్వనుందా.. లేక మార్పులు చేయనుందా అనేది కార్యకర్తలు, నాయకుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందిన బేతి సుభాష్‌రెడ్డి..2018 ఎన్నికల్లో కేసీఆర్ సన్నిహితంతో రెండో సారి బరిలోకి దిగిన బేతి సుభాష్ రెడ్డి ఉప్పల్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేశారు. మరోసారి అధిష్టానం బేతి సుభాష్ రెడ్డికే సీటు కేటాయిస్తుందని.. మరోసారి ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయ మని ఎమ్మెల్యే వర్గీయులు, నాయకులు వాపోతు న్నారు. ఉద్యమ కాలం నుండి కేసీఆర్‌కు సన్నిహి తంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయడం ఆయనకు కలిసి వచ్చే అంశం. నియోజకవర్గంలో ఆయనపై ఎలాంటి వ్యతిరేకత లేకపోవడం కూడా ఎమ్మెల్యేకు కలిసొచ్చేదిగా కనిపిస్తుంది.

బొంతుకే సీటు విస్తృత ప్రచారం

గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన బొంతు రామ్మోహన్‌కు మంత్రి కేటీఆర్ ప్రధాన అనుచరుడిగా పేరుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం అసెంబ్లీ సీట్ కేటాయించాలని తీవ్ర ప్రయత్నాలు చేసిన విషయం తెలిసిందే. అయితే అధిష్టానం పెద్దల హామీతో వెనక్కి తగ్గారు. ముందు నుంచి ఉప్పల్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి పోటీ చేయాలని ఆసక్తితో ఉన్న బొంతు రామ్మోహన్ లోకల్ నాయకులు, ఉద్యమ కారులు, స్థానిక కార్పొరేటర్లు, కుల సంఘాలు, యువకులతో మమేకమై నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఏ చిన్న కార్యక్రమం అయినా హాజరవుతున్నారు. కొన్ని నెలల కిందట బొంతురామ్మోహన్ తన పుట్టిన రోజు సందర్భంగా ఉప్పల్ నియోజక వర్గంలో వేలాది మందితో భారీ ర్యాలీ తీయడం అందరి దృష్టిని మరితం ఆకర్శించింది. ఉప్పల్ నియోజక వర్గంలోని అన్ని డివిజన్లలో బొంతు రామ్మోహన్ ఫ్లెక్సీలు పెద్దఎత్తున వెలుస్తుండడం చర్చనీయాంశమైంది. టికెట్ దక్కంచుకేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న రామ్మోహన్ నాన్‌లోకల్ మచ్చలేకుండా ముందస్తు జాగ్రత్తగా బంజారాహిల్స్ నుంచి చర్లపల్లికి మకాం మార్చారు. ఆయన సతీమణి చర్లపల్లి కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నందున కార్యకర్తలు, నాయకులు ఎక్కువ మొత్తంలో మద్దతు తనకే ఉందంటూ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. ఈ సారి ఖచ్చితంగా టికెట్ తనకే వస్తుందన్న ధీమాతో ఉన్న రామ్మోహన్ విస్తృతంగా పర్యటిస్తున్నారు.

బీఎల్ఆర్ ట్రస్ట్‌తో ఆకట్టుకుంటున్న బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుగా ఉంటూ బీఎల్ఆర్ ట్రస్ట్‌తో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. ఎంతో మంది నిరుపేదలకు ఆర్థిక సాయం చేస్తూ ఉప్పల్ నియోజకవర్గంలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ తరఫున అధిష్టానం తనకే సీటు కేటాయిస్తుందన్న భరోసాతో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనే అధిష్టానం పెద్దల హామీతో ఈసారి ఎలాగైనా ఉప్పల్ నియోజకవర్గ సీటు తనకే కేటాయించాలని కోరుతూ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంకా నియోజక వర్గంలోని డివిజన్‌లో బీఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా యువతకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ యువతను ఆట్టుకుంటున్నారు. ఈ విధంగా ప్రజల్లో మనసున్న నాయకుడిగా ముద్ర వేసుకుంటున్న బండారు లక్ష్మారెడ్డికి.. అధిష్టానం పెద్దల ఆశీస్సులు బలంగా ఉన్నాయని తమకే సీటు వస్తుందని బీఎల్ఆర్ వర్గీయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల వలన సొంత పార్టీలోనే అభ్యర్థుల ఎంపిక రసవత్తరంగా మారనుంది. ఇప్పటికే క్యాంప్ రాజకీయాలు జోరుగా కొనసాగుతున్నాయి.

నాగోల్ పోలీస్ స్టేషన్‌కు భవనం ఎంపిక



నవతెలంగాణ -నాగోల్

నాగోల్‌లో నూతనంగా మంజూరైన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు తగిన భవనం లేకపోవడంతో ప్రారం భానికి ఆలస్యం జరిగిన విషయం తెలిసిందే ..కాగా ఇటీవల నాగోలు గ్రామం లోని నవ చైతన్య యువజన సంఘం భవనాన్ని గుర్తించి పోలీస్ అధికారులు ఆ భవనాన్ని సందర్శించి పోలీస్ స్టేషన్‌కు అనువైనదిగా ఉందని ఎంపిక చేశారు. దీంతో ఆ భవనానికి రంగులతో పాటు పోలీస్ స్టేషన్ బోర్డును కూడా ఏర్పాటు చేశారు. నాగోల్ పోలీస్ స్టేషన్ ప్రారంభం ఈ నెలాఖరులోగా, జులై మొదటి వారంలో గానీ ఉండవచ్చునని సమాచారం. ఎప్పటినుండో పోలీస్ స్టేషన్ కోసం ఎదురుచూస్తున్న నాగోల్ డివిజన్ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఉప్పల్ బీజేపీ ప్రచార కార్యదర్శిగా ప్రకాష్ గౌడ్



నవతెలంగాణ - ఉప్పల్

ఉప్పల్ నియోజకవర్గ బీజేపీ ప్రచార కార్యదర్శిగా ఉప్పల్‌కు చెందిన ప్రకాష్ గౌడ్‌ను ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీ ఎస్ఎస్ ప్రభాకర్ నియమిం చారు. ఈ మేరకు ప్రకాష్ గౌడ్‌కు శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గోరిగే కృష్ణ , మహంకాళీ లక్ష్మణ్, రావుల బాలక్రిష్ణ గౌడ్, బొంగు రమేష్ గౌడ్, దేవసాని బాలచందర్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పేదలకు తక్షణ న్యాయం అందించాలి



- కాంగ్రెస్ యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ- చైతన్యపురి

పోలీస్ స్టేషన్‌కు వచ్చే పేదలకు తక్షణ న్యాయం అందించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. చైతన్యపురి పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించే అలీ ఇన్ స్పెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా..శనివారం ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, పగడాల శ్రీశైలం, హరి, శ్రీధర్, వంగాల శ్రీకాంత్ రెడ్డి, శ్రావణ్, జహంగీర్, విజయ్, అనుదీప్, మాచర్ల వరుణ్, ప్రభు, కలిధ్ భాయ్, శివ, విష్ణవ్, వేణు, పాండు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ వల్లనే గిరిజనులకు ఆత్మగౌరవం

- ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



నవతెలంగాణ- ఉప్పల్

దశాబ్దాలుగా అణచివేతకు, వెనుకబాటుకు గురైన గిరిజనులు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఆత్మ గౌరవంతో బ్రతుకుతున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ గిరిజన దినోత్సవాన్ని శనివారం హబ్సిగూడ డివిజన్‌లోని వెలుగు గుట్ట సేవాలాల్ భవన్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. గిరిజనుల కోసం తండాలను పంచాయతీలుగా మార్చి రిజర్వేషన్లు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో దశాబ్ది ఉత్సవాల ఇంచార్జి నోడల్ ఆఫీసర్, ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అరుణకుమారి, కాప్రా డిప్యూటీ కమిషనర్ శంకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ నాగేందర్, హరి లాల్, ఐలా కమిషనర్ ఉమ మహేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ రమాదేవి, శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, డాక్టర్ బి.వి చారి , శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రఘుపతి రెడ్డి, కాటి పల్లి రవీందర్ రెడ్డి, కంచర్ల సోమిరెడ్డి, మేకల ముత్యంరెడ్డి, నంది కంటి శివ, కొంగల శ్రీధర్, గిరిజన నాయకులు లింగా నాయక్, రవి నాయక్, నరేందర్ నాయక్, గణేష్ పాల్గొన్నారు.

ఉద్యమకారిణి బిడ్డకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-చైతన్యపురి

ఉద్యమకారణి తన బిడ్డ చదువు కోసం పడుతున్న ఇబ్బందులు చూసి..ఆదర్శ భావాలు కలిగిన ఒక అధికార పార్టీ నాయకుడు సాయం చేశాడు. ఇరుగు సుధా, వెంకన్న దంపతుల కూతురు ఇరుగు వెన్నెలకు ప్రైవేట్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు వచ్చింది. కానీ ఫీజు కట్టడానికి చాలా డబ్బులు కావాలి. ఆర్థికంగా వెనుకబడిన దంపతులు ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు చొక్కారపు రిషి.. అమ్మాయి వెన్నెల చదువు కోసం ఫీజు కట్టడానికి సంవత్సరానికి 10 వేల రూపాయల చొప్పున మొత్తం రూ. 50 వేలు ఇవ్వడానికి ముందుకు వచ్చాడు. ఈ మేరకు శనివారం ఇరుగు సుధా దంపతులకు..విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, బోయిని మహేందర్ యాదవ్, ఐ. అంకిరెడ్డి, ధర్పల్లి అశోక్, లోకసాని కొండల్ రెడ్డి సమక్షంలో మొదటి విడతగా 10 వేల రూపాయలు అందజేశారు.

'ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్'



నవతెలంగాణ-హయత్‌నగర్

దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త కొత్త పథకాలు తెచ్చి ప్రజలను మోసం చేస్తుందని అర్బన్ రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆరోపించారు. మన్సూరాబాద్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను ఎందుకు సాధించలేదో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో ఎన్ని చెరువులు ఉన్నాయి.. వాటి విస్తీర్ణం ఎంత, ఎంత కబ్జా అయింది అనే దానిపై కూడా యానిమేషన్ వీడియో తీసి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ఎంతైనా ఉందన్నారు. ప్రజా సమస్యలపై పార్టీ మారానని చెప్పి.. టాక్స్ తగ్గింపు ఎందుకు చేయడం లేదో చెప్పాలని నిలదీశారు. నియోజకవర్గంలో తన అనుచరులకు కమీషన్ ఇప్పించడంలో ఉన్న శ్రద్ధ ఎమ్మెల్యేకు ప్రజా సమస్యలపై లేదని మండిపడ్డారు. కేవలం ఎల్బీనగర్‌లో ప్రచారానికి అంబాసిడర్‌గా సుధీర్ రెడ్డి ఉన్నారే తప్పా..నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. ఆయన వెంట కృష్ణారెడ్డి, కృష్ణం రాజు, రవి శంకర్, రాజా వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 9
మల్కాజిగిరి
ఆదివారం 18 జూన్ 2023

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ ఓంశ్రీ బిల్డర్స్, మణిఎన్ క్లేవ్ వాసులు సంయుక్తంగా క్లీన్ అండ్ అవేర్ నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ చెత్త తీసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒకరూ తమ బాధ్యతగా తీసుకుని పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, చెన్నారెడ్డి, గోకుల్, మీనా రవీంద్రన్, మోహన్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-సిటీబ్యూరో



రంగారెడ్డి జిల్లా డీఎంఅండ్‌హెచ్‌ఓ సౌజన్యంతో జ్యుడీషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ కోర్టు కాంప్లెక్స్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జ్యుడీషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నందికొండ నర్సింగ్ రావు, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి హరికృష్ణ భూపతి, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి పట్టాభి రామారావు, జ్యుడీషియల్ స్టాఫ్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డీకొండ రవీందర్‌బీ, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మాధవ రెడ్డి, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఈ మెడికల్ క్యాంప సేవలు సద్వినియోగం చేసుకున్నారు.

హైదర్‌బస్తీలో సమస్యలను పరిష్కరిస్తాం

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్



హైదర్ బస్తీలోని అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీనిచ్చారు. శనివారం ఆయన రాంగోపాల్ పేట డివిజన్ హైదర్ బస్తీలో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ తమ కాలనీలో పార్క్‌ను అభివృద్ధి చేయాలని కోరగా, పార్క్ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను వెంటనే రూపొందించి అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉందని తెలపగా, వెంటనే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ కాలనీలో ఉన్న బోర్ వెల్స్ పని చేయడం లేదనీ, మరమ్మతులు చేయాలని కోరగా, మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. డ్రయినేజీ సమస్యను కూడా పరిష్కరించేలా తీసుకోవాల్సిన చర్యలపై ప్రతిపాదనలను అందజేయాలని చెప్పారు. తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాననీ, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వివరించారు. నియోజకవర్గం పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించినట్టు తెలిపారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి, ఈఈ సుదర్శన్, శానిటేషన్ డిఈ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ సీజీఎం ప్రభు, డీజీఎం శశాంక్, ఎలక్ట్రికల్ డీఈ భరత్, కాలనీ అధ్యక్షులు వినయ్, నాగేల్లి శ్రీనివాస్, బాలాజీ, జగన్, కౌశిక్, తదితరులు ఉన్నారు.

ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తాం

నవతెలంగాణ-నాచారం



తెలంగాణ ఉద్యమకారులకు భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంత్రి కేటీఆర్‌ను కలిసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన నందికొండ శ్రీనివాస్ రెడ్డి ఆనాడు ఉద్యమానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుండెల్లో పెట్టి చూసుకునే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చిన వారికి బీఆర్ఎస్ సముచిత స్థానం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మేకల హనుమంతు రెడ్డి, గంధం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కిడ్నాప్‌కు గురైన బాలుడు క్షేమంగా ఇంటికి..



బాలున్ని ఎత్తుకెళ్తున్న కిడ్నాపర్లను పట్టుకున్న పోలీసులు
కొడకండ్ల మండలం రామన్నగూడెం గ్రామ రోడ్డుపై పట్టుబడ్డ కిడ్నాపర్ల ముఠా
వివరాలు వెల్లడించిన డీసీపీ జానకి ధరావత్

నవతెలంగాణ-మల్కాజిగిరి

కిడ్నాప్‌కు గురైన బాలుడి కేసును 17 గంటల్లో పోలీసులు ఛేదించి కిడ్నాపర్ల నుంచి బాలుడిని రక్షించారు. శనివారం సీపీ కార్యాలయంలో మల్కాజిగిరి డీసీపీ ధరావత్ జానకి వివరాలను వెల్లడించారు. మల్కాగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుమల నగర్, సప్తగిరి కాలనీకి చెందిన రూపనేని శ్రీను కన్‌స్ట్రక్షన్ బిజినెస్ చేస్తున్నారు. ఇతని ఇంటి సమీపంలో నివసిస్తున్న సుంకేసుల శివ, సుంకేసుల రవి ప్రయివేటు ఉద్యోగాలు చేసుకుంటూ ఆన్‌లైన్ గేములు, బెట్టింగ్ ఆడుతూ ఉండేవారు. ఈ వ్యసనాల్లో డబ్బులు పోగొట్టుకుని ఇబ్బందుల్లో ఉండటంతో ఈజీగా డబ్బులు సంపాదించే మార్గాన్ని ఎంచుకున్నారు. బాలుడి కిడ్నాప్‌కు పథకం వేశారు. వీరి స్నేహితులైన పసిక మహిపాల్, కట్కూరి దిలీప్‌ను కలుపుకున్నారు. వీరికి చెరో రూ.20 లక్షల ఇస్తామని శివ, రవి చెప్పారు. ఇందుకు బిల్డర్ శ్రీను కుమారుడు హర్షవర్ధన్‌ను టార్గెట్ చేశారు. పక్కాగా రెక్కీ నిర్వహించారు. ఈనెల 15వ తేదీన జెడ్‌టీఎస్ గ్రౌండ్‌లో హర్షవర్ధన్ ఆడుకుంటుండగా బాలు కొనిస్తానని సుంకేసుల శివ తీసుకెళ్లారు. అప్పటికే అక్కడ కారుతో సిద్ధంగా ఉన్న రవి, దిలీప్, మహిపాల్ బాలున్ని తీసుకొని తార్నాక వైపు వచ్చి బాలు కొనిచ్చి దిలీప్, మహిపాల్, శివ వెంట హర్షవర్ధన్‌ను పంపించి రవి ఎదావిధిగా ఇల్లు చేరుకున్నారు. తల్లిదండ్రులు బాలుడు కనిపించడంలేదని సాయంత్రం 6-30 నిమిషాలకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై 8 బృందాలుగా విడిపోయి గాలింపు చర్యలు చేపట్టారు. ఎక్కడా ఎలాంటి క్లూ లభించకపోవడంతో హర్షవర్ధన్ ఇంటిపక్కన ఉన్న రవిని అనుమానంతో కస్టడిలోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా అసలు విషయం బయట పడింది. అంతకు ముందు వాట్సాప్ కాల్ ద్వారా హర్షవర్ధన్ తండ్రితో ఫోన్‌లో మాట్లాడిన కిడ్నాపర్లు రూ.2 కోట్లు డిమాండ్ చేశారు. లేదంటే బాలున్ని చంపేస్తామని బెదిరించారు. పోలీసులు, మీడియాకు సమాచారం ఇవ్వొద్దని హెచ్చరించారు. దీంతో పోలీసులు అప్రమత్తమై రవిని విచారించగా వారు పాలకుర్తి, కొడకండ్ల వైపు వెళ్లారని సమాచారం ఇవ్వడంతో రాచకొండ పోలీసులు పాలకుర్తి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కొడకండ్ల మండలం రామన్నగూడెం వద్ద కాపుకాసి గ్రామస్తుల సహకారంతో కిడ్నాపర్లను పట్టుకుని బాలున్ని సురక్షితంగా తీసుకవచ్చినట్టు తెలిపారు. ఈ సమావేశంలో రాచకొండ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ, ఐసీఎస్, ఆర్ గిరిధర్, డీసీపీ సాట్ మల్కాజ్‌గిరి, పి.నరేష్‌రెడ్డి ఏసీపీ, మల్కాజ్‌గిరి, బి.రవి కుమార్, ఎస్.హెచ్.ఓ మల్కాజ్‌గిరి, ఆర్.గోవర్ధన్‌రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ ఉప్పల్, రాములు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాట్ మల్కాజిగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్

నవతెలంగాణ-జవహర్‌నగర్



కార్పొరేషన్‌లోనే 28వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నానని కార్పొరేటర్ నిహారికగౌడ్ అన్నారు. శనివారం కార్పొరేషన్‌లోని 28వ డివిజన్ ముత్తుస్వామికాలనీ, ఆదర్శనగర్, రేణుకనగర్ కాలనీల్లో రూ.90లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో పేద ప్రజలే అత్యధికంగా ఉన్నారనీ, సమస్యలు లేని డివిజన్‌గా మారుస్తున్నానని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో డివిజను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు రమేష్ చారి, 28వ డివిజన్ అధ్యక్షుడు బూడిద వెంకటేష్, మహిళా నాయకురాలు మంజుల, శ్వేత, సుధ, ఎల్లమ్మ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణా శిబిరం




నవతెలంగాణ-నాచారం

నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మ్యాజిక్ బస్ ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసినట్టు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు 18 ఏండ్ల నుంచి 25 ఏండ్ల లోపు యువతకు వివిధ రంగాల్లో ఉచితంగా శిక్షణ అందించి కార్పొరే ట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు మ్యాజిక్ బస్ ఇండియా ఎన్జీవో ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్ ఇండియా ఎన్జీవో ఫౌండేషన్ ప్రతినిధులు స్వాతి, సాత్విక్, రజిత, సంహిత శర్మ, బీఆర్ఎస్ నాయకుడు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

పేదలను అదుకునేందుకే సీఎం రిలీఫ్ ఫండ్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



పేదలను అదుకునేందుకే సీఎం రిలీఫ్ పండ్‌ను ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గోధుమకుంట గ్రామానికి చెందిన నాచారం శంకరయ్య కొద్ది రోజుల క్రితం హాస్పిటల్‌లో చికిత్స పొందారు. సీఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కు రూ.1,25,000 వేలను మంత్రి లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసర మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు వంగేటి పర్వత్ రెడ్డి పాల్గొన్నారు.

కేఫ్ అకాశతో కలిసి రిఫ్రెష్డ్ మెనూని అందిస్తున్న అకాశ ఎయిర్

నవతెలంగాణ- హైదరాబాద్

ఆకాశంలో విభిన్నమైన వంటకాల అనుభవాన్ని అందించడానికి తన నిరంతర ప్రయ త్నంలో భాగంగా అకాశ ఎయిర్ తన నెట్వర్క్‌లో మెరుగైన ఇన్ఫ్లైట్ ఫుడ్, పానీయాల మెనూని ప్రకటించింది. విమానయాన సంస్థ ఇన్ఫ్లైట్ మీల్ సర్వీ స్ అయిన కేఫ్ అకాశ విస్తృత స్థాయి మీల్ ఆప్షన్లతో తన ప్రత్యేక తను, వైవిధ్యతను అభివృద్ధి చేసింది. ఈసందర్భంగా మెనూ రిఫ్రెష్ గురించి అకాశ ఎయిర్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ మార్కె టింగ్ అండ్ ఎక్స్ పీరియన్స్ ఆఫీసర్ బెల్సన్ కౌ టిన్హో మాట్లాడు తూ... భారతదేశం వివిధ సంస్కృతుల సమ్మేళనం, ఇది మన గ్యాస్ట్రోనామికల్ ల్యాండ్స్కేప్లో కూడా ప్రతిబింబిస్తుం దన్నారు. 60కు పైగా ఐటెమ్ ఆకట్టుకునే ఎంపికతో, కొత్త కేఫ్ అకాశ మెనూ లో గ్లోబల్, ఫ్యూజన్, స్థానిక రుచుల రుచిని అందించడా నికి రుచికరమైన స్నాక్స్, రుచికరమైన భోజనాలు, రుచికరమైన డెజర్ట్స్, పండుగ ఫేవరేట్స్ వంటి వాటితో జాగ్రత్తగా రూపొందించబడిందన్నారు. తమ కస్టమర్ల నుండి అద్భుతమైన, సానుకూల అభిప్రాయానికి స్పందనగా తాము తమ మెనూని రిఫ్రెష్ చేశామన్నారు.

క్లిష్టమైన సమయంలో రోగి ప్రాణాలు కాపాడిన సిటిజన్స్ హాస్పిటల్ వైద్యులు

నవతెలంగాణ- హైదరాబాద్

గత 15ఏండ్లుగా దీర్ఘకాలిక వ్యాధులతో పాటు కార్డియాలజీ సమస్యలతో బాధపడుతున్న రోగికి సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ప్రాణం పోశారు. రోగి చివరి దశకు చేరుకుని ఇక బ్రతకడం కష్టమన్న తరుణంలో గోల్డెన్ అవర్లో సిటిజెన్ వైద్యులు అత్యంత క్లిష్టమైన చికిత్సచేసి రోగి ప్రాణాలు రక్షించారు. వెంకటేష్ (పేరు మార్చారు) అనే 35 ఏళ్ల వ్యక్తికి ఉదయం 5:30గంటల సమయంలో ఓ గంటపాట తీవ్రమైన నొప్పి వచ్చింది. రోగి పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో అప్రమత్తమైన బాధితుని కుటుంబ సభ్యులు, వెంటనే నగరంలోని సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటలు తీసుకొచ్చారు. రోగి పరిస్థితిని గమనిం చిన సిటిజన్స్ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ నిఖిల్ భార్గవ్, డాక్టర్ ప్రియాంకా గుంటూర్ వెంటనే ఎమర్జెనీ బృందాలను అప్రమ త్తం చేశారు. కార్డియాలజిస్ట్ కన్సల్టెంట్ డాక్టర్ సుధీర్ కోగంటీ రోగికి అత్యవసర చికిత్సను అందించారు. ఆ తర్వాత రోగి రక్త ప్రసరణలో లోపాలు గుర్తించిన వైద్యులు ఎంఐసీయూకి తరలిం చారు. రోగి క్రిటికల్ కండీషన్లో ఉండటంతో వైద్య బృందాలు అను క్షణం పర్యవేక్షించా యి. ఈ సంద ర్భంగా ప్రాంతీయ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్ పి మాట్లా డుతూ... గుండెపోటు ప్రారంభ మైన తర్వాత మొదటి 60 నిమిషా గంటలోపు తగిన చికిత్సతో దాని ప్రభావాలను తిప్పికొట్టవచ్చు లేదా తదుపరి చికిత్స కోసం పరిస్థితిని మెరుగు పరచవచ్చు న్నారు. సిటిజన్స్ స్పెషాలిటీ హాస్పిటల్ దాని కార్డియాలజీ, క్రిటికల్ కేర్, ఎమర్జెన్సీటీమ్ విజయాల పట్ల సంతోషంగా వుందన్నారు.

'ప్రపంచీకరణ-దాని ప్రభావం'పై సదస్సు

నవతెలంగాణ-కాప్రా



తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రపంచీకరణ దాని ప్రభావం అనే అంశంపై సదస్సును కమలానగర్ ఆఫీసు హాల్‌లో నిర్వహించారు. ఈ సదస్సుకు స్ఫూర్తి గ్రూపు బాధ్యులు శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. ప్రధాన ఉపన్యాసకులుగా కోమటి రవి ప్రసంగించారు. స్వాతంత్రం రాక మునుపు భారత పెట్టుబడిదారులు స్వాతంత్రానంతరం ఏ విధానాలు అనుసరించాలో బాంబే ప్లాన్ చేశారని చెప్పారు. దానికి అనుగుణంగానే స్వాతంత్ర్యానంతరం కొన్ని మార్పులతో ఆ విధానాలు అనుసరించారని ఆనాడు పెట్టుబడిదారుల ఆస్తులు మొత్తం కలిసి రూ.300 కోట్లు లేని కారణంగా మౌలిక వసతులు సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ రంగంలో ఉండాలని వినియోగపు వస్తువుల తయారీ ప్రైవేట్ రంగంలో ఉండాలని భావించి అలా చేశారని దాని వల్ల పెట్టుబడుదారులు బాగా అభివృద్ధి చెందారు. దానితో పాటు ప్రజలకు కూడా కొన్ని సదుపాయాలు ఏర్పడ్డాయని చెప్పారు. 1990 తర్వాత నూతన విధానాలు అని కొత్త పద్ధతులు తీసుకువచ్చారనీ, దాంతోపాటు ప్రపంచీకరణ బడుగు, బలహీన వర్గాల మీద ప్రభావం చూపిందని చెప్పారు. దీనితో బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులుగా ఎదిగారనీ, ప్రజలు అట్టడుగు వెళ్తున్నారని చెప్పారు. ప్రజలు చైతన్యంతో ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడకపోతే నష్టపోతారని చెప్పారు. నేటి పాలకులు ప్రజలను ఐక్యం కాకుండా కులం, మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని చెప్పారు. వాటికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కోరారు. అనంతరం అనేకమంది ప్రశ్నలు వేయగా సమాధానాలు చెప్పారు. ముగింపుగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన జరుగు ఆవిష్కరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.శివరామకృష్ణ, కర్రె మల్లేశం, శ్రీనివాస్, గగన్ కుమార్, గోపి, ఎన్.శ్రీనివాస్, శ్రీనివాసరావు, శారద, మంగ, సుకన్య, గౌసియా, రాజమల్లు, ఆచార్యులు, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, షావాలీస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎంఎంఆర్ టీం సభ్యులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రి మల్లారెడ్డితో పాటు కార్పొరేషన్ చైర్మన్లు క్రిశాంక్, గజాల నాగేష్, సీనియర్ నాయకులు శ్రీ గణేష్‌తో పాటు మల్కాజిగిరి పార్లమెంటు సెగ్మెంట్ నాయకులు పాల్గొని రాజశేఖర్‌రెడ్డిని సన్మానించారు. ఎంఎంఆర్ టీం సభ్యులు రాజశేఖర్ రెడ్డిని గజమాలతో సన్మానించారు. అంతకు ముందు రాజశేఖర్ రెడ్డి కుటుంబ సమేతంగా మంత్రి కేటీఆర్‌ను కలిశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యులు పాండు యాదవ్, ప్రభాకర్ నళిని, శ్యాం కుమార్, సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్, రాజా సింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.



చర్లపల్లిలో..

మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను చర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి కేక్ కట్ చేయించి, విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహా ముదిరాజ్, కాసుల ఆనంద్ రాజు గౌడ్, గడ్డం రమేశ్, సుభాష్, వెంకటేశ్ గుప్త, వెంకటేశ్ గౌడ్, వెంకటేశ్, లక్ష్మీ నారాయణ, లోక్‌నాథ్, యూసఫ్, వంశీ, కార్తీక్, రాజు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE XIX ADDL. SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT :: AT SECUNDERABAD
O.S.No. 138 OF 2022

BETWEEN :-
EY Surendar Prakash & Another .....Plaintiffs
AND
Mr Sailesh Kumar Gujjar .....Defendant

To.
Mr. Sailesh Kumar Gujjar,
So Late Nagender Rao Gujjar
Aged 53, Business, at 4-1-42, 43, 45/A,
Old Bhoiguda, Secunderabad 500 003 ......Defendant

Whereas the Plaintiffs E.Y. Surendar Prakash & Another has instituted a suit for recovery of money for Rs.41,13,600/- against you. You are hereby summoned to appear in the Court of XIX ADDL SENIOR CIVIL JUDGE, City Civil Court at Secunderabad in person or through an advocate duly instructed, on **04-07-2023 at 10.30 AM.** failing which the matter will be heard and decided Ex-Parte.

(BY ORDER OF THE COURT)
G.V. Giridhar,
B.N. Radhakrishna Yadav,
B. Naveen Kumar
Advocates
Plot No. 77, Syndicate Bank Colony,
West Marredpally,
SECUNDERABAD-500026
Cell No. 9848536133

IN THE COURT OF THE HON'BLE XIXth ADDL. SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT :: AT SECUNDERABAD
O.S.No. 139 OF 2022

BETWEEN :-
Nava Yogitha Mahendrakar & others .....Plaintiffs
AND
Mr. Sailesh Kumar Gujjar ....Defendant

To,
Mr. Sailesh Kumar Gujjar,
S/o Late Nagender Rao Gujjar
Aged 53, Business, at 4-1-42, 43, 45/A,
Old Bhoiguda, Secunderabad 500 003 .....Defendant

Whereas the Plaintiffs Nava Yogitha Mahendrakar & Others has instituted a suit for recovery of money for Rs.23,98,733/- against you. You are hereby summoned to appear in the Court of XIX ADDL SENIOR CIVIL JUDGE, City Civil Court at Secunderabad in person or through an advocate duly instructed, on **04-07-2023 at 10.30 AM.** failing which the matter will be heard and decided Ex-Parte.

(BY ORDER OF THE COURT)
G.V. Giridhar,
B.N. Radhakrishna Yadav,
B. Naveen Kumar
Advocates
Plot No. 77, Syndicate Bank Colony,
West Marredpally,
SECUNDERABAD-500026
Cell No. 9848536133

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT : HAYATHNAGAR
O.S.NO. 459 of 2023

Between:
Bandaru Satya Sree Mani and others .....Plaintiffs
And
The Tahsildar, Hayathnagar Mandal and others ...Defendants

To
All Concerned

Please take notice that, the above suit filed by the Plaintiffs to declare the Plaintiffs are the Legal Heir of Late Bandaru Suryakanthamma in respect of his Plot No.473, admeasuring 267 Sq. Yards, or equivalent to 223 Sq. Meters, forming part of Sy.No.201 (Part) Old, New No.201/3, situated at Sahebnagar Kalan Village, Hayathnagar Mandal, Ranga Reddy District, and the suit was filed against the Tahsildar, Hayathnagar Mandal and others. Whereas the above suit was posted to 03/07/2023 for appearance of the persons who are concerned to the above persons or Late Bandaru Suryakanthamma or Plot No.473 as stated supra and those are directed to appear by person or through his/her/their advocate/s On.**03/07/2023 at 10.30 A.M,** before the Hon'ble ADDITIONAL JUNIOR CIVIL JUDGE, R.R.District at Hayathnagar, otherwise the matter will be decide on merits.

(By the Order of the Court)
Sri K.Naga Prasad,
Advocate & Associates,
O/o: Plot No.7 N/P, 11-11-189,
Road No.2, Sowbagyapuram Colony,
Kothapet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT : HAYATHNAGAR
O.S.NO. 460 of 2023

Between:
Bandaru Satya Sree Mani and others ...Plaintiffs
And
The Tahsildar, Hayathnagar Mandal and others ...Defendants

To
All Concerned

Please take notice that, the above suit filed by the Plaintiffs to declare the Plaintiffs are the Legal Heir of Late Bandaru Sanyasi Rao in respect of his Plot No. 655, admeasuring 244 Sq. Yards, or equivalent to 204 Sq. Meters, forming part of Sy.No.201 (Part) Old, New No.201/3, situated at Sahebnagar Kalan Village, Hayathnagar Mandal, Ranga Reddy District and the suit was filed against the Tahsildar, Hayathnagar Mandal and others. Whereas the above suit was posted to 07/07/2023 for appearance of the persons who are concerned to the above persons or Late Bandaru Sanyasi Rao or Plot No. 655 as stated supra and those are directed to appear by person or through his/her/their advocate/s On.**07/07/2023 at 10.30 A.M,** before the Hon'ble ADDITIONAL JUNIOR CIVIL JUDGE, R.R.District at Hayathnagar, otherwise the matter will be decide on merits.

(By the Order of the Court)
Sri K.Naga Prasad,
Advocate & Associates,
O/o: Plot No.7 N/P, 11-11-189,
Road No.2, Sowbagyapuram Colony,
Kothapet, Hyderabad.

PUBLIC NOTICE
LOST DOCUMENT

The General Public hereby informed that my Client **ADIRAJPALLY SUKRUTH KUMAR S/o. A. SUDHAKARA SHARMA,** aged about 44 years, Occ: Private Service R/o H.No 8-30-4/4/42, St.No.4, Edaiahnagar Colony, Hemanagar, boduppal, Medipally Mandal, Medchal Malkajigiri Dist-500039. My client has lost the Original link Sale Deed Doct No. 944/1998, dt: 10/02/1998, Registered at Sub-Registrar Office Uppal, Ranga Reddy Dist. While he was shifting his residence to new house building at Edaiahnagar, boduppal. Inspite of his best efforts he was unable to trace the same. If anybody finds the document please handover the same to my client, pay rewards.

NAME: **V. MALLESHAMU,** Advocate
TS. Enrol. No. 1000/2002.
Mobile: 8125137409, 8897485910

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XXVII ADDL.CHIEF JUDGE: C.C.C; AT: SECUNDERABAD
O.P. No.162 of 2022

Between:
Sri.NaguriSamyeljan @ NaguriYesudanam @ Das .....Petitioners
And
Mr. RasamallaPavan Kumar @R. Pavan Kumar .....Respondents

To,
1. Mr. RasamallaPavan Kumar @R. Pavan Kumar S/o,R. Babu Aged about: 22 years, Occ: Driver -Cum - Owner of the crime vehicle) R/o. H.No. 30-1376, Vinayaknagar, Neredmet, Hanuman Temple, Malkajgiri Mandal, Medchal District, Telangana State. - 50056.
2. THE CHIEF TRANSPORT OFFICER, Greater Hyderabad Municipal Corporation O/o. Jail Garden, Malakpet, Owner of the crime vehicle (Tipper. Lorry) Hyderabad.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1&3) for compensation of Rs. 2,00,000/- and the same is posted for your appearance on 20.06.2023.
You are advised to appear on **20.06.2023** at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte.

(BY THE ORDER OF THE COURT)
K.S. JAYA BABU RAO
Advocate
Counsel for Petitioner
Off :#: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16. Cell: 9849531963

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt. Banoth Anitha W/o Banoth Ravi,** Aged about 32 Years, Occ: Housewife, R/o H-No:- 3-13, Bollaram Thanda Raja Bollaram Village, Medchal Mandal, Medchal-Malkajgiri District, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to that Smt. Banoth Anitha W/o Banoth Ravi and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the Part and Parcel of the Open Land admeasuring an area of 363.0 Sq.Yds or its equivalent to 303.46 Sq.Mtrs, in Sy.No. 191/2, situated at Raja Bollaram Village, Medchal mandal, Medchal-Malkajgiri District, Telangana State, and Bounded as follows:
NORTH : 60'0 Wide Road **SOUTH** : Land of Dharavath Sarvan **EAST** : Land of Dharavath Sarvan **WEST** : Land of K.Suguna

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

కోర్టు నోటీసు
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు తుంగతుర్తి
ఓ.యస్.నెం.23 ఆఫ్ 2021

ఇరువురి మధ్య :
చల్లా వెంకటేశ్వర్లు ......ప్లెయింటిఫ్
మరియు
చల్లా లక్ష్మయ్య మరియు ఇతరులు ......డిఫెండెంట్

నుండి :
డిఫెండెంట్ నం.3
కుదుమూరి లక్ష్మీనారాయణ తండ్రి కీ॥శే॥ అంబరీష, వయస్సు: 57 సం॥లు, వృత్తి: వ్యాపారము.
డిఫెండెంట్ నం.4
కుదుమూరి సుమ తండ్రి లక్ష్మీనారాయణ,వయస్సు: 30 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం.
డిఫెండెంట్ నం.5
కుదుమూరి సంతోష్, తండ్రి లక్ష్మీనారాయణ, వయస్సు:28 సం॥లు,వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి.

అందరి నివాసము: ఫ్లాట్ నెం.308,ఇంటి నెం.12-127/ఎ,సాయిసదన్ అపార్ట్‌మెంట్,పి & టి కాలనీ, కమ్యూనిటీహాల్ దగ్గర, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్.

పై కేసులోని ప్లెయింటిఫ్ మీ పైన ఇతరులపై దావా ఆస్తుల గురించి పార్టీషన్ దావా వేసినారు. మరియు ఐ.ఎ.నం.34/2014 ఇంజక్షన్ పిటిషన్ వేసినారు. ఈ కేసులో కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం దావా సమన్లు మరియు పిటిషన్ నోటీసులు ఎన్నిసార్లు పంపినను వాపసు వచ్చినవి.కోర్టువాయిదా తేది:25.07.2023 ఉదయం 10.30 గంటలకు కలదు.

కావున మీరు వాయిదా రోజున స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా హాజరై మీ అభ్యంతరము, మీ జవాబు ఇవ్వగలరు. లేని యెడల కోర్టువారు మీ పరోక్షంగా తీర్పు ఇవ్వగలరు.

కోర్టువాయిదా తేది:25.07.2023
ఉదయం 10.30 గం॥లు.

(కోర్టు ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు
కె.రఘుపతిరెడ్డి,
యం.డి.అబ్దుల్ లతీఫ్,
కె.రఘు రామయ్య,
న్యాయవాదులు,సూర్యాపేట.

నవతెలంగాణ
హైదరాబాద్
ఆదివారం 18 జూన్ 2023

వార్డు కార్యాలయం మార్పు నిర్ణయం హర్షనీయం : కార్పొరేటర్



నవతెలంగాణ-అడిక్‌మెట్

వార్డ్ ఆఫీసు ఏర్పాటును జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ నుండి చిక్కడపల్లి కి మార్చినందుకు జోనల్ కమిషనర్‌కి ధన్యవాదాలు తెలిపారు గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ ఈ మేరకు శనివారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డిని తన కార్యాలయంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ మాట్లాడుతూ గాంధీనగర్ డివిజన్ వార్డ్ ఆఫీసు ఏర్పాటు ను ప్రజల అభ్యర్థన మేరకు తాము చేసిన విజ్ఞప్తిని గౌరవించి, జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ నుండి మార్చి చిక్కడపల్లి బాపు నగర్ లో ఏర్పాటు చెయ్యడం హర్షనీయమన్నారు. అదేవిధంగా గాంధీనగర్ డివిజన్ అభివృద్ధికి త్వరగా నిధులు మంజూరు చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలో పనులను మంజూరు చేసే దృష్ట్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

యువతి అదృశ్యం



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్న యువతి అదృష్యమైంది. ఈ ఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం సిద్దిపేట ఎర్రవెల్లి గ్రామానికి చెందిన శ్రావ్య నల్లకుంట ప్రాంతంలో ప్రవేట్ హాస్టల్లో ఉంటూ డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతుంది ఇటీవల కొన్ని రోజుల క్రితం తన గ్రామంలో తల్లిదండ్రులు కుదిరిచిన వివాహం చేసుకొని శ్రావ్య డిగ్రీ రెండవ సంవత్సరం పరీక్షలు ఉన్నాయని తల్లిదండ్రులకు తెలిపి తిరిగి నల్లకుంట లోని హాస్టల్ కు చేరుకుంది శ్రావ్య కుటుంబ సభ్యులు తనని చూద్దామని తను ఉంటున్న హాస్టల్ కు చేరుకోగా హాస్టల్ నిర్వాహకులు తమ కుమార్తె హాస్టల్ నుండి వెళ్లిపోయిందని తెలిపారు. శ్రావ్య కుటుంబ సభ్యులు తమ బంధువులను చుట్టుపక్కల వారిని స్నేహితులను ఆరా తీసిన ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో స్థానిక నల్లకుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఓయూ భూముల జోలికి వస్తే సహించం







భూకబ్జాదారులపై ఓయూలో ఆగ్రహజ్వాలలు

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ అక్రమ కట్టడాలను అడ్డుకున్న ఏబీవీపీ నాయకులపై కబ్జాదారుల గుం డాల దాడి చేయడం దారుణమని పలువురు ఏబీ వీపీ విద్యార్థులు అన్నారు. ఈ దాడిలో తీవ్రంగా గా యపడ్డ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వికాస్ ఈ ఘటనపై శనివారం ఓయూ వీసీ ప్రొ.రవీందరని కలిసి భూ కబ్జాలను నియంత్రించాలని, అక్రమ కట్టడా లను కూల్చి వేయాలని, కబ్జాదారుల రౌడీయిజం, దాడులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి అక్రమ కట్టడాలను కూల్చివేసి, కబ్జాదా రులను తీవ్రంగా హెచ్చరించారు. కబ్జాదారులు గుం డాయిజంతో ఏబీవీపీ కార్యకర్తలను నిలువరించ లేరని, ఓయూ భూములను కాపాడుకునేందుకు ఏబీవీపీ ఎప్పుడు ముందుటుందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థులు పాల్గొన్నారు.

బోధనేతర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో..

యూనివర్సిటీ మూడు ఉద్యోగ సంఘాల నాయకులు ఎన్‌జీఎస్ అసోసియేషన్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయిస్ యూనియన్ సంఘాల నాయకులు యూనివర్సిటీలో కబ్జాకు గురైన భూమిని సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీ ల అధ్యక్షుడు బియ్యాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ. యూనివర్సిటీ భూములను ఎవ్వరూ కబ్జా చేసిన వదిలే ప్రసక్తే లేదని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులపై దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఓయూలో ఉన్న క్యాంపులలో నివాసం ఉంటున్న వారికి యూనివర్సిటీ వీసీ, ప్రభుత్వంతో చర్చించి డబుల్‌బెడ్‌రూమ్‌లు కేటాయించి క్యాంపులను తొలగించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజ రావు, అధ్యక్షుడు శివ శంకర్ ప్రధాన కార్యదర్శులు రవి, విజయ్ కుమార్, అక్బర్ బేగ్ కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు భీమయ్య గుమ్మ కొండ శంకరయ్య, సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఓయూ ఆధ్వర్యంలో:

ఓయూ ఔటా అధ్యక్షుడు ప్రొ. మనోహర్ ఆధ్వ ర్యంలో శనివారం ప్రొఫెసర్స్ ఘటన స్థలంలో పర్య టించారు. ఓయూ అధికారులు కబ్జాలు అడ్డుకున్న విద్యార్థులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని, యూనివర్సిటీ భూముల సంరక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గంగాధర్, ఉమేష్, శ్రీను నాయక్,లక్ష్మ రెడ్డి, రామకృష్ణ, సుమన్,సోమేశ్వర్ , పాల్గొన్నారు.

వీసీ, రిజిస్ట్రార్‌ల పర్యాటక

శనివారం ఉదయం భూకబ్జా దారుల అక్రమ నిర్మాణం వద్ద ఓయూ వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మి నారా యణ కలిసి పరిశీలించారు. పూర్తిస్థాయిలో వివరాలు తెలు సుకు న్నారు. ఓయూలో ఒక్క సెంటు భూమిని వదులమని ధీమా వ్యక్తం చేశారు.

750 డ్రోన్లతో అమరవీరుల సంస్మరణ దినోత్సవం



నవతెలంగాణ-బంజారాహిల్స్

అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఈ నెల 22 వ తేదీన 750 డ్రోన్లతో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ భవన్‌లో మంత్రి ఆధ్వ ర్యంలో హైదరాబాద్ నగర బీఆర్ఎస్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హెూం మంత్రి మహమూద్ అలీ, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, ఎమ్మెల్సీలు ప్రభాకర్‌రావు, ఎగ్గే మల్లేశం, బొగ్గారపు దయానంద్, శంబీపూర్ రాజు, ఎమ్మెల్యేలు మా గంటి గోపినాద్, దానం నాగేందర్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, వివేక్, సుభాష్ రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు, సుదీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కార్పొరేషన్ చైర్మెన్‌లు, వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, కార్పొరేటర్‌లు, మాజీ కార్పొరేటర్‌లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. ఉత్సవాల సందర్భంగా వివిధ శాఖలలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించే వి ధంగా ప్రతిరోజు ఒక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పార్టీ అభివృద్ధి కోసం శ్రమించిన వారిని, ఉద్యమకారులను ప్రభుత్వం ఎప్పుడు గౌరవిస్తుందన్నారు.

ప్రారంభానికి నోచుకోని తార్నాక ఫుట్ ఓవర్‌బ్రిడ్జి



నవతెలంగాణ-ఓయూ

తార్నాక"ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయి 7నెలలు కావస్తున్న ప్రారంభించకపోవడంలో అంత ర్యం ఏమిటి అని నిత్యం రద్దీ, ట్రాఫిక్‌తో స్కూల్ విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు తెలుపతున్నారు. ఎమ్మెల్యే తీరిక లేకపోతే మేమే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి శ్రీనివాస్ హెచ్చరించారు. తార్నాక లోని" ఫుట్‌ఓవర్ బ్రిడ్జి" ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎదుట శనివారం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. బ్రిడ్జి ప్రారంభించటంలో ఎమ్మె ల్యే పద్మారావు తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని ఆయన ఆరోపించారు. నిత్యం రద్దీ,ట్రాఫిక్‌తో ప్రజలు తీవ్రమైన ఇబ్బం దులకుగురవుతున్నా, ఏమాత్రం పట్టింపు లేకుండా తీవ్రమైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తార్నా క-లాలా పేట్ మార్గంలో ప్రయాణం చేసే ప్రజలు ఉద యం, సాయంత్రం ఉద్యోగులకు, స్కూళ్లకు వెళ్లే సమ యాలలో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైన ప్రజలను దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.ఈ ఆందోళన కార్యక్రమంలో సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొముర‌ెల్లి బాబు, తార్నాక డివిజన్ కార్యదర్శి షేక్ లతీఫ్, అడ్డగుట్ట డివిజన్ కార్యదర్శి పాకాల యాదగిరి, సిపిఐ నాయకులు జోగురాములు,కళ్యాణ్, కాసిం, శ్రీను, సందీప్, మహమ్మద్ రఫీ, మహేష్ భాస్కర్,శంకర్ పాల్గొన్నారు.

నాయికాభినయం పేరిట శిక్షణా తరగతులు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సుల్తాన్ బజార్ శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషా నిలయంలో యువ కళాకారుల కోసం 'నవ్య నాటకసమితి' రెండురోజుల పాటు 'నాయికా భినయం' పేరిట శిక్షణా తరగుతులు ప్రారంభించారు. ఈ శిక్షణా తరగుతులను ఉమ్మడి హైకోర్టు పూర్వ న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యానియంత్రణా మండలి అధ్యక్షుడు జస్టిస్ ఏ రామ లింగేశ్వరరావు జ్యోతి ప్రజల్వనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ భారతీయ సంస్కృతిని ప్రతిభింబించే శాస్త్రీయ సంగీతం, నృత్యం, లలిత కళలను పరిరక్షించి భావితరాలకు అందించాలని పిలుపు నిచ్చారు. తెలుగు వారి అపూరపమైన అభినయ విద్య లోని మెళుకువలను, సాంప్రదాయ శాస్త్రీయ నృత్యరీతుల్లోని జ్ఞానాన్ని యువకళాకారులకు అందించేలా ప్రముఖ నృత్యగురువు శ్రీకళాకృష్ణ నేతృత్వంలో ఈవర్కుషాప్‌ను రెండు రోజులు నిర్వహించడం అభినం దనీయమని అన్నారు.ఈ వర్క్ షాపులో నృత్యగురువులు కృష్ణను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఖజానా, లెక్కలశాఖ ఉపసంచాలకులు జీ. వసుంధర మాట్లాడుతూ యువ కళాకారులందరూ భవి ష్యత్‌లో పరిపూర్ణ కళాకారులుగా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. నృత్య గురువులు రేణుకా ప్రభాకర్, డా.ఇందిరాహేమ, వాణీ రమణ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. యువకళాకారిణి స్వాతికా పెన్న కార్యశాల వివరా లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవ్యనాటక సమితి వేమరాజు విజయ కుమార్, కోశాధికారిహరినాధ్ బాబు,వి.దుర్గారావు, పి.ఆర్.జె.బి.వి.శర్మ, కార్యక్రమాన్ని నిర్వహించారు.

నకిలి కేబుళ్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు..



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నకిలీ కేబుల్ వైరులు విక్రయి స్తున్న ఓ వ్యక్తిని సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి సుల్తాన్‌బజార్ పోలీసులకు అప్పగి ంచారు. పోలీసులు తెలిపిన వివరా ల ప్రకారం..కాచిగూడకు చెందిన ముకుల్ దుగ్గార్ (24) ఇతను సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జైన్ మార్కెట్లో శ్రీ బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ పేరిట వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. ఫినోలెక్స్ నకిలీ కేబుళ్లను విక్రయిస్తున్నారని విశ్వ సనీయ సమాచారం మేరకు సెంట్రల్ జోన్ టాస్కఫోర్స్ పోలీసులు, సుల్తాన్ బజార్ పోలీసులు అతని షాపుపై దాడిచేసి నకిలీ ఫినోలెక్స్ నకిలీ కేబుళ్లను స్వాధీ నం చేసుకున్నారు. ఢిల్లీకి చెందిన అనిల్ అనే వ్యక్తి ఈ నకిలీ కేబుళ్లను ఇతనికి అందజేస్తుండడంతో అక్రమంగా ఈ కేబుళ్లను ముకుల్ అనే వ్యక్తి విక్రయిస్తున్నాడని పోలీసులు తెలిపారు. అతని వద్ద 305 మీటర్ల 16 బ్యాగుల నకిఈ కేబుల్‌తో పాటు రూ.1.50 లక్షల విలువైన 100 మీటర్ల కేబుల్ వైర్లను స్వాధీనం చేసుకున్నారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కాపీరైట్ కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో దాదాపు 3వేల పై చిలుకు తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వం దేని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. శనివారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాంనగర్ డివిజన్ పరిధిలోని బాగ్ లింగంపల్లి లంబాడి తండాలో గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లా డుతూ స్వరాష్ట్ర సాధన తోపాటు గిరిజనులు ఆదివాసి బిడ్డల చిరకాల డిమాండ్ అయిన స్వయం పాల న స్వప్న సహకారం చేశారని తెలిపారు. ఊరికి దూరంగా ఉన్న తండాల్లో అద్భుత వికాసం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువజన విభాగం నగర నాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజెస్, ప్రధాన కార్యదర్శి మన్నే దామోదర్ రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్, గిరిజన సంఘం నాయకులు కళ్యాణ్ నాయక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి



-ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

మంచినీటి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు.శనివారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని పోచమ్మ బస్తీలో రూ.8 లక్షల 75 వేల వ్యయంతో నూతనంగా వేయనున్న మంచి నీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి. పద్మా వెంకట్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మంచి నీటి పైప్‌లైన్లు వేస్తూ, నీటి సమస్యలను తొలగిస్తున్నామని చెప్పారు. మంచి నీటి పైప్ లైన్ పనులు నిర్ణీత గడువు లోగా పూర్తీ చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్ర మోహన్, నాయకులు మోర శ్రీరా ములు ముదిరాజ్, కనివేట నర్సింగ్ రావు, రమేష్ నాయక్, కంచె మహేష్, రాగంపల్లి రాజు, వాటర్ వర్క్స్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గిరిజనులు పథకాలను ఉపయోగించుకోవాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గిరిజనులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారులు ఉషారాణి, నోడల్ ఆఫీసర్ భాస్కర్‌రెడ్డిలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనోత్సవాలు సందర్భంగా రవీందర్ నాయక్ నగర్ కాలనీలో బంజారాహిల్స్ కమిటీ హాల్ గిరిజనోత్సవాల సభ నిర్వహించారు. రవీంద్ర నా యక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు గిరిజనులకు అనేక విధాలుగా రూపొందించుకోవడం జరిగిందని, వాటిని పూర్తిస్థాయిలో గిరిజనులకు ఉప యోగ పడిందన్నారు. గిరిజనుల పథకాలు ఇంకా పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. స్థానిక నాయకులు గిరిజన సమస్యల పైన అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు గోపాల్, రకుమారెడ్డి, లాలూ నాయక్, ఎల్లమ్మ, వినోద్, వినోద్ సంక్షేమ హాస్టల్ హెడ్మాస్టర్ మాధురి, జ్యోతి, గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు తప్పనిసరి

నాయకులు ముఠా జై సింహ



నవతెలంగాణ-ముషీరాబాద్

18 ఏళ్ల నుండిన ప్రతి పౌరులు ఓటు హక్కును విధిగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ యువజన విభాగం నగర నాయకులు ముఠా జై సింహ సూచించారు. శనివారం ముషీరాబాద్ డివిజన్ పరిధిలోని వైయస్సార్ పార్క్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఓటర్ ఎన్రో ల్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఠా జై సింహ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైందని, యువతలో చైతన్యం పెరిగి ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే సమర్ధ వంతమైన నాయకత్వం ఎన్నికవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, పరుశరాములు, ప్రేమలత రెడ్డి, సుకన్య, ప్రమీల, అండాలు, వినోద్, నిరంజన్, భాను తదితరులు పాల్గొన్నారు.

'పుల్లూరి వెంకట నారాయణరావు మృతి న్యాయవాది రంగానికి తీరని లోటు'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

6 దశాబ్దాలుగా న్యాయవాదిగా సేవలు అందించి, ప్రజల చేత నజీర్ల నారాయణరావుగా పిలవ బడిన ప్రముఖ సీనియర్ న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధులు పుల్లూరి వెంకట నారాయణరావు మృతి న్యాయవాది రంగానికి తీరని లోటని ఆయన కుమారుడు, భారత లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు అన్నారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని లోక్‌దళ్‌పార్టీ రాష్ట్ర కార్యాలయంలో స్వర్గీయ పుల్లూరి వెంకట నారాయణరావు చిత్ర పటానికి బంధువులు, న్యాయవాదులు, పాత్రికేయులు, పార్టీ నేతలు కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట రాజేశ్వరరావు మాట్లాడుతూ..ప్రముఖ సీనియర్ న్యాయవాది తిరుమల్ రావు, చంద్రమ్మల కుమారుడు, స్వాతంత్ర్య సమరయోధులు పుల్లూరి వెంకట నారాయణరావు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొని, ఆరు దశాబ్దాలుగా న్యాయవాది రంగంలో సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుం బ సభ్యులు రాజేశ్వరరావు, వాసవి, సంకీర్త్, శ్రీనివాసరావు, పద్మ, సాయి శ్రవంత్, మంజుల, చంద్రశేఖర్ రావు, కోట్ల శ్రావ్యా నరేష్, సౌమిత్, న్యాయవాదులు నవీన్ రావు, వెంకటేశ్వర్ రావు, నరేందర్ రావు, రామ్మోహన్ రావు పాల్గొని, ఆయన మృతికి సానుభూతి, ప్రగాఢ సంతాపం తెలిపారు.

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శిల్పకళావేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందజేసిన అధికారులు సీసీపీ పీఎస్ సాయికుమార్, ఏఎంసీ జీవన్ కుమార్‌లకు, సిబ్బందికి పురపాలక, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రశంసా పత్రాలు ఈ సందర్భంగా వారికి అందజేశారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో





మణిపూర్ హింసకాండను వెంటనే ఆపేయాలి



బాధితులకు తక్షణమే న్యాయం చేయాలి

హైదరాబాద్ యునా లెవెల్ ఫోరం డిమాండ్

నవతెలంగాణ-అడిక్‌మెట్

మణిపూర్ హింసకాండను వెంటనే ఆపివేసి బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని హైద రాబాద్ యునా లెవెల్ ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మణిపూర్ హింసకాండలో గిరిజన బాధితులకు సంఘీభావంగా ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో హైదరాబాద్ యునా లెవెల్స్ పురం అధ్యక్షులు నోబెల్ సింగ్‌సన్, కో-ఆర్డినేటర్ ఫెన్సెస్ హావుకిర్, ప్రొఫెసర్ ఖమ్‌ఖాన్‌సన్, లంఖన్ పియాంగ్ హాజరై మాట్లాడుతూ మణిపూర్‌లో ఎక్కువ భాగాన్ని హత్యా క్షేత్రాలుగా మార్చిన హింస ఒక నెల కంటే ఎక్కువ కాలం గడిచినా మూసివేత సంకేతాలను చూపడం లేదన్నారు. ఈ హింసకాండవలన ఎంతోమంది గిరిజన మహిళలు చిన్నారులు ఆడపిల్లలు ఆగాయిత్యాలకు హత్యలకు గురయ్యారన్నారు. చాలామంది గాయాలు పాయలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో హైదరాబాద్ యునా లెవెల్ ఫోరం నాయకులు పాల్గొన్నారు

హరగోపాల్‌పై ఉపా, రాజద్రోహం కేసులను ఎత్తేయాలి

-సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్

-ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద నిరసన



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులపై పెట్టిన ఉపా, రాజ ద్రోహం కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద నిరసన తెలిపారు. సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య, బీవీ చలపతిరావు మాట్లాడుతూ రాజద్రోహం, ఉపా చట్టాలను నేటికీ కొనసాగించడం సిగ్గు చేటు అన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ హకుల ఉద్యమంలో పని చేస్తున్నారనీ, ప్రజల వైపు ఉండి మాట్లాడటం, ప్రశ్నించడం తట్టుకోలేక రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తప్పుడు కేసులను బనాయిం చిందన్నారు. హరగోపాల్‌పై పెట్టిన కేసుతో రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ చర్యలు పరాకాష్టకు చేరాయన్నారు. ప్రజా ఉద్యమాల్లో పౌర ప్రజాస్వామ్యపు హక్కుల కోసం పని చేస్తున్న 152 మందిని ఈ కేసులో ఇరికించడం శోచనీయమన్నారు.అక్రమ అరెస్టులు, జైళ్లతో ప్రజా ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం నియంత్రించలేదన్నారు.అంతకంత ఉద్యమాలు ఉవ్వెత్తున లేస్తాయన్నారు. వెంటనే ఈ కేసును ఎత్తివేయాలనీ, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బి.ప్రదీప్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఐఎఫ్‌టీయూ నాయకులు టి.శ్రీనివాస్, ఆర్.జనార్దన్, గంట నాగయ్య, గీత, సారంగపాణి, ఐ.కృష్ణ, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో 'ఉపా' లాంటి చట్టాలకు తావు లేదు

- ప్రొఫెసర్ హరగోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉపా లాం టి చట్టాలు ఉండాల్సినవి కావని, ఉపా చట్టం రద్దయ్యే వరకూ ఉద్యమిస్తామని నిర్బంద వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొఫె సర్ హరగోపాల్ అన్నారు. ఉప చట్టం రద్దు చేయాలని, ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నిర్బంధ వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వేదిక కోకన్వీనర్ ప్రొ. అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హరగోపాల్ మాట్లా డుతూ ప్రజాస్వా మిక, మానవీయ విలువలను తెలంగాణలో కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాడ్వాయి కేసులో 152 మందిపై ఉప చట్టం కింద అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని ఆయన తీ వ్రంగా ఖండించారు. ఉద్యమకా రుల పై గత ప్రభు త్వాలు ప్రవర్తించి నట్టు గానే తెలంగాణ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోందని విమర్శించారు. పౌర హక్కుల సంఘం నాయకులు రవి చంద్ర మాట్లా డుతూ ఉప చట్టం రాజ్యాంగ మౌలిక సూత్రా లకు విరుద్ధంగా ఉందనే విషయాన్ని కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలన్నారు. విమలక్క మాట్లా డు తూ తెలంగాణలో ఉప చట్టాన్ని అమలు చేయబోమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. సమావేశంలో పీవోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి. సంధ్య, ప్రొఫెసర్ పద్మజాషా, రాఘు వాచారి, పిడిఎం రాజు, బల్ల రవీందర్, పికేఎం జాన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అంతా ఒక్కటే

సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ కార్యదర్శి ఎం.డీ. అబ్బాస్



నవతెలంగాణ-ధూల్‌పేట్

బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందేనని సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ కార్యదర్శి ఎం.డి.అబ్బాస్ అన్నారు. సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా పార్టీ కార్యకర్తల రెండు రోజుల రాజకీయ శిక్షణా తరగతులు ఐఎస్. సదన్, సంతోష్ నగర్‌లోని ఆలంఖుంద్మీరి భవన్‌లో పారంభమయ్యాయి. ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఈ పార్టీలు ప్రజా సమస్యలను పక్కన పెట్టి తమ తమ ఓటమి గెలుపులను బేరీజు చేసుకుంటున్నాయని విమర్శించారు. నిరుద్యోగం, అధిక ధరలు, పోడుభూముల సమస్య, పంటలు నష్టపోయిన రైతుల సమస్యలు, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు కట్టలేని విద్యార్థుల వెతలు రాష్ట్రాన్ని కురుపిస్తుంటే వచ్చే ఎన్నికల్లో నువ్వా? నేనా అనే పద్ధతుల్లో కాలుదువ్వుతున్నాయని ఎద్దేవా చేశారు. పాలక పార్టీలు కార్మిక వర్గ ప్రజల సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్‌గా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మీన వ్యవహరించగా జి. విఠల్, ఎల్. కోటయ్య, పి.నాగేశ్వర్, మహేష్ దుర్గేలు తరగతులను బోధిస్తున్నారు. జిల్లా నాయకులు ఎం.బాలు, ఎం.శ్రావణ్ కుమార్, జి.కిషన్, ఎం.లక్ష్మమ్మ, ఎ.క్రిష్ణ, జంగయ్య, శశికళ, రాంకుమార్, శ్రీనులతోపాటు 70మంది కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

వేణుగోపాల్‌రావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్

నవతెలంగాణ-శామీర్‌పేట



మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూము వేణుగోపాలరావు వాళ్ళ మాతృమూర్తి తూము రాధాభాయి ఇటీవల మృతి చెందారు. సమాచారం అందుకున్న మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్ శనివారం ఎంసీపల్లిలోని వేణుగోపాల్ రావు స్వగృహానికి తరలివచ్చి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిరజ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోనె మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు రాజేంద్ర ప్రసాద్ గౌడ్, జర్రిపోతుల నర్సింలు, బండి జగన్నాథం, బస్వా రెడ్డి, హీరాలాల్ పాల్గొన్నారు.

"స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరి స్కూల్"లో ఫాదర్స్ డే సెలబ్రేషన్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



సూరారం 129 డివిజన్ పరిధిలోని విశ్వకర్మ కాలనీలో నూతనంగా ప్రారంభించిన " స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరి స్కూల్ " లో ప్రాథమిక విభాగం జూన్ 17, 2023న ఫాదర్స్ డే ని చాలా సరదాగా జరుపుకుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఫాదర్స్ డే జరుపుకున్నారు. ఇది విద్యా సంవత్సరంలో మొదటి కార్యక్రమం మాత్రమే కాదు, తండ్రులను గౌరవించే వేడుక అన్నారు. పిల్లలు తమ తండ్రుల కోసం అందమైన పాటలతో డాన్స్ చేశారు. తర్వాత తండ్రులు, పిల్లలు వారి ఇష్టమైన వేషధారణలతో చూపరులను ఎంతో ఆకర్షించాయి. పిల్లలకు ప్రధానోపాధ్యాయులు డి. అరుణ బహుమతులు ప్రధానం చేశారు. పిల్లల జీవితంలో తండ్రి పాత్ర ఎంత ముఖ్యమైనదో వివరించి, పోటీల్లో చురుకుగా పాల్గొన్నందుకు తండ్రులను అభినందించారు.

తండాలను గ్రామ పంచాయితీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే

- మంత్రి చామకూర మల్లారెడ్డి
- హెూమంలో నెయ్యి పోస్తుండగా పెద్ద ఎత్తున చెలరేగిన మంటలు
- ఎంపీటీసీ భర్త రవికి త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



నవతెలంగాణ-మేడ్చల్

తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కి దక్కుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ మండల పరిధిలోని సైదోని గడ్డతండాలో రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవల్లో భాగంగా గిరిజన దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి,జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోగ్ బండర్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ గిరిజన సంక్షేమానికి పెద్ద పీట వేశారని అన్నారు. రాష్ట్రంలో శతాబ్దంలో జరగని అభివృద్ధి దశాబ్దంలో జరిగిందని తెలిపారు. దశాబ్దాలుగా అణచివేతకు, వెనుకబాటుకు గురైన గిరిజనులు ఆత్మ గౌరవంతో బతికేలా చేసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. పోడు భూములకు పట్టాలు, తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం, రోడ్లనిర్మాణం, గ్రామపంచాయతీ భవనాలు, గిరిజన రిజర్వేషన్ 10శాతం పెంచి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపారని చెప్పారు. గిరిజనులు వృద్ధిలోకి వచ్చే విధంగా గిరిజన విద్యాలయాలను ఏర్పాటు చేసి నాణ్యమైన భోజన సౌకర్యాలతో పాటు ఆంగ్ల మాధ్యమంలో విద్యను అందిస్తున్నారని తెలియజేశారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ కు నిర్వహించిన భోగ్ బండర్ పూజా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన హెూమంలో ఎంపీటీసీ భర్త రవి మంత్రి మల్లారెడ్డితో కలిసి నెయ్యి పోస్తుండగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన రవి వెంటనే పక్కకు జరగడంతో పెను ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ శరత్ చంద్ర రెడ్డి, రైతు జిల్లా అధ్యక్షుడు నందరెడ్డి, డీసీఎంస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, సర్పంచ్ సుజాత కిషన్ నాయక్, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, జడ్పీటీసీలు శైలజవిజయా నందారెడ్డి, అనిత, జెడ్పీసీఈవో దేవ సహాయం, ఆర్డీవో రవి, డిపివో రాజ మల్లారెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించేందుకు కృషి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, కూకటపల్లిలోని ఎస్‌కేఎస్ఆర్ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉత్సవాల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లోను తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడమే కాకుండా అన్ని కులాలు, మతాల వారికి ప్రాధాన్యతనిస్తు వారి సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకువచ్చి వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నారు. అలాగే సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బడుగు బలహీన వర్గాల కోసం సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారని. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్లో సేవాలాల్ నగర్ వాసులకు తాను అండగా ఉంటానని అన్నారు. సేవాలాల్ నగర్ లో గత ప్రభుత్వ హయాంలో లేని మౌలిక సదుపాయాలు నేడు కల్పించామని. వారికి రోడ్లు, డ్రైనేజ్ మంచినీరు వంటివి 24 గంటలు అందించి వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటున్నామని గుర్తు చేశారు.

చేతిరాత భవిష్యత్తుకు బాట

- టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ కోటిరెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో శనివారం బచ్‌పన్ ప్లే స్కూల్ టీచర్స్‌కి హ్యాండ్ రైటింగ్ శిక్షణ తరగతులు నిర్వహించారు. హ్యాండ్ రైటింగ్ శిక్షకు లు లక్కీస్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ శ్రీమతి దేవి ఎంఏ, బీఈడీ (గ్రాఫాలజిస్ట్ - కలకత్తా) ఉదయం 10-3 గం॥ వరకు "హ్యాండ్ రైటింగ్ ట్రైనింగ్ ప్రోగ్రాం" ద్వారా విద్యార్థులలో ఆకర్షణీయంగా తప్పులు లేకుండా కుదిరించి వ్రాయడం ద్వారా వ్రాత నైపుణ్యాన్ని ఎలా పెంపొందించాలో టీచర్స్ అందరికీ నేర్పించారు. విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించాలి అంటే తరగతి గదిలో నోట్స్ చక్కగా కుదిరించి అందంగా రాయాలి. టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ కోటిరెడ్డి మాట్లాడుతూ శ్రీమతి దేవి ఇచ్చిన హ్యాండ్ రైటింగ్ శిక్షణ తరగతుల ద్వారా టీచర్స్ నేర్చుకుని విద్యార్థిని విద్యార్థు లను నోట్స్, పరీక్షలు కుదిరించి రాసే విధంగా ఉత్తమంగా తీర్చిదిద్దాలని కోరారు. చక్కటి రాత నైపుణ్య విధానాలను శిక్షణ ద్వారా తెలియజేసిన శ్రీమతి దేవిని అభినందించారు.

జర్నలిస్టుల కుటుంబాలకు 50 శాతం రాయితీతో వైద్యం



నవతెలంగాణ-కూకట్‌పల్లి / కేపీహెచ్‌బీ

జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు 50 శాతం రాయితీతో వైద్య సదుపాయం అందించేందుకు కూకట్‌పల్లి రాందేవ్ రావు ఆసుపత్రి నిర్వాహకులు సానుకూలంగా స్పందించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఆస్పత్రి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కల్నాల్ కమలాకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న జర్న లిస్టుల కుటుంబాలకు ఆరోగ్యపరమైన రక్షణ కల్పించాలని రాందేవ్ ఆస్పత్రి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కల్నాల్ కమలాకర్‌ను, అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ యోబులను కోరారు. సమాజానికి సేవ చేయడంలో జర్నలిస్టులు తమ ఆరోగ్యాలను సైతం పణ్ణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారు. ఆస్పత్రిలో ఓపి విభాగంతో పాటు, ల్యాబ్, ఇన్ పేషంట్, శస్త్ర చికిత్సలకు 50 శాతం రాయితీ కల్పించాలని కోరారు. హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కల్నాల్ కమలాకర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు తప్పకుండా రాయితీతో కూడిన వైద్య సదుపాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు సదుపాయాలను ఆస్పత్రిలో రాయితీతో కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాందేవ్ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులో ఉంచామని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానున్నామని పేర్కొన్నారు. కూకట్‌పల్లి, కెపిహెచ్‌బీ, బాలానగర్, ఎల్లమ్మబండ, జగద్గిరిగుట్ట, గాజులరామారం ప్రాంతాలకు చెందిన సామాన్యులకు ఆస్పత్రిలో మెరుగైన చికిత్సలను అందిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ యోబు మాట్లాడుతూ ఓపితోపాటు, ల్యాబ్, ఇన్ పేషంట్, శస్త్ర చికిత్సలకు రాయితీలు వర్తించేలా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కుటుంబ సభ్యులకు సంబంధించిన అందరి వివరాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డులు, దరఖాస్తులు అందించాలని సూచించారు. వీటిని పరిశీలించి జర్నలిస్టు కుటుంబ సభ్యులకు రాయితీ కార్డులను అందజేస్తామని తెలిపారు. 400 మంది విలేకరుల వరకు రాయితీ కార్డులను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరీం, వర్కింగ్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గంగరాజు, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్, కోశాధికారి శేషారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు శ్రీధర్, నాగరాజు,రామారావు, నవీన్, చంద్ర, రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, కూకట్‌పల్లి సిఐ. సురేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం, శనివారం మధ్యాహ్నం 1.30 ని॥ సమయంలో, నెల్లూరు జిల్లా గంగపట్నంకు చెందిన, కొండూరు జనార్దన్ రెడ్డి (47) అనే వ్యక్తి,కెపిహెచ్‌బీ మెట్రో స్టేషన్, మెట్రో పిల్లర్ నంబర్ 744 వద్ద రోడ్డు దాటుతుండగా, గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి, మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించిన కూకట్‌పల్లి పోలీసులు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

సీఐగా పదోన్నతి పొందిన సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ

నవతెలంగాణ- మేడ్చల్



మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ శుక్రవారం సీఐగా పదోన్నతి పొందారు. 2007 బ్యాచ్‌కు చెందిన ఆయన గతంలో కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఇంకా ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదని త్వరలోనే పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. సీఐగా ప దోన్నతి పొందిన సత్యనారాయణకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

మ్యాన్ హెూల్‌లో పేరుకుపోయిన చెత్త,చెదారంను తొలగించాలి

- హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



మ్యాన్ హెూల్‌లో పేరుకుపోయిన చెత్త, చెదారంను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్‌లో తలెత్తిన డ్రైనేజి సమస్యను జీహెచ్ఎంసీ అధికారులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న డ్రైనేజి సమస్యను పరిష్కరించడానికి బకెట్ క్లీనింగ్ చేపట్టా లన్నారు. మ్యాన్ హెూల్ నుండి ప్రతి మ్యాన్ హెూల్ వరకు బకెట్ క్లీనింగ్ ద్వారా మ్యాన్ హెూల్‌లో పేరుకుపోయిన పూడికను తీయాలన్నారు. డ్రైనేజి నీరు ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రతి మ్యాన్ హెూల్ వద్ద పూడిక తీత తీయాలన్నారు. ఎక్కడ డ్రైనేజి సమస్యాత్మక ప్రాంతంగా నిత్యం పొంగే ప్రదేశాలలో, కాలనీలలో ప్రథమ ప్రాధాన్య తగా బకెట్ క్లీనింగ్ పెట్టి సమస్యను పరిష్కరిం చాలని, ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కారం చేయాల న్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని జలమం డలి అధికారులను ఆదేశించారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా నాదృష్టికి గాని కార్పొరేటర్ కార్యాలయం దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తా నన్నారు. డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. జలమండలి మేనే జర్ ప్రశాం తి, వర్క్ ఇన్స్పె క్టర్ మహాదేవ్, హైదర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్య క్షులు పోతుల రాజేందర్, కాలనీ వాసులు శ్రీనివాసన్, కమలాకర్, సత్యనారాయణ, రమేష్, మూర్తి పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

- వినతి పత్రం అందజేసిన స్థానికులు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ సర్కిల్, రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గాంధీ నగర్ మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు పై నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్ కోరారు. ఈ మేరకు శనివారం గాంధీ నగర్‌లోని డివిజన్ వార్డు అడ్మినిస్ట్రేషన్ అధికారి ఉదయ్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్‌ను వార్డు కార్యాలయం కోసం ఉపయోగి స్తున్న కారణంగా బస్తీ సమస్యల పరిష్కరించుకోవడంతో పాటు ఇతరత్రా అవసరాలకు ప్రజా ఉపయోగకర కార్యక్ర మాలకు ఉపయోగపడే విధంగా కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్, ఐటి శాఖా మంత్రి కేటీఆర్ శుక్రవారం నగరంలోని వార్డు ఆఫీసు ప్రారంభోత్స వ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎక్కడయితే కమ్యూనిటీ హాల్‌లను వార్డు కార్యాలయాలుగా ఉపయోగిస్తున్నమో, అక్కడ పై అంతస్తు నిర్మాణం తక్షణమే చెపట్టాలని అధికారు లకు గుర్తు చేశారు. అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఉదయ్ మాట్లా డుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి వీలైనంత త్వరగా కమిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా కృషి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు తిమ్మయ్య, జగన్, రామ్ చందర్,సందీప్, సాయి, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు బుక్కులు పంపిణీ

నవతెలంగాణ-శామీర్‌పేట



శ్రద్ధగా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విద్యార్థు లకు సూచించారు. మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానో పాధ్యాయులు బి.రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ సీని యర్ నాయకుడు గొనె మహేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హాజరై విద్యార్థులకు నోటు బుక్కులు పంపిణీ, స్కూలుకు సీలింగ్ ఫ్యానులు, అందజేశారు. రూ.16 వేల విలువ గల 400 నోటు పుస్తకాలను గోనే మహెందర్ రెడ్డి ,18 వేల విలువగల మైక్ సెట్ నీరజ్ గౌడ్, తోటకూర జంగయ్య యాదవ్ రూ.20 వేల విలువగల 10 సీలింగ్ ఫ్యాన్లు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ తోటకూర జంగయ్య యాదవ్‌లు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపల్లి మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గొనె హనుమంత్ రెడ్డి, ఎంసీ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, బండి జగన్నాథం, రవీందర్ రెడ్డి, విశ్వేశ గుప్తా, జెర్రిపోతుల నర్సింలు, మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు అందజేత

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ ఉద్యోగులకు జోనల్ కమిష నర్ మమత చేతుల మీదుగా శనివారం హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భ ంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఉద్యోగులకు హెల్త్ కార్డులను ఆస్పత్రి యందు చికిత్స చేయించుకునేందుకు ఉపయోగించుకోవాలన్నారు. ఈ హెల్త్ కార్డు రూ.3 లక్షల వరకు ఇన్సైన్స్ ద్వారా ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీసీలు మంగతాయారు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మేడ్చల్



బీఆర్ఎస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం బోయిన్ పల్లిలోని మల్లారెడ్డి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ అర్చన సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో గజమాలను క్రేన్ సహాయంతో బ్యాండ్ చప్పుడ్లతో ఊరేగింపుగా తీసుకొచ్చి రాజశేఖర్ రెడ్డి మెడలో వేశారు. అనంతరం శాలువా కప్పి 54కేజీ ల కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సందీప్ గౌడ్ మాట్లాడుతూ ప్రతినిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా మర్రి రాజశేఖర్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి అమ్మగారి శైలజా విజయనందారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్,మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్,కౌన్సిలర్లు, కోఆప్షన్,బీఆర్ఎస్ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ
మనుషు తెలుగు దినపత్రిక
www.navatelangana.com
విద్యారంగం
ప్రత్యేకం
హైదరాబాద్ | ఆదివారం | 18 జూన్, 2023



ఎడ్యుకేషన్ హబ్‌గా హైదరాబాద్



- ఇతర రాష్ట్రాలు, విదేశీ విద్యార్థుల చూపు నగరం వైపు
- డిగ్రీతోపాటు ఉన్నత విద్యపై గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఆసక్తి

నవతెలంగాణ-అంబర్‌పేట

హైదరాబాద్ ఎడ్యుకేషన్ హబ్‌గా మారిపోయింది. గతంలో ఉన్నత విద్యను అభ్యసించే వారిలో నగరానికి చెందిన వారే అధికంగా ఉండేవారు. కానీ ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి హైదరాబాద్‌కు వస్తుడంతో విద్యార్థులతో కళాశాలలు, యూనివర్సిటీలు కలకలాడుతున్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులతోపాటు వివిధ దేశాలకు చెందిన వారు కూడా హైదరాబాదులో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆసక్తి చూపుతున్నారు. 14 ప్రభుత్వ, 12 ప్రయివేట యూనివర్సిటీలు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడంతో ఆయా యూనివర్సిటీల్లో ఉన్నత విద్యా కోర్సులు అన్ని వర్గాల విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. కొత్తగా నాలుగేండ్ల డిగ్రీ కోర్స్‌తో పాటు బీబీఏ, బీఎస్సీ, బీకాం, బీఎస్సీ, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ,, ఎంటెక్, బీటెక్, ఎం-ఫార్మసీ, బీ-ఫార్మసీ, పాలిటెక్నిక్ తదితర కోర్సులు అభ్యసించడానికి విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. చాలామంది విద్యార్థులు బీబీఏ పూర్తి చేసి ఆ తర్వాత లా సెట్ వైపు చూస్తున్నారు. న్యాయవాద కోర్సులను పూర్తిచేసి చాలామంది అడ్వకేట్‌గా వత్తిని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఎంసీఏ కంటే ఎంబీఏ వట్ల ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా మేనేజ్మెంట్ కోర్సులకు అధిక డిమాండ్ ఉండటంతో ఉపాధి అవకాశాలు కూడా మెరుగ్గా ఉన్నాయి. అవకాశాలు విశ్వవ్యాప్తంగా ఉండటంతో చాలామంది విద్యార్థులు ఎంబీఏ చదవడానికి ఇష్టపడుతునంతో ఆ కోర్స్‌కి అన్ని కళాశాలల్లో డిమాండ్ పెరిగింది. పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారు బీటెక్ వైపు ఆకర్షితులైతున్నారు.

గతంలో పాలిటెక్నిక్ చేసిన తర్వాత వివిధ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారింది. పాలిటెక్నిక్ పూర్తి చేసిన తర్వాత బీటెక్ కోర్సుల వైపు వెళ్తున్నారు. చాలా మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పూర్తి చేసి ఉద్యోగాల కోసం విదేశాల కోసం వెళ్తున్నారు. తల్లిదండ్రుల ఆసక్తి మేరకు విద్యార్థులు ఇంటర్‌లో బైపీసీ కోర్సు తీసుకుని నీటికి ప్రిపేర్ అవుతున్నారు. రాష్ట్రంలో 12 మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా అనుమతించడంతో మెడికల్ విద్య వైపు కూడా విద్యార్థులు బాగా ఆకర్షితులవుతున్నారు. మెడికల్ విద్యను అభ్యసించడానికి బాలికలు బాగా ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వాస్పత్రుల్లో డాక్టర్ల పోస్టులను పెద్ద మొత్తంలో భర్తీ చేస్తుండటంతో విద్యార్థులు కూడా వైద్య రంగంలో స్థిరపడడానికి వైద్య విద్యని ఎంచుకుంటున్నారు. కార్పొరేట్‌తో పాటు నగరంలో ప్రభుత్వ పాఠశాలలు కూడా



కార్పొరేట్‌కు దీటుగా అభివఅద్ధి చెందుతున్నాయి. అభివృద్ధి చేస్తున్న విద్యా హబ్ దేశానికే తలమానికంగా నిలవబోతుంది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో దేశంలోనే హైదరబాద్ ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రపంచశ్రేణి ప్రమాణాలతో ఇక్కడ చదువుకునే విద్యార్థులకు, బోధకులకు ఆహ్లాదంతోపాటు మంచి వాతావరణం ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణాలను చేపట్టారు. కళాశాలల్లో డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ పరికరాలు, లైబ్రరీలు, భోజనం వసతి కల్పిస్తూ కొత్తగా గురుకుల పాఠశాలతోపాటు ఉన్న స్కూళ్లలో కార్పొరేట్ తరహాలో మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నారు. అన్ని తరగతుల వారు ఉపయోగించుకునే విధంగా ఉన్నతస్థాయి ప్రమాణాలతో సైన్స్ ల్యాబులను రూపొందించారు. ఉత్తమ బోధన తోపాటు పోటీ పరీక్షలకు కోచింగ్ సెంటర్లు కూడా ఉన్నాయి. నల్లకుంట, అశోక్ నగర్, దిల్‌సుఖ్‌నగర్, అమీర్‌పేట, ఎస్ఆర్ నగర్, కూకట్‌పల్లి ప్రాంతాలతో నగరం ఎడ్యుకేషన్ హబ్‌గా నిలిచిపోతుంది.






















Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

మా వూరి రచ్చబండ నయం



మీ కన్నా
మా ఊరి రచ్చబండ నయం
ఏ చిన్న తగాదా వచ్చినా
పెద్దదిక్కులా తీర్పునిస్తది
పరువు
బజారు దాకా ఎక్కనీయదు
వూరు బొడ్రాయి సాక్షిగా

పొరుగూరికి పొక్కనీయకనే
మర్యాదని నిలబెడతది

న్యాయంచెప్పటానికి
మీలాగా మీనమీషాలు లెక్కపెట్టదు
ఆలుమగల కొట్లాటైనా
అన్నాదమ్ముల ఆస్తి గొడవలైనా
కన్నోళ్లకింత గంజినీళ్ళు పోయని
కొడుకుల నిర్వాకాలైనా

ఆ వూరి గడపలోనే ఎండగడతది

రంగువల్లులున్న గుమ్మాలవైపు
కన్నెత్తి చూసే పోకిరీ వెదవల
ఒంటినిండా సున్నపుబొట్లతో
అరగుండుగీసి వూరేగిస్తది

మన బిడ్డల మాన ప్రాణాలను
కిలోల కొద్దీ లెక్కగట్టిన
మానవ మృగాన్ని

పార్లమెంట్ హాలు దాకా రానీయదు
పొలిమేర దాటకుండానే పాతరేస్తది

దేశ కీర్తి పతాకాన్ని ఎగరేసిన
అత్మాభిమాన ప్రతీకలని అవమానిస్తూ
ఢిల్లీ నడి వీధుల్లో 'మహా పంచాయతీ'
పెట్టేదాకా రానీయదు

చిర్రా చిటికెన పుల్లా సిద్ధం చేసి
"చాకిరేవుకు" చాటింపు వేయమంటది

మీ ముదనష్టపు పాలన కన్నా
మావూరి రచ్చబండ తీర్పే నయం

నిజాన్ని మాట్లాడటానికి
నీళ్ల నమలదు
నీతిమాటల సాటున గోతులూ
తీయదు.!

- ఆది ఆంధ్ర తిప్పేస్వామి,
7780263877



అడవికి అక్షరాలు నేర్పుతున్న యువకులు

అదొక అడవి. మధ్యలో చిన్న చిన్న గూడేలు. ఒక తొవ్వ ఉండదు.. తోడు ఉండదు. యేండ్ల తరబడి అవే కష్టాలు.. అవే వెతలు. చిరిగిపోయిన బట్టలు.. చింపిరి జుట్లు.. ఆ చిన్నారి పిల్లలకు గుడుంబా తాగించి పనులకు పోయే పెద్దలు.. చదువంటే ఏమిటో కూడా తెలియదు. అలాంటి అడవి బిడ్డల జీవితాల్లో అక్షర కాంతులు నింపుతున్నారు కొందరు యువకులు. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ఓ తొమ్మిది గ్రామాలను నేడు ప్రపంచం గమనిస్తున్నది. ఏండ్ల తరబడి చదువుకు దూరంగా ఉన్న ఆ పల్లెలు ఇప్పుడు విద్యా పరిమళాలు వెదజల్లుతున్నాయి. చదువంటే అవగాహన కల్పిస్తూ ఇప్పపూల వనాలను విద్యా వనాలుగా మారుస్తున్నారు ఈ యువకులు.

ములుగు జిల్లాలోని అడవుల్లో ఒక చిన్న గ్రామం నీలంతోగు. పిల్లా జెల్లా కలిసి ఊళ్లో 150 మంది దాకా ఉంటారు. ఊరికి ఇప్పటి వరకు కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేదు. సన్నటి పిల్లదారి గుండా నడుస్తూ వెళ్లాలి. గంట సేపు వర్షం కురిస్తే చాలు వాగు పొంగుతుంది. నడుములోతు నీటిలో నడుస్తూ వాగు దాటాలి. సరుకులు కొనాలన్నా, చదువుకోవాలన్నా ఆ ఊరు దాటాల్సిందే. ఊరు దాటాలంటే వాగు దాటాలి. అందుకే వాళ్ల కష్టాలు తీరాలని, తరువాతి తరమైనా మారాలనే తపనతో అక్కడ 'భీమ్ హ్యాపీనెస్ సెంటర్' పేరుతో ఒక బడి మొదలుపెట్టాడు ఇస్రం సంతోష్. ఉస్మానియా యూనివర్సిటీలో లా పూర్తి చేసి, ప్రస్తుతం జర్నలిజంలో పిజి చూస్తున్నాడు. సొంతూరు ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్. టైం దొరికినప్పుడల్లా గిరిజనులు ఉండే ప్రాంతాలకు వెళ్లి, వాళ్ల జీవన విధానంపై అధ్యయనం చేశాడు. ఫొటోలు తీయడం అతని హాబీ. అందుకు తన చుట్టూ ఉన్న ఈ ప్రాంతాలన్ని తిరిగేవాడు. వేరు వేరు ప్రాంతాల్లోని గిరిజన పిల్లల వేష, భాషలో మార్పులు కనిపించాయి. కొన్ని ప్రాంతాల్లో పిల్లలు చాలా వెనుకబడినట్టు అనిపించింది. దానికి కారణం.. చదువు లేకపోవడమే అని అర్థమైంది. ఈ పిల్లలకు చదువు అందేలా తనవంతుగా ఏదైనా చేయాలని నిశ్చయించుకున్నాడు సంతోష్.

2000 సం.లో వరదలు

2000సం.లో వచ్చిన వరదలు వారి బతుకులను చిందరవందర చేశాయి. ఆ సమయంలో మా ఊళ్లన్ని కొట్టుకుపోయి కట్టుబట్టలతో మిగిలారు. దీంతో అందరూ అడవిలో చెట్లు కొట్టుకొని ఆ అడవిలోనే ఇండ్లు కట్టుకున్నారు. అప్పటి నుంచి అదే వారి నివాసమైంది. అలా అడవుల్లోనే చిన్న చిన్న పల్లెలు వెలిశాయి. అలా ఊరికి దూరమై అడవికి దగ్గరైన వాళ్ల జీవితాలు ఏండ్లు గడుస్తున్నా ఏలాంటి పురోగతి లేదు. ప్రభుత్వాలు మారుతున్నాయే కానీ, వీరి గురించి పట్టించుకున్న వాళ్లే లేరు. చిన్నప్పటి నుంచే గిరిజనుల జీవితాలను అధ్యయనం చేయాలన్న ఆసక్తితో సంతోష్ కెమెరా పట్టుకొని గిరిజన ప్రాంతాలన్నీ తిరిగాడు. ముఖ్యంగా ములుగు జిల్లాలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని గ్రహించాడు. వారి జీవితాలను మార్చాలని నిర్ణయించుకున్నాడు. అందుకు చదువే మార్గమని గుర్తించి అడుగులు ముందుకు వేశాడు. తన తోపాటు మరో మూడు జతల కాళ్లు అటువైపు నడిచాయి.



నీలంతోగుతో మొదలు..

కరోనా విజృంభిస్తున్న సమయంలో ఎలాంటి ముందుచూపు లేకుండా కేంద్ర ప్రభుత్వం లాక్‌డౌన్ విధించడంతో రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలు రోడ్డున పడ్డాయి. బడులు మూతపడ్డాయి. దీంతో యూనివర్సిటీ నుంచి ఇంటికెళ్లాడు సంతోష్. లాక్‌డౌన్.. గిరిజన కుటుంబాలపై చాలా ప్రభావం చూపించింది. చాలామంది ఇబ్బంది పడ్డారు. ఇంటి వద్ద ఖాళీగా ఉండటం ఇష్టంలేని సంతోష్ .. ఈ సమయాన్ని తన లక్ష్యసాధనకు ఉపయోగించుకోవాలనుకున్నాడు. అనుకున్నదే తడవుగా కరోనాను కూడా లెక్క చేయకుండా (జాగ్రత్తలు పాటిస్తూనే) తన చుట్టుపక్కల గిరిజన గూడెలు తిరిగాడు.

అందులో భాగంగానే నీలంతోగుకు వెళ్లాడు. అక్కడి పరిస్థితులు చూసి కడుపుతర్కుపోయింది. అక్కడ కొంతమంది పిల్లలు ఆడుకుంటున్నారు. వాళ్లంతా చాలా బలహీనంగా ఉన్నారు. ఒక అబ్బాయికైతే కాళ్లు, చేతులు సన్నగా ఉండి, పొట్ట మాత్రం పెద్దగా ఉంది. దానికి సరైన తిండి లేకపోవడం ఒక కారణం అయితే.. ఆ పిల్లలకు ప్రతి రోజూ పనికి పోయే తల్లిదండ్రులే పిల్లలకు గుడుంబా తాపి పనికి పోతారని తెలుసుకొని చలించిపోయాడు. అక్కడ పిల్లలంతా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అక్కడి ప్రజలు చాలా వెనుకబడిపోయారు. ఇప్పటికీ ఆ ఊళ్లో పదో తరగతి వరకు చదివినవాళ్లు ఒక్కరు కూడా లేరు. ఊళ్లో స్కూల్ లేదు. పిల్లలకు చదువు లేదు. అందుకే తను అక్కడి పిల్లలకు చదువు చెప్పాలని ఫిక్స్ అయ్యాడు. కానీ, అంతకంటే ముందు పిల్లలకు దగ్గర కావాడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాడు. అదే ఊళ్లో 7వ తరగతి వరకు చదువుకున్న పరమేశ్ సాయంతో ప్రతిరోజు వాళ్లకు గుడ్లు అందించడం ప్రారంభించాడు. అలా దాదాపు రెండు నెలలు కష్టపడ్డాడు. చిన్నగా తన మీద నమ్మకాన్ని కల్గించుకున్నాడు. పిల్లల నమ్మకాన్ని అయితే పొందాడు కానీ, పెద్దలను ఎలా ఆకట్టుకోవాలి అనేది పెద్ద ప్రశ్న. వాళ్లతో మాట్లాడితే మాకు ఈ కష్టకాలంలో పనులు లేవు. కనీసం తిన్నడానికి కూరగాయలు కూడా దొరకడం లేదని వాపోయారు. అది ఒక్కడితో అయ్యేపని కాదు. అందుకే అప్పటికే ఎన్జీవోల్లో పని చేస్తూ, గిరిజన పిల్లలకు చదువు చెప్తున్న ఇద్దరు ఫ్రెండ్స్ వీరెల్లి శశిధర్‌రెడ్డి, గున్మంతరావు, దుడపాక నరేష్ లతో కలిసి బడి మొదలుపెట్టాడు. తన ఫ్రెండ్స్‌తో కలిసి చుట్టు పక్కల ప్రాంతాల్లో గిరిజనులకు నిత్యావసరాలు ఇచ్చేందుకు ఊరూరా తిరిగారు.

ఐదు కిలోమీటర్లు నడవాలి

స్కూల్ పెట్టాలనే ఆలోచన వచ్చింది. కానీ, దాన్ని అమల్లో పెట్టేందుకు సుమారు నెల రోజులు పట్టింది. సంతోష్ సొంతూరి నుంచి నీలంతోగుకు 16 కిలోమీటర్లు ఉంటుంది. అందులో 11 కిలోమీటర్లు బైక్‌పై వెళ్లొచ్చు. కానీ.. ఐదు కిలోమీటర్లు పూర్తిగా కాలినడకనే వెళ్లాలి. ముందుగా నెలరోజులు, సంతోష్ తన ఫ్రెండ్స్‌తోపాటు వారానికోసారి నీలంతోగు వెళ్లాడు. రోజంతా వాళ్లతోనే ఉండి, అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. వెళ్లిన ప్రతిసారి పిల్లల కోసం వారికి వారానికి సరిపడే గుడ్లు తీసుకెళ్లేవాళు.. వాళ్లతో ఆడి, పాడి, చదువు గురించి చెప్పి అవేర్‌నెస్ కల్పించేవారు. అలా పిల్లల్లో కొంత మార్పు వచ్చాక, ఊరివాళ్లకు స్కూల్ అవసరాన్ని, ఆవశ్యకతను తెలిపాడు. దానికి వాళ్లు కూడా సరేనన్నారు. అందుకు ఒక పెద్దాయన ఇచ్చిన గుడిసెలో 'భీమ్ చిల్డ్రన్ హ్యాపీనెస్ సెంటర్' అనే పేరుతో 2020 జూన్ 24న తొలి బడిని ప్రారభించారు. ఆ స్కూల్‌కు టైమింగ్స్ లేవు. పిల్లలు ఎప్పుడైనా రావొచ్చు. ఎప్పుడైనా వెళ్లొచ్చు. అలా అయితేనే.. పిల్లలు స్కూల్‌కి రావడానికి ఇష్టపడతారని, ఇలా చేశారు. అదే ఊళ్లో ఉంటున్న పరమేశ్ పిల్లలను రోజూ బడికి తీసుకువచ్చే బాధ్యత చూసుకున్నాడు.





ఆ బడి ఊరందరిది

కొన్నాళ్లు అదే గుడిసెలో బడి నడిపారు. కానీ, పిల్లల సంఖ్య పెరగడంతో అందులో నడపడం అసాధ్యమైంది. దానితో ఊరందరిని సమావేశ పరిచి బడి కట్టుకుందాం అని తన ఆలోచన చెప్పాడు. కానీ, మీరే చేయండి. మా వల్ల కాదని చెప్పింది ఊరు. నిదానంగా వారికి అర్థమయ్యేలా అన్ని విషయాలు చెప్పడంతో పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందంటే అందుకోసం ఎలాంటి సాయమైనా చేస్తామన్నారు. ఊరి జనం వాళ్లంతట వాళ్లే స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ఊళ్లో ప్రతి ఇంటి నుంచి ఒకరు వచ్చి గుడిసెను నిర్మించారు. ఈ వర్షాకాలంలో ఎక్కువ వర్షాలు కురిస్తే.. సెంటర్‌లో పిల్లలకు ఇబ్బంది కలగకుండా బడి నిర్మించారు. కేవలం రెండువేల రూపాయలతో ఇది మొదలుపెట్టారు. ఇప్పుడు ఎన్జీవోలు, ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తరుణ్, అతని స్నేహితులు ప్రతి నెలా సాయం అందిస్తున్నారు. బీమ్ హ్యాపీనెస్ సెంటర్‌లో వందశాతం హాజరు ఉంటోంది. వాలంటీర్ రాకముందే, పిల్లలందరూ బడికొస్తున్నారు. అలా ఊరందరూ కలిసి పని చేసి తమ ఊరికి బడిని నిర్మించుకున్నారు. అందుకే ఆ బడి ఆ ఊరందరిది.





తొమ్మిది పాఠశాలలు

ఇదే విధంగా చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు కూడా చేస్తే బాగుంటుదని భావించాడు. అలా మరో ఎనిమిది గ్రామాల్లో బడి ప్రారంభించాడు. మరి వారి చదువు చెప్పడం ఎలా అనే ప్రశ్న తలెత్తింది. దానికి కూడా మంచి పరిష్కారాన్నే కనుకున్నాడు సంతోష్. ములుగు జిల్లాలోనే డిగ్రి వరకు చదువుకొని, ఇంటి దగ్గరే ఏదైనా పని చేసుకుని బతికే వాళ్లు ఉంటారు. వారిలో చదువుపై శ్రద్ధ, పిల్లలకు పాఠాలు చెప్పాలన్న ఆసక్తి ఉన్న వారిని గుర్తించి వారికి ఆ బడులు నడిపే బాధ్యత ఇచ్చాడు. ఆ టిచర్లలకు నెలకు రెండురోజులు ట్రెగింగ్ ఇస్తున్నారు.

భీమ్ హ్యాపీనెస్ సెంటర్‌లో స్టూడెంట్స్‌కి ప్రతి పదిహేను రోజులకు ఒకసారి గిఫ్ట్ ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నారు. అది బాగా చదివే పిల్లలకు ఇచ్చే గిఫ్ట్ కాదు. బాగా ఆనందంగా ఉండి, పరిశుభ్రంగా, మంచి నడవడికతో మెదిలే పిల్లలకు ఇస్తారు. అలా పిల్లల ప్రవర్తనలో మార్పు తీసుకురావాడానికి ప్రయత్నాలు చేశారు. ఆ తర్వాత వాళ్లకు చదువు గొప్పతనంపై అవగాహన కల్పించి, వాళ్లలో చదువుపై ఇష్టాన్ని పెంచి, స్కూల్‌కి వెళ్లేట్టుగా చేయాలనుకుంటున్నారు. ప్రస్తుతం స్కూల్‌లో ఇంగ్లీష్, తెలుగు వర్ణమాలలు, గుణింతాలు నేర్పిస్తున్నారు. ముందుగా పిల్లలకు వాళ్ల మాతృభాషలో పాఠాల ద్వారా నేర్పిస్తున్నారు. గతంలో ఏడు, ఎనిమిది తరగతుల వరకు చదువుకుని, బడికెళ్లడం ఆపేసిన పిల్లలు కూడా ముగ్గురు ఉన్నారు. వాళ్లను కూడా పదో తరగతి చదివించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటివరకు వంద మంది పిల్లలను ప్రభుత్వ హాస్టల్స్‌లో చేర్పించారు. ఇంకా వీరి వద్ద 300 మందికి పైగా పిల్లలు చదువుకుంటున్నారు.

ఏమిస్తున్నారు?

ప్రస్తుతం పిల్లలకు ప్రతి రోజు ఒక గుడ్డుతో పాటు స్నానం చేయడానికి సబ్బులు, తలకు రాసుకోవడానికి నూనె, బట్టలు ఇస్తున్నారు. స్కూలుకు స్టేషనరీ, ఆట వస్తువులు, పిల్లలు చదువుకోవడానికి చార్ట్స్ ఇస్తున్నారు. అందుకోసం సంతోష్ తన ఫ్రెండ్స్, ఎన్జీవోల సాయం తీసుకుంటున్నారు.

– అనంతోజు మోహన్ కృష్ణ



విద్యతోనే జీవితాల్లో మార్పు

విద్యతోనే జీవితాలు మారతాయి. ఎక్కడో అడవిలో ఉండే గూడేల్లో చదువు ఇప్పటికీ అందని ద్రాక్షే. మాలా ఇబ్బందులు పడకూడదని, ఆదివాసీ గొత్తికోయ పిల్లలకు గూడేల్లో విద్య నేర్పించాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేశాం. తొలుత ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలోని గొత్తికోయగూడేల్ని సందర్శించి అధ్యయనం చేశాం. మొదట్లో ఒకటి, రెండు పాఠశాలలను నడిపించాం. ప్రస్తుతం తొమ్మిది గూడేల్లో నడుపుతున్నాం. మారుతున్న సమాజంలో పోటీ ఇవ్వాలంటే చదువుతోనే సాధ్యమతుంది. టీచర్ల బృందం సమన్వయంతో పాఠశాలలను నడిపిస్తున్నాం. దాతలు ముందుకు వచ్చి సాయం అందిస్తే మరిన్ని పాఠశాలలతో మరింత మంది గొత్తికోయ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుతాం.



కరోనా కాలంలో ఎలా?

కరోనా వల్ల లాక్‌డౌన్‌విధించింది ప్రభుత్వం. మరి అలాంటి టైంలో స్కూల్ నడిపితే కరోనా సోకే ప్రమాదం ఉండదా? అని చాలామందికి అనుమానాలు వచ్చాయి. అవి కేవలం అనుమానాలుగానే మిగిలిపోయాయి. కానీ, ఈ స్కూల్ వల్ల కరోనా వచ్చే అవకాశమే లేదు. ఎందుకంటే ఈ స్కూల్‌లోకి బయటి వాళ్లకు అనుమతి ఉండదు. ఆ ఊళ్లో, ఆ పిల్లలతో కలిసి ఉండే వలంటీర్‌మాత్రమే స్కూల్‌కి వెళ్తారు. ఇక సంతోష్ టీం అక్కడికి వెళ్లినప్పుడు ముఖానికి మాస్కు కట్టుకుని, ఫిజికల్ డిస్టెన్స్ మెయింటెయిన్ చేస్తూ పిల్లలతో మాట్లాడేవారు. అడవి మీద ఆధారపడి, వాళ్లకు కావాల్సిన తిండి వాళ్లే సంపాదించుకుంటారు. ఎవరి దగ్గరైనా తిండి లేకపోతే, ఉన్నవాళ్లు పెడతారు. ప్రపంచమంతా కరోనాకు భయపడి బడి బంద్ పెడితే.. ఈ అడవిలో అప్పుడే అక్షరం పురుడుపోసుకుంది.



1.నీలంతోగు - చంద శ్రీకాంత్, 2.సారలమ్మగుంపు - వీరెల్లి శేశిందర్ రెడ్డి, 3. ముసలమ్మపెంట - చంద గున్మంతరావు, 4. తక్కెళ్లగుడెం - మాచర్ల శ్రీలత, 5. ప్రాజెక్ట్ నగర్ - ఈక మౌనిక, 6. దండుపల్లి - రణదీర్, 7. ఐలపూర్ - మల్లెల ప్రశాంతి, 8. కాల్వపల్లి - సిద్ధబోయిన బిక్షపతి, 9. బండ్లపహడ్ - శీలం మొగిలి



నవ్వులం.. పువ్వులం..

గూడు చెదిరిన గువ్వలం
చాటు-మాటు పువ్వులం

బాలలం మేము బాలలం
భావి భారత విలువలం

అనాథ బతుకుల జీవులం
మెతుకులకై వెతుకులాటల జీవులం

అమ్మ నాన్న లక్రోధమో- ఉన్మాదమో

పెరిగి పెరకక నిలిచినం

అమ్మ నాన్నలు విసిరి వేసిన
విరాజాజి పువ్వులం
పరమళించే నవ్వులం

మాలో ఉన్నది పరిమళం
పసిగట్టి పెంచితే పంచుతం అమృతం

మొలకలెత్తిన మొలకలం
నీరు మడిచినారులం
వీదినబడ్డ భావి భారత పౌరులం

చిన్నారులం -పొన్నారులం
వీధి బడి ఎరుగని సుకుమారులం

సమాజ సంఘపు వారదులం
సద్వినియోగపు నిర్మల సహృదయులం

చేయూతనివ్వండి- చేరదీయండి
ఓ అమ్మానాన్న-కనిపారేయకండి కాలు మొకుతం

- తిరుమలాపురం రాజేష్, 9177909700

ఎదురుచూపు



జీవితం రంగుల స్వప్నమై పోతోంది
గడిచిపోతునే ఉంది కాలం గతమై..
నేను చేసే పనులు నాతోనే ఉన్నాయ్ స్థిరమై..
క్షణం కూడా వృథా చేయకూడదని
పరిగెత్తలానుకున్న నా ప్రతీ అడుగు
మూహూర్త సమాయన వెనక్కి చూస్తోంది..
గతం నేను కన్న కలల కంటే
ప్రస్తుతం నా ముందు ఉన్న ఊహాలే ఎక్కువ

ఏదో ఒక రోజు
ఏదో ఒకటి సాధిస్తానని తెలుసు
కానీ ఆ రోజు ఇప్పుడెందుకు కాకూడదని
నా మనస్సులో ప్రశ్న..
నేను ఎదురు చూసే గమ్యం కన్న
నన్ను తొంగి చూసే తగాదలే శానా..

నేనేప్పుడు అనుకుంటూ ఉంటాను
భయపడకుండా ఉండాలని..
కానీ ఆ భయమే నా గడప తలుపు తట్టి
తలుపు తెరువు తెరువుమని బెదిరిస్తూ
నేను రానన్నా
బయట గడపలో బంధీంచి
నన్ను ముందుకు సాగనీయడయం లేదు..

నేను ప్రస్తుతం అనుభవిస్తున్న..
అనుభవించాలని అనుకున్న జీవనానికి
ఏ మాత్రం పొంతన లేకుండా
నాలుగు గోడల మధ్య
హృదయాన్ని తట్టి లేపే
చినుకు లాంటి పిలుపు కోసం
ఎదురు చూస్తూ నిలబడ్డాను..
ఎప్పటి నుంచో తరముకొస్తున్న
చీకటిదారులు తొలగించుకుని
ఆకాశానికి దారి వేయలానుకుంటే

నా ఎదురుగా మంచు తెరపై
నిల్చున్న నా ప్రతిబింబం..
నీలం బొమ్మ వెక్కిరిస్తోంది..

బయట పడే మార్గం చెప్పామంటే..
లోపాల ఉండకూడదు
అంటోంది చమత్కారంగా..
నీళ్ల ఉన్నంతా వరకే చెరువులో
కప్పలు ఎగురుతాయి కాదా
అనుకుంటూ తొందర తొందరగా
ఆలోచనాల ప్రమాణం మొదలు పెట్టాను..

రహదారుల్లా సాగిన ఊహలు ఉన్నాయి..
అలల్లా పొంగే ఆలోచనలు ఉన్నాయి...
కెరటాల్లా ఎగసిపడి ఆశలు ఉన్నాయి..
నేనున్నానని ఎదురొచ్చి స్వాగతం పలికే..
ధైర్యం తప్పా....!



- అకూనమోని రచన